ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ
epaper.vaartha.com WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త

కర్నూలు
fb.com/vaartha


Published from Kurnool, Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam

3-2-2025 సోమవారం సంపుటి: 31 సంచిక: 2 పేజీలు: 10+4 వెల: 6.50

**అమెరికా సుంకాలపై చైనా ఆగ్రహం**
5లో

**కాలువలోకి దూసుకు వెళ్లిన జీపు: 9 మంది మృతి**

# రాష్ట్రంలో 7 కొత్త ఎయిర్ పోర్టులు




## డొమెస్టిక్ విమాన సర్వీసులు విస్తృతం చేస్తాం

### కొత్తగా కుప్పం, దగదర్తి, శ్రీకాకుళం, తాడేపల్లిగూడెం, నాగార్జునసాగర్, తుని, అన్నవరం, ఒంగోలులో ఏర్పాటు

### ఆరు నెలల్లో నూతన డిజైనింగ్‌తో టెర్మినల్ పనులు పూర్తి: సీఎం చంద్రబాబు

**విజయవాడ. ఫిబ్రవరి2,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో కొత్తగా 7 ఎయిర్ పోర్టులు ప్రయాణీకులకు అందుబాటులోకి రానున్నాయి.రాష్ట్రంలో డొమెస్టిక్ విమానయాన సర్వీసులను విస్తృతంగా అందుబాటులోకి తీసుకుని రావాలని సంకల్పంతో ఈ నిర్ణయం తీసుకున్నట్లు సీఎం చంద్రబాబు తెలిపారు.ఇప్పటికే ఈ ఎయిర్‌పోర్టులను గ్రౌండింగ్ చేసే దిశలో కార్యచరణ ముమ్మరంగా చేపట్టినట్లు తెలిపారు.ఎయిర్‌పోర్టుల నిర్మాణం త్వరితగతిన జరిగిపోవాలని ఆయన అధికారులకు ఆదేశాలు జారీ చేసారు.సీఎంవో కార్యాలయం విడుదల చేసిన ప్రకటనలో ముఖ్యమంత్రి చంద్రబాబు నూతన ఎయిర్‌పోర్టుల గురించి స్పష్టత నిచ్చారు.వీటి ఏర్పాటు చర్యలపై సీఎం చంద్రబాబు అధికారులకు స్పష్టమైన మార్గదర్శకాలు జారీ చేసారు.ప్రభుత్వం ఆ ప్రాజెక్టులను గ్రౌండ్ చేసే పనులు మొదలు పెట్టింది. ప్రస్తుతం రాష్ట్రంలో మొత్తం 7 ఎయిర్ పోర్టులు ఉన్నాయి. విశాఖ, తిరుపతి, కడప, రాజమండ్రి, గన్నవరం ఎయిర్ పోర్టులను ఎయిర్ పోర్ట్ అథారిటీ ఆఫ్ ఇండియా నిర్వహిస్తోంది. కర్నూల్ ఎయిర్ పోర్టును రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తుంది..పుట్టపర్తి ప్రైవేటు ఎయిర్ స్ట్రిప్ గా ఉంది. పోర్టును ప్రభుత్వ పరిధిలోకి తీసుకుని వచ్చే దిశలో చర్యలు తీసుకుంటున్నట్లు సీఎం చంద్రబాబు స్పష్టం చేసారు. ఉన్న ఎయిర్‌పోర్టులకు తోడుగా భోగాపురం ఇంటర్ నేషనల్ ఎయిర్ పోర్ట్ సిద్ధం అవుతోంది. ఈ క్రమంలోనే పెరుగుతున్న అవసరాల నేపథ్యంలో కొత్తగా మరో 7 ఎయిర్ పోర్టు లను తెచ్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. గత తెలుగుదేశం ప్రభుత్వ హయాంలోనే కొన్ని ప్రాజెక్టులకు అడుగులు వేయగా...తరువాత వచ్చిన వైసీపీ ప్రభుత్వం వాటిని పక్కన పెట్టింది. ఈ పరిస్థితుల్లో మళ్లీ వాటిని పట్టాలు ఎక్కించేందుకు, భవిష్యత్ అవసరాలు తీర్చేందుకు కూటమి ప్రభుత్వం సంకల్పించింది. ఇందులో భాగంగా రాష్ట్రంలో ప్రస్తుతం జరుగు తున్న ఎయిర్ పోర్టుల విస్తరణ, నిర్మాణంతో పాటు, కొత్త ఎయిర్ పోర్టుల నిర్మాణంపై నిర్ణయం తీసుకున్నట్లు ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేసారు. ప్రభుత్వం కొత్తగా కుప్పం, దగదర్తి, శ్రీకాకుళం, తాడేపల్లిగూడెం, నాగార్జున సాగర్, తుని,అన్నవరం, ఒంగోలులో కొత్తగా ఎయిర్ పోర్టు లు ఏర్పాటు చేయనుంది. కుప్పం ఎయిర్ పోర్ట్ కోసం ఫీజిబులిటీరిపోర్ట్ సిద్ధం చేశారు. రెండు దశల్లో ఈ ఎయిర్ పోర్టు నిర్మాణం జరగనుంది. మొదటి దశలో 683 ఎకరాలు, 2వ దశలో 567ఎకరాలు కలిపి >>2

దేశంలోనే అత్యంత
# 'ఫ్రెండ్లీ' బడ్జెట్



## మధ్యతరగతి ఆదాయ వర్గాలకు గొప్ప ఊరట కల్పించాం

### ఢిల్లీ ఎన్నికల ప్రచారంలో ప్రధాని మోడీ

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 2:** దేశచరిత్రలో అత్యంత ఫ్రెండ్లీ బడ్జెట్‌కొత్త బడ్జెట్ అని ప్రధానిమోడీ అన్నారు. ఢిల్లీ ఎన్నికల ప్రచారంలో ఆయన మాట్లాడుతూ రూ.12 లక్షల ఆదాయం ఉన్నవాళ్లకు ఇంత భారీ ఉపశమనం ఎప్పుడూ లేదని చెపుతూ ఢిల్లీకి అతిపెద్ద ఆపద 'ఆప్‌ద' అని ప్రభుత్వం 11 ఏళ్ల వృథా చేసిందని అన్నారు. నెహ్రూకాలంలో ఎవరికైనా రూ.12 లక్షల జీతం ఉంటే అందులో పావు వంతు పన్నుకే పోతున్నదని, ఒకవేళ నేడు ఇందిరాగాంధీ పాలన ఉంటే అదే జీతానికి రూ.10 లక్షలు పన్ను చెల్లించాల్సి వచ్చేదని ఎద్దేవాచేసారు. 12 ఏళ్లక్రితం కాంగ్రెస్ హయాంలో కూడా ఆ >>2

గ్రామ, వార్డు సచివాలయ వ్యవస్థకు
# సరికొత్త కార్యాచరణ

**సిబ్బందిని సమర్థంగా వినియోగించుకొనే చర్యలు**

**ఏజెన్సీ ప్రాంతాల్లో అదనపు సచివాలయాలు**

**సెక్రటరీ ద్వారా టెక్నాలజీపరంగా సేవలు: సీఎం చంద్రబాబు**

**విజయవాడ,ఫిబ్రవరి2,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో నూతన గ్రామ/ వార్డు సచివాలయ వ్యవస్థను కార్యచరణను తీసుకుని వచ్చే దిశలో ప్రభుత్వం చర్యలు తీసుకుందని ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు స్పష్టం చేసారు. "ఎక్స్" వేదికగా గ్రామ/వార్డు సచివాలయాల క్రమబద్ధీకరణ గురించి వివరించారు.రాష్ట్రంలో ప్రస్తుతం 11,162 గ్రామ సచివాలయాలు, 3,842 వార్డు సచివాలయాలు ఉన్నాయి. వీటిలో 1,27,175 మంది పనిచేస్తున్నారు. ప్రతి సచివాలయంలో 10 మంది ఉద్యోగులు ఉండేలా ఈ విభాగాన్ని డిజైన్ చేయగా చాలా ప్రాంతాల్లో తక్కువ మంది సిబ్బందితో కార్యకలాపాలు నడిపిస్తున్నారు. కొన్నిచోట్ల 4 నుంచి ఆరుగురితో సచివాలయాలు పనిచేస్తున్నాయి. రేషనలైజేషన్‌లో భాగంగా మల్టీపర్పస్ ఫంక్షనరీస్, టెక్నికల్ ఫంక్షనరీస్‌గా వీరిని విభజించాలనేది ప్రతిపాదన వచ్చింది. మల్టీపర్పస్ ఫంక్షనరీస్ విభాగంలోకి విలేజ్ సెక్రటేరియట్ పరిధిలోని పంచాయతీ సెక్రటరీ, డిజిటల్ అసిస్టెంట్, వెల్ఫేర్ అండ్ ఎడ్యుకేషన్ అసిస్టెంట్, గ్రామ మహిళా పోలీస్ వస్తారు. అలాగే వార్డు సెక్రటేరియట్‌లో వార్డు అడ్మినిస్ట్రేషన్ సెక్రటరీ, వార్డు ఎడ్యుకేషన్ అండ్ డాటా ప్రాసెసింగ్ సెక్రటరీ, వార్డు వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ సెక్రటరీ, వార్డు మహిళా సంరక్షణ కార్యదర్శి వస్తారు. టెక్నికల్ ఫంక్షనరీస్ విభాగంలోకి గ్రామ సచివాలయం పరిధిలో విలేజ్ రెవెన్యూ ఆఫీసర్, ఏఎన్ఎం, సర్వే అసిస్టెంట్, ఇంజనీరింగ్ అసిస్టెంట్, అగ్రికల్చర్ సెక్రటరీ, వెటర్నరీ సెక్రటరీ, ఎనర్జీ అసిస్టెంట్ ఉంటారు. టెక్నికల్ ఫంక్షనరీస్ విభాగంలో వార్డు సచివాలయంలో వార్డు రెవెన్యూ సెక్రటరీ, వార్డు హెల్త్ సెక్రటరీ, వార్డు ప్లానింగ్ సెక్రటరీ, వార్డు ఎమినిటీస్ సెక్రటరీ, వార్డ్ శానిటేషన్ సెక్రటరీ, వార్డు ఎనర్జీ సెక్రటరీ వస్తారు. 2500 మంది లోపు జనాభాకు ఇద్దరు మల్టీపర్పస్ ఫంక్షనరీస్, నలుగురు టెక్నికల్ ఫంక్షనరీస్ కలిపి ఆరుగురు ఉంటారు. 2500 నుంచి 3500 మంది జనాభాకు ముగ్గురు మల్టీ పర్పస్ ఫంక్షనరీస్, నలుగురు టెక్నికల్ ఫంక్షనరీస్ కలిపి ఏడుగురు ఉంటారు. 3501 నుంచి ఆపై జనాభాకు నలుగురు మల్టీ పర్పస్ ఫంక్షనరీస్, నలుగురు టెక్నికల్ ఫంక్షనరీస్ కలిపి ఎనిమిది మంది ఉంటారు. ఈ విధంగా రేషనలైజేషన్ చేస్తే 2500లోపు జనాభా కలిగిన ప్రాంతంలో ఆరుగురు సిబ్బందితో 3,562 గ్రామ, వార్డు సచివాలయాలు ఉంటాయి. 2500 నుంచి 3500 మంది జనాభా కలిగిన ప్రాంతంలో ఏడుగురు సిబ్బందితో 5,388 గ్రామ, వార్డు సచివాలయాలు ఉంటాయి. 3500 పైగా జనాభా కలిగిన ప్రాంతంలో 8 మంది సిబ్బందితో 6054 గ్రామ, వార్డు సచివాలయాలు ఉంటాయి. మొత్తం 15,004గ్రామ,వార్డు సచివాలయాలు ఉంటాయి. కనీసం 2500 జనాభాకు లేదా 5 కి.మీ పరిధిలో ఒక సెక్రటేరియట్ ఉండాలని సిఎం సూచించారు. ఏజెన్సీలలో అవసరం అయితే అదనంగా సచివాలయాలు పెంచాలని సూచించారు. గతంలో ప్రతిపాదించిన విధానం ప్రకారం మొత్తం 1,61,000 సచివాలయ ఉద్యోగులు >>2



ఆదివారం ముంబయిలో పార్సీ జింఖానా గ్రౌండ్‌లో క్రికెట్ ఆడుతున్న రిషి సునాక్

# ముంబయిలో క్రికెట్ ఆడిన రిషి సునాక్

**ముంబయి, ఫిబ్రవరి 2:** బ్రిటన్ మాజీ ప్రధాని రిషిసునాక్ ముంబయిలో పర్యటించారు. దక్షిణ ముంబయిలోని పార్సీ జింఖానాగ్రౌండ్‌లో క్రికెట్ ఆడుతూ ఎంజాయ్ చేసారు. ఈ విషయం ఆయన ఎక్స్‌వేదికగా వెల్లడిస్తూ టెన్నిస్‌బాల్ క్రికెట్ ఆడకుండా నాముంబయి పర్యటన ఎప్పుడూ ముగియదని వ్యాఖ్యలు పోస్టు చేసారు. జైపూర్‌లో ఐదు రోజులపాటు జరుగుతున్న సాహిత్య ఫెస్టివల్‌లో పాల్గొనేందుకు రిషిసునక్ భారత్‌కు వచ్చారు. శనివారం అక్కడజరిగిన కార్యక్రమంలో పాల్గొన్న ఆయన అనంతరం ముంబయికి చేరారు. స్థానిక పార్సీ జింఖానాకు ఆదివారం ఉదయం >>2




# లారీ, ప్రైవేటు బస్సు ఢీ

## నలుగురు మృతి, 14మందికి తీవ్రగాయాలు

### చిత్తూరు జిల్లాలో ఘోర ప్రమాదం

**తిరుపతి/పుత్తూరు,ఫిబ్రవరి 2ప్రభాతవార్త:** చిత్తూరుజిల్లా నగరి మండలం రామాపురం వద్ద ఆదివారం రాత్రి జరిగిన ఘోరరోడ్డు ప్రమాదంలో నలుగురు దుర్మరణంపాలయ్యారు. మరో 14మంది వరకు ప్రయాణీకులు తీవ్రంగా గాయపడ్డారు. తిరుపతి వైపు వస్తున్న ప్రైవేట్ బస్సును లారీ ఢీకొనడంతో ఈ దుర్ఘటన జరిగింది. నగరి సిఐ మహేశ్వర్ తెలిపిన వివరాల మేరకు తమిళనాడు అరక్కోణం నుండి తిరుపతికి వస్తున్న ప్రైవేటు బస్సు నగరి మండలం రామాపురం వద్ద ఓ వాహనాన్ని అధిగమించే క్రమంలో ఎదురుగా వచ్చిన లారీని గమనించిన బస్సు డ్రైవర్ ఎడమవైపుకు తిప్పేలోపు దారుణం జరిగిపోయింది. ఈ ప్రమాదంలో బస్సులో ప్రయాణిస్తున్న వడమాలపేటమండలం సీతారామపురానికి చెందిన డి.పార్థసారధినాయుడు(70); వి.రాజేంద్ర నాయుడు (55),తిరుపతికి చెందిన ఎం. ధనుష్(10),తిరుత్తణికిచెందిన ఎస్. కుమార్ (55) తీవ్రంగా గాయపడి అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయారు. మృతుల్లో పార్థసారధినాయుడు, రాజుంద్రనాయుడు అరక్కోణంలో పెళ్ళికి వెళ్ళి వస్తుండగా ఈ ఘోరం జరిగింది. మరో 14మంది తీవ్రంగా గాయపడ్డారు. సమాచారం అందు >>2




600 మందితో
# కమాండోస్ విభాగం

### ప్రతి జిల్లాకు సైబర్ సెక్యూరిటీ పోలీసుస్టేషన్: డిజిపి గుప్తా

**విజయవాడ,ఫిబ్రవరి2,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో 600 మందితో సైబర్ కమాండోస్ విభాగాన్ని ఏర్పాటు చేయబోతున్నట్లు డిజిపి హరీష్‌కుమార్ గుప్తా తెలిపారు.సైబర్ నేరాల నియంత్రణ కోసం ఈ విభాగాన్ని ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఇందులో విధులు నిర్వహించేందుకు ఎంపిక చేసిన సిబ్బందికి ఐఐటిలో ప్రత్యేక శిక్షణ ఇస్తామన్నారు. ఆయన మీడియాతో మాట్లాడుతూ ప్రతి జిల్లాకూ ఒక సైబర్ సెక్యూరిటీ పోలీస్ స్టేషన్‌ను ఏర్పాటు చేస్తామన్నారు. సోషల్ మీడియా కేసులు, సైబర్ క్రైమ్ నియంత్రణ కోసం కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. రాష్ట్రంలో శాంతి భద్రతల పరిస్థితులను పూర్తిగా అదుపులో ఉంచే దిశలో పోలీసు వ్యవస్థను తీర్చిదిద్దుతా మన్నారు. క్రైమ్ ఎగినేస్ట్ విమెన్‌పైన దృష్టి పెడతామన్నారు, గంజాయి. మాదక ద్రవ్యాల అక్రమ రవాణా, వినియోగంపై ఉక్కుపాదం పెడతామన్నారు ఆ దిశలో కఠినమైన చర్యలు తీసుకుంటామన్నారు. విజన్2047 కోసం పోలీస్ శాఖ సహకరిస్తుందన్నారు. సిసిటివి కెమెరాలను పెంచడంతోపాటు నేరపూరిత ప్రదేశాల్లో నేరస్తులను గుర్తించి వారికి శిక్షలు పడేలా చర్యలు తీసుకుంటామన్నారు. ట్రాఫిక్ సమస్యలను పరిష్కరించేందుకు చర్యలు చేపడతామని, నార్కోటిక్స్ విభాగాన్ని బలోపేతం చేస్తామని వెల్లడించారు. పోలీస్ వెల్ఫేర్‌తోపాటు పోలీసశాఖలో ప్రమోషన్స్ త్వరితగతిన వచ్చే విధంగా కృషి చేస్తామన్నారు. కన్విక్షన్ బెస్ట్ పోలీసింగ్‌పై దృష్టి పెట్టాలని పోలీస్ అధికారులకు ఆయన సూచించారు.



# 33 కోట్లు దాటిన మహాకుంభ్ పర్యాటకులు

**మహాకుంభ్‌నగర్,(యుపి), ఫిబ్రవరి 2:** మహాకుంభ్‌మేళా క్రమంలో వసంత పంచమి నాడు త్రివేణి సంగమంలో పుణ్యస్నానాలు ఆచరించేందుకు భక్తులు పోటెత్తారు. మౌని అమావాస్య రోజున >>2



# షర్మిలతో విజయసాయి భేటీ

## హైదరాబాద్‌లోని లోటస్‌పాండ్‌లో చర్చలు జరిగినట్లు సమాచారం

**విజయవాడ.ఫిబ్రవరి2,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీ రాజకీయాల్లో పీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిలను. వైకాంగ్రెస్ పార్టీ మాజీ పార్లమెంటరీ పార్టీ నాయకుడు ఇటీవల కలిసారనే కథనం సంచలనంగా మారింది. వారిద్దరు ఎందుకు బేటీ అయ్యారనే అంశంపై ఇరువురి వైపు నుంచి స్పష్టత లేదు. విజయసాయి రెడ్డి ఈ మధ్యనే పార్టీకి, ఎంపీ పదవికి రాజీనామా చేసి రాజకీయాలకు గుడ్‌బై చెప్పినట్లు విజయసాయి రెడ్డి ప్రకటించారు. తాను ఉద్యాన పంటలు సాగు చేసుకుంటున్నట్లు "ఎక్స్"వేదికగా పోస్టింగ్‌లు పెట్టారు. తాజాగా ఏపీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిలతో భేటీ కావడంతో చర్చనీయాంశంగా మారింది. హైదరాబాద్‌లోని లోటస్‌పాండ్‌లో షర్మిలతో విజయసాయి సమావేశమై.. దాదాపు మూడు గంటలపాటు చర్చలు జరిపినట్లు సమాచారం ట్రెండింగ్‌లోకి వచ్చింది. ఏపీకి సంబంధించిన పలు రాజకీయ అంశాలను చర్చించినట్లు వార్తలు వస్తున్నాయి. వీరిద్దరి భేటీ రాజకీయా వర్గాల్లో తీవ్రంగా చర్చగా మారింది. రాజకీయాలను తప్పుకుని వ్యవసాయం చేసుకుంటా అంటూ ఇటీవల ప్రకటించిన విజయసాయి రెడ్డి.. సడెన్‌గా ఇలా షర్మిలతో భేటీ కావడం వెనుక మతలబు ఏంటి అని చర్చించుకుంటున్నారు.

అన్న వైఎస్ జగన్‌తో విభేదాల కారణంగా వైఎస్సార్సీపీ నుంచి బయటకు వచ్చిన వైఎస్ షర్మిల తెలంగాణలో సొంతంగా పార్టీ పెట్టుకున్నారు. ఆ తరువాత కాంగ్రెస్‌లో విలీనం చేసి.. మళ్లీ ఏపీకి వచ్చి కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలిగా పగ్గాలు చేపట్టారు. అసెంబ్లీ ఎన్నికల్లో వైఎస్ జగన్ ఓటమికి తీవ్రంగా ప్రచారం చేశారు. కడప నుంచి ఎంపీగా పోటీ చేసి.. వైఎస్ అవినాష్ రెడ్డి చేతిలో ఆమె ఓడిపోయారు. కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలపై ఎప్పటికప్పుడు నిలదీస్తూ.. ప్రభుత్వ తప్పులను వైఎస్ ఎత్తి చూపుతున్నారు. ఇటీవల లండన్ పర్యటన ముగించుకుని తిరిగి వచ్చిన మాజీ సీఎం జగన్‌కు రాజీనామా లేఖను విజయసాయి రెడ్డి పంపించిన విషయం తెలిసిందే. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రాథమిక సభ్యత్వానికి. పార్టీ పదవులకు తన రాజీనామాను పార్టీ అధ్యక్షులు జగన్ మోహన్ రెడ్డికి పంపించానని తెలిపారు. 2029 ఎన్నికల్లో వైఎస్ జగన్ గారు భారీ మెజారిటీతో మరోసారి ముఖ్యమంత్రి కావాలని నిండు మనసుతో కోరుకుంటున్నానని ట్వీట్ చేశారు. తన రాజకీయ ప్రయాణంలో తనకు అండగా నిలిచిన ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు తెలియచేసుకుంటున్నానని చెప్పారు. శత్రుత్వాలకు, అపార్థాలకు అవకాశం ఇవ్వని విధంగా జీవించాలని వ్యవసాయ ప్రపంచంలో తన మరో ప్రస్థానాన్ని ప్రారంభించాని వెల్లడించారు. ఇక విజయసాయిరెడ్డి విదేశీ పర్యటనకు సీబీఐ కోర్టు షరతులతో కూడిన అనుమతినిచ్చినట్లు సమాచారం.

# సరికొత్త కార్యాచరణ

>> ఉండాలి. కానీ ప్రస్తుతం 1,27,000 మంది మాత్రమే పనిచేస్తున్నారు. అయితే ప్రస్తుతం కొత్తవిధానం వల్ల తక్కువ సంఖ్యతో ఎక్కువ సేవలు పొందే అవకాశం ఉంది. ఉన్నవారిని సమర్థవంతంగా ఉపయోగించుకోవడం ద్వారా మెరుగైన సేవలు అందించనున్నారు. కొత్త విధానం అమలు పరిస్తే 15 వేల మంది సెక్రెటేరియట్ స్టాఫ్ అదనంగా ఉంటారు. వీళ్లలో సాంకేతికంగా అవగాహన ఉన్న వారిని శిక్షణ ఇచ్చి యాస్పిరేషనల్ సెక్రటరీగా నియమించాలని సీఎం సూచించారు. అదే విధంగా ప్రజల సమాచారం పూర్తి స్థాయిలో అందుబాటులో ఉండేలా చూడాలన్నారు. సమాచారం లేని ప్రజలకు సంబంధించి పూర్తి వివరాలు తీసుకునే పక్రియను ఈ నెలాఖరుకు పూర్తి చేయాలని ఆదేశించారు. ఒకరిని ఆస్పిరేషనల్ సెక్రటరీగా నియమించాలని సూచించారు. వీరి ద్వారా ఎఐ, డ్రోన్ వంటి కొత్త టెక్నాలజీని గ్రామాల్లోకి తీసుకువెళ్లాలని సూచించారు. ఈ సెక్రటరీ ద్వారా గ్రామాల్లో, వార్డుల్లో టెక్నాలజీ పరంగా సేవలు అందించే కార్యక్రమానికి శ్రీకారం చుట్టాలని సిఎం అధికారులను ఆదేశించారు. అదే విధంగా ప్రతి ఇంటినీ జియో ట్యాగింగ్ చెయ్యాలని సూచించారు గ్రామ, వార్డు సచివాలయాలు రియల్‌టైమ్ గవర్నెన్స్ కార్యాలయాలుగా పనిచేయాలని సిఎం సూచించారు. సచివాలయాల పనితీరు అంచనా వేసి వారికి తగిన విధంగా బహుమతి ఇవ్వాలన్నారు. పంచాయతీ కార్యదర్శి/వార్డు పరిపాలనా కార్యదర్శి సచివాలయ విభాగానికి అధిపతిగా ఉంటారు. సచివాలయాలు నైపుణ్య అభివృద్ధి, పరిశ్రమ అభివృద్ధి, ప్రాసెసింగ్, మార్కెటింగ్, ఉపాధి, విలువ జోడింపు వంటి వాటికి కేంద్రంగా ఉండాలన్నారు. గూగుల్, మైక్రోసాఫ్ట్ వంటి సంస్థల ద్వారా కార్యనిర్వాహకులకు సాంకేతిక శిక్షణ అందించాలన్నారు. సచివాలయాల ద్వారా జారీ చేసే సర్టిఫికెట్లపై ముఖ్యమంత్రి ఫోటోలు ముద్రించవద్దని సీఎం స్పష్టమైన ఆదేశాలు ఇచ్చారు. సర్టిఫికెట్లపై ప్రభుత్వ లోగో మాత్రమే ఉండాలని సీఎం ఆదేశించారు. పిల్లలందరికీ ఆధార్ జారీ ప్రక్రియ ఫిబ్రవరి 15, 2025 నాటికి పూర్తి చెయ్యాలన్నారు. రాష్ట్రంలో వర్క్ ఫ్రమ్ హోమ్ చేస్తున్న వ్యక్తుల గురించి సర్వే చేయాలని సూచించారు. గ్రామ, వార్డు సచివా లయ ఉద్యోగుల రేషనలైజేషన్ ద్వారా వారి నుంచి మంచి సేవలు పొందేలా ప్రభుత్వం ప్రణా ళికలు సిద్ధం చేస్తోంది. కొన్ని చోట్ల ఎక్కువగా, కొన్ని చోట్ల తక్కువగా గ్రామ, వార్డు సచివాలయ సిబ్బంది ఉన్నారు. రేషనలైజేషన్ ద్వారా వీటిని సరిదిద్దేందుకు ప్రభుత్వం సిద్ధమైంది. ఈ అంశాలను సమీక్షలో అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు.

వీరి ద్వారా ఎఐ, డ్రోన్ వంటి కొత్త టెక్నాలజీని గ్రామాల్లోకి తీసుకువెళ్లాలని సూచించారు. ఈ సెక్రటరీ ద్వారా గ్రామాల్లో, వార్డుల్లో టెక్నాలజీ పరంగా సేవలు అందించే కార్యక్రమానికి శ్రీకారం చుట్టాలని సిఎం అధికారులను ఆదేశించారు. అదే విధంగా ప్రతి ఇంటినీ జియో ట్యాగింగ్ చెయ్యాలని సూచించారు. ఒ. కనీసం 2500 జనాభాకు లేదా 5 కి.మీ పరిధిలో ఒక సెక్రటేరియట్ ఉండాలని సిఎం సూచించారు. ఏజెన్సీలలో అవసరం అయితే అదనంగా సచివాలయాలు పెంచాలని సూచించారు. గతంలో ప్రతిపాదించిన విధానం ప్రకారం మొత్తం 1,61,000 సచివాలయ ఉద్యోగులు ఉండాలి. కానీ ప్రస్తుతం 1,27,000 మంది మాత్రమే పనిచేస్తున్నారు. అయితే ప్రస్తుతం కొత్తవిధానం వల్ల తక్కువ సంఖ్యతో ఎక్కువ సేవలు పొందే అవకాశం ఉంది. ఉన్నవారిని సమర్థవంతంగా ఉపయోగించుకోవడం ద్వారా మెరుగైన సేవలు అందించనున్నారు.

## ఢిల్లీలో డబుల్ ఇంజిన్ ప్రభుత్వం ఉండి ఉంటే

# వాషింగ్టన్, న్యూయార్క్‌లను తలదన్నేది

## ఢిల్లీ ఎన్నికల్లో బిజెపి తరపున ఎపి సీఎం చంద్రబాబు ఎన్నికల ప్రచారం

**విజయవాడ.ఫిబ్రవరి2,ప్రభాతవార్తప్రతినిధి:** ఢిల్లీలో డబుల్ ఇంజిన్ ప్రభుత్వం ఉండి ఉంటే వాషింగ్టన్, న్యూయార్క్‌ను తలదన్నేదని ఏపీ సీఎం చబద్రబాబు నాయుడు అన్నారు. 1995లో హైదారాబాద్ ఎలా ఉండెదో. ఇప్పుడు డిల్లి అలా ఉందన్నారు. వాతావరణ కాలుష్యంతో పాటు ఢిల్లీలో పోలిటికల్ కాలుష్యం పెరిగిపోయిందన్నారు. షాద్రా బీజేపీ అభ్యర్థి సంజయ్ గోయల్‌కు మద్దతుగా బీజేపీ బహిరంగ సభలో చంద్రబాబు, కేంద్రమంత్రి మనోహర్ లాల్ ఖట్టర్, మాజీ కేంద్రమంత్రి రాజీవ్ చంద్రశేఖర్, ఏపీ బీజేపీ నేతలు మాధవ్, విష్ణు వర్ధన్ రెడ్డి, రమేష్ నాయుడు పాల్గొన్నారు. చంద్రబాబు ఎన్నికల ర్యాలీకి భారీగా ఢిల్లీలోని తెలుగు ప్రజలు తరలివచ్చారు. ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీని గెలిపించాలని ఢిల్లీలోని తెలుగు ప్రజలకు చంద్రబాబు పిలుపునిచ్చారు. చంద్రబాబు నాయుడు కాళ్లు మొక్కి షాద్రా బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థి సంజయ్ గోయల్ ఆశీర్వాదం తీసుకున్నారు. తెలుగులో కేంద్రమంత్రి మనోహర్ లాల్ ఖట్టర్ మాట్లాడారు. సీఎం చంద్రబాబు నాయుడుకు స్వాగతం పలికారు. తెలుగు ప్రజల హృదయాల్లో చంద్రబాబు నిలిచిపోయారని కేంద్రమంత్రి మనోహర్ లాల్ ఖట్టర్ అన్నారు. తెలుగుదేశం పార్టీ అధినేత, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు దిల్లీ పర్యటనకు వెళ్లారు. దిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ అభ్యర్థుల విజయాన్ని కాంక్షిస్తూ ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించనున్నారు.

మధ్యాహ్నం 2.30 గంటలకు హైదరాబాద్‌లో తన నివాసం నుంచి బయలుదేరారు. మధ్యాహ్నం 2.55 గంటలకు బేగంపేట విమానాశ్రయం నుంచి ప్రత్యేక విమానంలో బయలుదేరి సాయంత్రం 5.10 గంటలకు ఢిల్లీ విమానాశ్రయానికి చేరుకున్నారు. అనంతరం 5.50 గంటలకు 1 జన్ పథ్ నివాసానికి చేరుకుంటారు. రాత్రి 7 గంటలకు ఢిల్లీలోని సహద్ర ప్రాంతంలో ఎన్నికల ప్రచా రంలో పాల్గొంటారు. ఎన్డీయే భాగస్వామిగా ఆయన బీజేపీ అభ్యర్థుల తరపున ప్రచారం చేయనున్నారు. ఢిల్లీలో తెలుగువారు ఎక్కువగా నివసించే ప్రాంతాలలో పర్యటించి బీజేపీ అభ్యర్థులను గెలిపించాలని ఆయన విజ్ఞప్తి చేసారు. 2025 దావోస్ ప్రపంచం మొత్తం చర్చించిన ప్రధాన అంశాలు ఏఐ. గ్రీన్ ఎనర్జీ గురించి మాట్లాడితే, ఇప్పుడు ఏఐపై దృష్టి సారించానన్నారు. ప్రధాని మోడీ ఏఐని ప్రోత్సహిస్తున్నారు. ప్రతి ఇంటి నుంచి ఒక ఆర్టిఫిషియల్ నిపుణుడు తయారు కావాలన్నారు. ఇది ప్రధాన మంత్రి నరేంద్రమోదీ విజన్. ఢిల్లీలో ఉండే తెలుగు వాళ్ళు ఇంటింటికి వెళ్ళి ఢిలిలో భారత జనతా పార్టీ గెలుపు దేశ ప్రగతికి మలుపు అని చెప్పాలి.

ఆ తరువాత ఎన్నికల ప్రచారంలో ఆయన మాట్లాడుతూ ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, తెలుగుదేశం ఎంపీలు, ఏపీ డిప్యూటీ స్పీకర్ రఘురామ కృష్ణంరాజు పాల్గొన్నారు.

# రాష్ట్రంలో 7 కొత్త ఎయిర్ పోర్టులు

>> మొత్తం 1,250 ఎకరాలు ఇప్పటికే గుర్తించారు. అయితే దీనికి సమీపంలో ఐఎఫ్, హెచ్ఎఎల్, బెంగుళూరు ఇంటర్ నేషనల్ ఎయిర్ పోర్టులు ఉన్న కారణంగా ఎయిర్ స్పేస్ అంశాన్ని కూడా పరిగణలోకి తీసుకోవాల్సిన అవసరం ఉందని అధికారులు వివరించారు. ఈ కారణంగా దీనికి సంబంధిత వర్గాల నుంచి ఎన్‌వోసి తీసుకోవాల్సి ఉంది. ఆ పనులు చకచక జరుగుతున్నాయి.

శ్రీకాకుళం ఎయిర్ పోర్టు విషయానికి వస్తే ఫీజిబులిటీ సర్వే పూర్తి అయ్యింది. రెండు ఫేజుల్లో 1,383 ఎకరాల్లో దీన్ని నిర్మించనున్నారు. ఇప్పటికే భూ సేకరణ ప్రారంభం అయ్యింది. ఫేజ్ 1లో 680, ఫేజ్ 2లో 536 ఎకరాల్లో దీన్ని చేపట్టనున్నారు. దగదర్తి ఎయిర్ పోర్టు నిర్మాణం గత తెలుగుదేశం ప్రభుత్వ హయాంలోనే నిర్ణయించారు. 1379 ఎకరాల్లో నిర్మించాలని అప్పుడు నిర్ణయించగా, అందులో 635 ఎకరాల భూసేకరణ టీడీపీ ప్రభుత్వమే పూర్తి చేసిందని సీఎం చంద్రబాబు వివరించారు. మరో 745 ఎకరాలు సేకరణ చేయా ల్సి ఉంది. ఈ ఎయిర్ పోర్టుకు అన్ని అనుమతులు ఉన్నాయి. ఈ ప్రాంతంలో బిపిసిఎల్ రిఫైనరీ వస్తోంది. వీటికి తోడు ఈ ప్రాంతం పారిశ్రా మికంగా అభివృద్ధి చెందుతోంది. దీన్ని దృష్టిలో పెట్టుకుంటే ఇది కార్గోకు, ఇండస్ట్రీకి ఉపయో గపడేలా మంచి ఎయిర్ పోర్టు అవుతుంది. అదే విధంగా శ్రీ సిటీ సెజ్ లో ఎయిర్ స్ట్రిప్ తెచ్చే అంశాన్ని కూడా పరిశీలించాలని అధికారులకు సిఎం చంద్రబాబు సూచించారు. ఒంగోలు ఎయిర్ పోర్ట్ కోసం 657 ఎకరాలు గుర్తించారు. దీనిపై ఫీజిబులిటీ స్టడీ చేయాల్సి ఉంది.

పల్నాడు జిల్లా పరిధిలో నాగార్జున సాగర్ వద్ద 1670 ఎకరాల్లో ఎయిర్ పోర్టు ఏర్పాటు చేయనున్నారు. దీనిలో 500 ఎకరాలు సేకరించాల్సి ఉంది. దీనికి ఫారెస్ట్ క్లియరెన్స్ కావాలి. తాడేపల్లిగూడెం ఎయిర్ పోర్టు 1123 ఎకరాల్లో చేపట్టాలని నిర్ణయించారు. అయితే దీని సమీపంలో అటు రాజమండ్రి, ఇటు గన్నవరం ఎయిర్ పోర్టులు ఉన్నాయి. దీంతో ఇక్కడ ఎయిర్ పోర్టు ఫీజిబులిటీని పరిశీస్తున్నారు. ఇకపోతే తుని అన్నవరం మధ్య 757 ఎకరాల్లో ఎయిర్ పోర్టు తేలవాలని ప్రతిపాదించారు. అయితే ఈ ప్రాంతంలో రైల్వే లైన్, హైవే, వాటర్ బాడీ ఉందని అధికారులు తెలిపారు. అనకాపల్లి జిల్లాలో కొత్త పరిశ్రమలు వస్తున్నాయని, నక్కపల్లిలో స్టీల్ ప్లాంట్, సిటీలు వస్తున్నాయని ఆ ప్రాంతంలో ఎయిర్ పోర్టు అవసరం ఉందని సిఎం చంద్రబాబు తెలిపారు. అనకాపల్లి, కాకినాడ, విశాఖలకు దగ్గరలో ఈ ఎయిర్ పోర్టు వచ్చేలా చూడాలని సిఎం అన్నారు. తాడిపత్రి ప్రాంతంలో ఒక ఎయిర్ పోర్టుకు అవకాశం ఉందన్నారు. దాన్ని కూడా పరిశీలించాలని సిఎం చంద్రబాబు సూచించారు. అనంతరం విజయవాడ(గన్నవరం)ఎయిర్ పోర్టు విస్తరణ పనులపై అధికారులు ప్రజెంటేషన్ ఇచ్చారు. టెర్మినల్ పనుల్లో నూతన డిజైన్లను అధికారులు తనకు అందించారన్నారు.. కూచిపూడి నృత్యం, అమరావతి స్థూపాలు థీమ్ గా ఎయిర్ పోర్టు డిజైన్లు సిద్దం చేశారన్నారు. ఈ పనులను 6 నెలల్లో పూర్తి చేసి జూన్ నాటికి అందుబాటులోకి తేవాలని సిఎం సూచించారు. అదేవిధంగా భోగాపురం ఎయిర్ పోర్టు పనుల పురోగతిని కూడా అధికారికుల నివేదికను పరిశీలిస్తున్నటు తెలిపారు. రాష్ట్రంలో ఎయిర్ పోర్టులతో పాటు ఏవియేషన్ యూనివర్సిటీ, ట్రైనింగ్ సెంటర్ ఏర్పాటు చేస్తామన్నారు. రానున్న రోజుల్లో ఎయిర్ పోర్టుల్లో ప్రైవేటు ఫ్లైట్స్ పార్కింగ్ అవసరాలు పెరుగుతాయని. వాటిని కూడా దృష్టిలో పెట్టుకుని నిర్మాణాలు చేపట్టాలని సిఎం సూచించారు.

# 33 కోట్లు దాటిన మహాకుంభ్ పర్యాటకులు

>> చోటు చేసుకున్న తొక్కిసలాటతో అప్రమత్తం అయిన యుపి సర్కారు ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరక్కుండా పకడ్బందీ ఏర్పాట్లుచేస్తోంది. ఎలాంటి తప్పిదం లేకుండాచర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించి ప్రభుత్వం సీనియర్ ఐఎఎస్‌లను రంగంలోకి దింపింది. జనవరి 13న కుంభమేళా ప్రారంభం కాగా ఫిబ్రవరి ఒకటవ తేదీవరకూ ప్రయాగరాజ్‌లో సుమారు 33కోట్లమంది పుణ్యస్నానాలు ఆచరించినట్లు యుపి ప్రభుత్వం అంచనావేసింది. శనివారం ఒక్కరోజే 2.15 కోట్లమంది రాగా ఆదివారం సాయంత్రానికే 90 లక్షలమందికిపైగా పుణ్యస్నానాలుచేసారు. వసంతపంచమి సందర్భంగా సోమవారంనుంచి ఆరుకోట్లమంది వస్తారని అంచనావేస్తున్నారు. మరోవైపు కుంభమేళాకు ప్రముఖుల తాకిడి కూడాపెరుగుతుంది. వివిధ రంగాలప్రముఖులు ఇప్పటికే ప్రయాగరాజ్‌కు వచ్చి వెళ్లగా ఈనెల ఐదోతేదీ ప్రధానిమోడీ రాకకోసం విస్తృత ఏర్పాట్లు జరుగుతున్నాయి. మౌని అమావాస్యరోజున కోట్లాదిమంది ప్రయా గరాజ్ రావడం సెక్టార్2లోజరిగిన తొక్కిస లాటలో 30 మందిచనిపోయిన క్రమంలో క్రౌడ్ మేనేజ్‌మెంట్‌పై అధికారులు మరింత ఫోకస్ పెంచారు. 2019లో అర్థకుంభమేళా సమయంలో పనిచేసిన ఐఎఎస్ అదికారులు ఆశీష్‌గోయల్, భానుచంద్రగోస్వామిలను రంగంలోకి దించారు. ఇద్దరూ మేళా అధికారి విజయ్‌కిరణ్ ఆనంద్‌తో కలిసి పనిచేస్తారు. అదనపు డిజిపి భాను భాస్కర్‌కూడా రద్దీనియంత్రణ చర్యలుపర్యవేక్షిస్తున్నారు. ఆదివారం ఆయన ఘాట్లన్నీ కూడా పరిశీలించారు. స్నానాలుచేసాక ఘాట్‌లవద్ద కాలక్షేపం చేయవద్దనిసూచించారు. ఘాట్‌లవద్ద భోజనాలు వద్దని చెపుతున్నారు. విశ్రాంతికో సంభక్తులునిర్దేశించిన ప్రాంతాలకువెళ్లాలని మైక్‌లలో ప్రకటనలుచేసారు. కుంభమేళా సమయంలో సంక్రాంతి, మౌని అమావాస్య, వసంతపంచిమలను పవిత్రదినాలుగా భావిస్తారు. 12వ తేదీ మాఘపూర్ణిమ, 26వ తేదీ మహాశివరాత్రిరోజుల్లోను అమృతస్నానం ఆచరించేందుకు కోట్లాదిమంది భక్తులు ప్రయాగరాజ్‌కు వచ్చే అవకాశం ఉంది.

# దేశంలోనే అత్యంత 'ఫ్రెండ్లీ' బడ్జెట్

>> మొత్తానికి రూ.2.60 లక్షలు పన్నుగా పోయేదని ఇపుడు ఆపరిస్థితిలేదని ప్రధాని అన్నారు. పేదలు రైతులు యువత మహిళల సాధికారతకు మోడీ ఇచ్చిన గ్యారంటీలను ఈ బడ్జెట్ నెరవేరుస్తున్నదని భరోసా ఇచ్చారు. ఆప్ నాయకులు పార్టీని వీడుతున్నారని ప్రజల్లో పార్టీపై ఎంత ఆగ్రహం ఉందో వారు గ్రహించాన్నారు. ఈసారి దేశ రాజధానిలో డబుల్‌ఇంజిన్ సర్కారు ఏర్పడుతుందని ధీమా వ్యక్తంచేసారు. బిజెపిపై కేజ్రీవాల్‌పార్టీ తప్పుడు ప్రచారం చేస్తోందని తాము మురికివాడలను కూల్చేయబోమని పథకాలను నిలిపివేయబోమని తెలిపారు. ఈనెల 8న కాషాయ పార్టీ విజయం సాధిస్తుందని వచ్చేనెల 8న అంతర్జాతీయ మహిళాదినోత్సవం పురస్కరించుకుని మహిళలకు రూ.2500 పంపిణీ ప్రారంభిస్తామన్నారు.

## లారీ, ప్రైవేటు బస్సు ఢీ

>> కున్న నగరి సిఐ మహేశ్వర్ సిబ్బందితో సంఘటనాస్థలికి చేరుకుని క్షతగాత్రులను నగరి ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. మృతదేహాలను పోస్టుమార్టమ్‌కు తరలించారు. కాగా రాత్రివేళ జరిగిన ఈ ప్రమాదంతో ఆ ప్రాంతం కకావి లకమైంది.

## ముంబయిలో క్రికెట్ ఆడిన రిషి సునాక్

>> వెళ్లారు. క్లబ్ వార్షికోత్సవాల నేపథ్యంలో అక్కడికి వచ్చినవారితో కాసేపు ముచనచటిస్తూ క్లబ్‌సాధించిన విజయాలపై చర్చించారు. ఆ తర్వాత బ్యాట్‌చేపట్టి కొంతసేపు క్రికెట్ ఆడారు.

# ఆగని 'ఫుడ్ టెర్రర్'

## సర్వవ్యాప్తంగా ఆహారకల్తీలు, విద్యార్థుల ఆరోగ్యంతో పరాచికాలు

## తాజాగా ధర్మపురిలో 20 మందికి అస్వస్థత

## వరుసగా ఘటనలున్నా అధికారుల నిర్లక్ష్యం

**హైదరాబాద్, ఫిబ్రవరి 2, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని సంక్షేమ గురుకులాల్లో ఫుడ్ పాయిజనింగ్ ఘటనలు కొనసాగుతూనే ఉన్నాయి. ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకుంటున్నా అధికారుల వైఫల్యాలతో నిత్యం ఎక్కడో చోట ఆహార కల్తీతో విద్యార్థులు అనారోగ్యం పాలవుతునానరు. రాష్ట్రంలో నిత్యం ఏదో ఓ మూల గురుకుల పాఠశాలల్లో ఆహార కల్తీ ఘటనలు వెలుగు చూస్తూనే ఉన్నాయి. తాజాగా జగిత్యాల జిల్లా ధర్మపురి మండలంలోని మైనార్టీ గురుకుల కళాశాలలో ఫుడ్ పాయిజన్ జరిగింది. కళాశాలలో భోజనం చేసిన తర్వాత విద్యార్థులంతా వరుసగా అనారోగ్యానికి గురయ్యారు. ఈ ఘటనలో దాదాపు 20 మంది విద్యార్థులు ఆసుపత్రి పాలైనట్లు తెలుస్తోంది. కల్తీ ఆహారం తీసుకున్న విద్యార్థినులంతా వరుసగా వాంతులు, విరోచనాలు, తల తిరగటం వంటి సమస్యలతో బాధపడగా, వారందరినీ స్థానిక ఆసుపత్రికి తరలించారు. వారిని పరిశీలించిన వైద్యులు వారికి వెంటనే చికిత్సను అందించారు. విద్యార్థినులు అస్వస్థతకు గురికావడానికి కారణం ఆహార కల్తీగా వైద్యులు తేల్చారు. కాగా ఇటీవలే నారాయణపేట జిల్లాలోని ధన్వాడ బాలుర పాఠశాలలో ఆహార కల్తీ జరిగింది. ఈ ఘటన మర్చిపోక ముందే మరోసారి ధర్మపురి పట్టణంలో ఆహార కల్తీ జరగటంతో రాష్ట్ర ప్రభుత్వం ఎన్ని చర్యలు తీసుకుంటున్నా క్షేత్రస్థాయిలో మాత్రం మార్పు రావట్లేదనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. గురుకులాలు, హాస్టళ్లలో ఆహార కల్తీ, నాణ్యమైన ఆహారం అందించట్లేదనే విషయంపై దృష్టిసారించిన తెలంగాణ సర్కార్ డైట్ ఛార్జీలను పెంచింది. రాష్ట్రంలోని సంక్షేమ వసతి గృహాల్లో డైట్ చార్జీలతో పాటు కాస్మోటిక్ చార్జీలను సైతం భారీగా పెంచింది. అన్ని రకాల గురుకులాలు, వివిధ శాఖలకు చెందిన అనుబంధ హాస్టల్లో పెంచిన చార్జీలను అమలు చేస్తున్నారు. గతంలో 3 నుంచి 7వ తరగతి వరకు రూ. 950 గా ఉన్న డైట్ చార్జీలను ఏకంగా రూ.1,331 కి పెంచారు. అలాగే 8 నుంచి 10వ తరగతి వరకు రూ.1,100 గా ఉన్న డైట్ చార్జీలను రూ.1,540కు పెంచింది తెలంగాణ సర్కార్. ఇదే కోవలో ఇంటర్ నుంచి పీజీ వరకు రూ.1,500 నుంచి 2,100 కు డైట్ ఛార్జీలను పెంచిన ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న 7,65,700 మంది హాస్టల్ విద్యార్థులకు పెంచిన చార్జీలను అందిస్తోంది. విద్యా సంస్థల్లో నాణ్యమైన భోజనం అందించడంతో పాటు విద్యార్థుల ఆరోగ్యాన్ని సంరక్షించే చర్యల్లో భాగంగా చార్జీలను పెంచింది. ప్రతీ బడిలో విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాల్సిందిగా స్పష్టమైన ఆదేశాలను జారీ చేసింది. ఈ నేపథ్యంలో వసతి గృహాలకు, హాస్టళ్లకు నెల చివర్లో బిల్లులైతే అందుతున్నాయి కానీ, చాలా హాస్టళ్లు, పాఠశాలలో విద్యార్థుల భోజనం విషయంలో రాజీ పడుతున్నారనే విమర్శలు వస్తున్నాయి.



ఢిల్లీ ఎన్నికల సందర్భంగా ఆదివారం పార్టీ ప్రతినిధులతో సమావేశమైన కేంద్రహోంమంత్రి అమిత్‌షా

# తెలంగాణ రాష్ట్రంలో బీసీలే అధికం

## ఎస్సీల జనాభా-(61,84,319)17.43శాతం, ఎస్టీల జనాభా-(37,05,929)10.45శాతం, బీసీల జనాభా-(1,64,09,179) 46.25 శాతం,

## ముస్లి మైనారిటీ బీసీలు-10.08శాతం,

## ముస్లిల మైనారిటీ బీసీలతో కలిపి మొత్తం బీసీలు-56.33శాతం,

## ముస్లిం మైనారిటీ ఓసీలు-2.48శాతం, మొత్తం ముస్లిం మైనారిటీలు-(44,57,012)12.56శాతం,

## ముస్లిం మైనారిటీ ఓసీలు కలుపుకొని మొత్తం ఓసీల జనాభా-(56.01.539)15.79(ఇతర ఓసీలు 13.31శాతం) శాతం

## సామాజిక న్యాయం కోసమే ఈ సర్వే: మంత్రి ఉత్తమ్

## ఈ సర్వే తెలంగాణ చరిత్రలో ఓ స్వర్ణాధ్యాయం: పొన్నం

## ఈ సర్వే సామాజిక న్యాయాన్ని నిర్ధారించింది: రాజనర్సింహ

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,ఫిబ్రవరి2:** తెలంగాణలో కులగణన, సమగ్ర కుటుంబ సర్వే చేపట్టడం తెలిసిందే. ప్రణాళిక సంఘం ఆదివారం సర్వే నివేదికను మంత్రివర్గ ఉపసంఘానికి అందించింది. 3.54 కోట్ల మందిని సర్వే చేసి ఈ నివేదిక రూపొందించినట్టు ప్రణాళిక సంఘం అధికారులు తెలిపారు. 96.9 శాతం కుటుంబాలను సర్వే చేసినట్టు వివరించారు. 3.1 శాతం మంది సర్వేలో పాల్గొనలేదని వెల్లడించారు. కులగణన సర్వే వివరాలు ఇలా ఉన్నాయి... ఎస్సీల జనాభా-(61,84,319)17.43శాతం, ఎస్టీల జనాభా-(37,05,929)10.45శాతం, బీసీల జనాభా-(1,64,09,179) 46.25 శాతం, ముస్లి మైనారిటీ బీసీలు-10.08శాతం, ముస్లిల మైనారిటీ బీసీలతో కలిపి మొత్తం బీసీలు-56.33శాతం, ముస్లిం మైనారిటీ ఓసీలు-2.48శాతం, మొత్తం ముస్లిం మైనారిటీలు-(44,57,012)12.56శాతం, ముస్లిం మైనారిటీ ఓసీలు కలుపుకొని మొత్తం ఓసీల జనాభా-(56.01.539)15.79(ఇతర ఓసీలు 13.31శాతం) శాతం ఉన్నట్టు నివేదికలో పేర్కొన్నారు. తెలంగాణలో కులగణణ సర్వేలో పాల్గొన్న జనాభా 3,54,77,554 మంది, సర్వే నివేదిక ప్రకారం రాష్ట్రంలో సర్వేలో పాల్గొన్న మొత్తం కుటుంబాలు-1,12,15,134 ఉన్నాయి. సర్వే నివేదిక ప్రకారం రాష్ట్రంలో పురుషులు-1,79,21,183(50.51శాతం), మహిళలు-1,75,42,597(49.45శాతం) థర్ జెండర్-13,774(0.04శాతం) ఉన్నారు. సామాజిక ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయలతో పాటు 50 రోజుల వ్యవధిలో సమగ్రమైన కుల గణన నిర్వహించిన తెలంగాణా రాష్ట్రం అద్భుతమైన రికార్డును నమోదు చేసుకుందని రాష్ట్ర నీటిపారుదల, పౌర సరఫరాల శాఖామంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు. 2023 ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ అధినేత రాహుల్ గాంధీ ప్రజల కిచ్చిన హామీని తూ.చ తప్పకుండా రాష్ట్ర ప్రభుత్వం అమలులోకి తీసుకు రావడం చరిత్రాత్మక సందర్భంగా ఆయన అభివర్ణించారు. ప్లానింగ్ శాఖా ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ సర్వే వివరాలను పుస్తకం రూపంలో ప్రభుత్వ ముఖ్య కార్యదర్శి ప్లానింగ్ సందీప్ సుల్తానీయ, రాష్ట్ర నోడల్ అధికారి అనుదీప్ దురిశెట్టి ఆధ్వర్యంలో అధికారుల బృందం ఆదివారం సచివాలయంలో ఉత్తమ్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలోని మంత్రివర్గ ఉప సంఘం సభ్యులు రాష్ట్ర మంత్రులు సితక్క, దామోదర రాజ నరసింహం, పొన్నం ప్రభాకర్‌లకు అంద జేసింది. ఈ సందర్భంగా సచివాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ ఇది తెలంగాణా రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ సామాజిక న్యాయానికి వేస్తున్న పెద్ద పీట అని పేర్కొన్నారు. ఇది 2023 అసెంబ్లీ ఎన్నికల సమయంలో కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ చేసిన ప్రధాన వాగ్దానాన్ని నెరవేర్చే దిశగా కీలకమైన అడుగని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం, సమకాలీన సామాజిక ఆర్థిక డేటా ఆధారంగా సంక్షేమ విధానాల కోసం పునాది వేసినట్లయిందన్నారు. ఈ సమగ్ర సర్వే, స్వాతంత్రం తర్వాత అతిపెద్దది, 94,863 గణకులు, 9,628 సూపర్వైజర్లు, 94,261 గణన బ్లాక్స్‌తో 96.9శాతం తెలంగాణ కుటుంబాలను కేవలం 50 రోజుల్లో కవర్ చేసిందన్నారు. 76,000 డేటా ఎంట్రీ ఆపరేటర్లు 36 రోజుల్లో సమాచారాన్ని డిజిటలైజ్ చేశారన్నారు.

సెంటర్ ఫర్ గుడ్ గవర్నెన్స్ సాఫల్యంగా అమలు కోసం డిజిటల్ మౌలిక సదుపాయాలను అభివృద్ధి చేసిందని ఆయన చెప్పారు. నవంబర్ 9, 2024న, తెలంగాణ గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ తొలి స్పందనకర్తగా పాల్గొని అధికారికంగా సర్వే ప్రారంభించిన విషయాన్ని మంత్రి గుర్తుచేశారు. 3,54,77,554 వ్యక్తులను కవర్ చేసిన ఈ సర్వే ముఖ్యమైన జనాభా డేటాతో వెల్లడయిందని, బీసీలు 1,64,09,179 (46.25శాతం), ఎస్సీలు 61,84,319 (17.43శాతం), ఎస్టీలు 37,05,929 (10.45శాతం), మొత్తం ముస్లిం జనాభా 44,57,012 (12.56శాతం), ఇందులో 35,76,588 (10.08శాతం) బీసీ ముస్లింలు, 8,80,424 (2.48శాతం) ఓసీ ముస్లింలతో పాటు ఇతర ఓసీలు 44,21,115 (13.31శాతం), మొత్తం ఓసీ జనాభా 15.79శాతం ఈ సర్వేలో వివరాలు వచ్చాయన్నారు. ఈ డేటాను తెలంగాణ సంక్షేమ కార్యక్రమాలను సమర్థవంతంగా పునర్‌నిర్మాణం చేయడానికి ఉపయోగిస్తామని ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు. సర్వేకు ఎదురైన సవాళ్లలో తప్పుడు ప్రచారాలు, హైకోర్టులో పిల్‌లు దాఖలు కావడం వంటి అంశాలు ఎదురు అయ్యాయని ఆయన తెలిపారు. కానీ, న్యాయస్థానం ప్రభుత్వానికి అనుకూలంగా తీర్పునివ్వడంతో సర్వే సమగ్రంగా కొనసాగిందన్నారు. 1.03 లక్షల ఇళ్లు తలుపులు వేసి ఉండటం, 1.68 లక్షల కుటుంబాలు మొదట్లో పాల్గొనడానికి సంకోచించడం, 84,137 ఇళ్లు నివాసేతరంగా ఉండటం వంటి సమస్యలు ఎదురయ్యాయన్నారు. అయినా ప్రభుత్వం ప్రజల్లో అవగాహనపెంపొందించేలా చేసి సర్వే నిర్వహించడం జరిగిందన్నారు. బిహార్ కుల గణనకు ఆరు నెలల వ్యవది పట్టడంతో పాటు రూ.500 కోట్లు ఖర్చు కాగా, తెలంగాణ కేవలం 50 రోజుల్లో తక్కువ ఖర్చుతో పూర్తి చేసిందని ఉత్తమ్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు. ఇది సమర్థవంతమైన ప్రణాళిక, వికేంద్రీకృత అమలు, కఠినమైన మానిటరింగ్ కారణమని తెలిపారు. సిఎం, డిప్యూటీ సిఎంలతోపాటు సిఎస్ శాంతి కుమారి రోజువారీ పురోగతిని పర్యవేక్షించారని ఆయన చెప్పారు. 'తెలంగాణ డేటా ఆధారిత పరిపాలనలో ముందంజలో ఉందని ఈ సర్వే నిరూపించిందన్నారు. ఇది కేవలం డేటా సేకరణ ప్రక్రియ మాత్రమే కాకుండా, సామాజిక న్యాయ విప్లవం' అని అన్నారు. 'తెలంగాణ పెద్ద స్థాయి డేటా సేకరణలో కొత్త ప్రమాణాలను నెలకొల్పింది. ఈ సర్వే ఇతర రాష్ట్రాలకు ఆదర్శంగా నిలుస్తుంది' అని మంత్రి అన్నారు. బీసీ సంక్షేమ మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ ఈ సర్వే తెలంగాణ చరిత్రలో ఓ స్వర్ణాధ్యాయం అని, ప్రజలు ప్రభుత్వంపై నమ్మకాన్ని ప్రదర్శిస్తూ సర్వేలో పాలు పంచుకున్నారన్నారు.

## వారం - వర్జ్యం

తేది : 03-02-2025, సోమవారం
శ్రీ క్రోధి నామ సంవత్సరం,
మాఘమాసం, ఉత్తరాయణం,
శిశిర ఋతువు, శుక్లపక్షం,
పంచమి ఉ.6.53, షష్ఠి తె.4.39
రేవతి రా.11.16
వర్జ్యం : మ.12.03-1.33
దు.మ.12.52-1.38, 2)మ.3.09-3.55
శుభసమయం : ఉ.7.00-8.00, సా.5.00-5.50
రాహుకాలం - ఉ.7.30-9.00

## వార్తాఫలం

**మేషం :** ప్రయాణాలు లాభిస్తాయి. శుభకార్యలకు హాజరవుతారు. వస్తులాభం. విందు, వినోదాలు.

**వృషభం :** ముఖ్యమైన పనులు సకాలంలో పూర్తి చేస్తారు. నూతన ప్రయత్నాలు అనుకూలిస్తాయి.

**మిథునం:** బంధువులలో ఏర్పడిన తగాదాలు పరిష్కరించుకొంటారు. ధనవ్యయం పెరుగుతుంది.

**కర్కాటకం:** అనుకోని సమస్యలు ఎదురైన అధిగమిస్తారు. నిర్ణయాలలో జాప్యం జరుగుతుంది.

**సింహం:** పుణ్యక్షేత్రాల సందర్శనం. ఆర్థిక లావాదేవీలు అనుకూలిస్తాయి. రుణాలు తీరి ఊరట పొందుతారు.

**కన్య :** దూరప్రాంతాల నుండి శుభవార్తలు అందుకొంటారు. సంఘంలో గౌరవం పొందుతారు.

**తుల :** బంధువుల నుండి ఆహ్వానాలు అందుతాయి. రుణాలు కొంతవరకు తీరుస్తారు. కాంట్రాక్టులు లభిస్తాయి.

**వృశ్చికం:** ఖర్చులు పెరుగుతాయి. అనారోగ్యం. పనులలో ఆటంకాలు ఎదురై చికాకులు పెడతాయి.

**ధనుస్సు:** ఆకస్మిక ప్రయాణాలలో నూతన మిత్రులు పరిచయాలు. క్రయ విక్రయాలలో లాభాలు పొందుతారు.

**మకరం:** సంఘంలో ఆదరణ పొందుతారు. విందు వినోదాలలో పాల్గొంటారు. వస్తు లాభం పొందుతారు.

**కుంభం:** కొత్తమిత్రులు పరిచయమై సాయం అందిస్తారు. దైవదర్శనాలు. సేవ కార్యక్రమాలలో పాల్గొంటారు.

**మీనం :** పనులు నిదానంగా పూర్తిచేస్తారు. నూతన వస్తు లాభాలు పొందుతారు. ఆర్థిక పరిస్థితి అనుకూలం.

– శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

## విజయవాడలో వసంత పంచమి వేడుకలు

**విజయవాడ ఫిబ్రవరి 02 ప్రభాతవార్త ప్రతినిధి:**విజయవాడఠాగూర్ గ్రంథాలయం నందు వసంత పంచమి సందర్భంగా విద్యార్థులు చేత శ్రీసరరస్వతీ అమ్మవారి పూజా కార్యక్రమం నిర్వహించారు.తొలుత గ్రంథాల యాధికారిని కే రమాదేవి అమ్మవారికి పూలమాల వేసి పూజలు చేసారు. నీట్ జువాలజీ లెక్చరర్ జి వెంకట్ మాట్లాడుతూ సరస్వతి అమ్మవారి ప్రాముఖ్యతను తెలియజేశారు. సరస్వతి అమ్మవారు హంస వాహనముపై కూర్చుండంలో అర్థం హంస పాలు తాగినప్పుడు పాలన మాత్రమే తీసుకొని నీటిని వదిలేస్తుంది. అలాగే ప్రతి విద్యార్థి మంచిని మాత్రమే గ్రహించి చెడులు వదిలేయాలని అర్థం. అమ్మవారు ఎడమ చేతితో పుస్తకం ధరించి కుడి చేతిలో రుద్రాక్ష మాలని ధరించి ఉంటారు. దీని అర్థం పుస్తకము అందరూ చదువుతారు కానీ దానిని మననం చేసుకోవటం ముఖ్యం. జపం చేసేటప్పుడు రుద్రాక్ష పట్టుకుని ఈ విధంగా జపం చేస్తాము అలాగే ప్రతి విద్యార్థి పుస్తకం చదివి మమనం చేసుకోవాలని జీవితంలో సక్సెస్ అవ్వాలని రుద్రాక్ష మాలని చేత ధరించారు. అలాగే వీణ ధరించటంలో పరమార్థం ఏమిటంటే వీణ వాయించితే ఎంత మృదువుగా ఉంటుందే ప్రతి ఒక్కరు కూడా అంత మంచిగా మృదువుగా మాట్లాడటం వల్ల జీవితంలో ముందుకు వెళతారని విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయాలు అధికారి కే రమాదేవి. సిబ్బంది డి రమేష్ వివిధ స్కూల్స్ విద్యార్థులు పాఠకులు , తల్లిదండ్రుల పాల్గొన్నారు.

## రాష్ట్రవ్యాప్తంగా కార్పొరేటర్లు, కౌన్సిలర్లకి విప్ జారీ చేసిన వైఎస్సార్సీ

**విజయవాడ ఫిబ్రవరి2 ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రవ్యాప్తంగా కార్పొరేటర్లు, కౌన్సిలర్లకి వైసీపీ విప్ జారీ చేసింది.స్థానిక సంస్థల్లో కొన్ని పదవులకు ఎన్నికలు జరుగుతున్నాయి. వీటిని దక్కించుకునేందుకు కూటమి పక్షాలు,. వైకాంగ్రెస్ పార్టీలు ప్రయత్నిస్తున్నాయి. రాజకీయాల నేపథ్యంలో విప్ జారీ చేసింది. విప్ ధిక్కరిస్తే ఎన్నికల కమిషన్ అనర్హత వేటు వేయనుంది. రేపు పలు డిప్యూటీ మేయర్ మున్సిపల్ ఛైర్మన్, వైస్ ఛైర్మన్ ఎన్నికలు జరగనున్నాయి. తిరుపతి, నెల్లూరు, ఏలూరు కార్పొరేషన్ లకు డిప్యూటీ మేయర్ల ఎన్నికలు నిర్వహించనున్నారు. నందిగామ, హిందూపురం, పాలకొండ మున్సిపాలిటీల్లో ఛైర్ పర్సన్ల కోసం ఎన్నికలుజరుగుతాయి. బుచ్చిరెడ్డిపాలెం, నూజివీడు, తుని, పిడుగురాళ్ల మున్సిపాలిటీలకు వైస్ ఛైర్‌పర్సన్స్ ఎన్నిక నిర్వహిస్తారు. ఆయా మున్సిపాలిటీల్లో వివిధ కారణాలతో ఖాళీ అయిన పదవుల భర్తీ కోసం రాష్ట్ర ఎన్నికల కమిషనర్ నీలం సాహ్ని నోటిఫికేషన్ విడుదల చేసింది.

## కెఎల్‌యు యాజమాన్యం, సభ్యులపై సిబిఐ కేసు

### న్యాక్ బృందానికి లంచాలిచ్చినట్లు ఆరోపణలు

**విజయవాడ,ఫిబ్రవరి2,ప్రభాతవార్తప్రతినిధి:** జాతీయ స్థాయిలో గుర్తింపు కలిగిన కోనేరు లక్ష్మయ్య విశ్వవిద్యాలయానికి చిక్కులు వచ్చాయి.ఈ విశ్వవిద్యాలయం ఏ++ గుర్తింపు పొందేందుకు న్యాక్ బృందానికి లంచాలు ఇచ్చిన ఆ సంస్థ యాజమాన్యంపైన, తీసుకున్న సభ్యులపైనా సీబీఐ కేసు నమోదు చేసింది. మొత్తం ఇందులో 14 మందిని నిందితులుగా చేర్చింది. కోనేరు లక్ష్మయ్య ఎడ్యుకేషనల్ ఫౌండేషన్‌కేఎల్ - ఈఎఫ్ ప్రెసిడెంట్, ఇతర ప్రతినిధులతోపాటు న్యాక్ తనిఖీ బృందంలోని 10 మంది సభ్యులను నిందితులుగా సీబీఐ పేర్కొంది. 10 మందిని అరెస్ట్ చేసింది. వీరిలో కేఎల్ యూ యాజమాన్య ప్రతినిధులతోపాటు, దేశంలోని ప్రఖ్యాత విశ్వవిద్యాలయాలకు చెందిన ప్రొఫెసర్లు ఉండటం సంచలనంగా మారింది. ఢిల్లీ, విశాఖ నుంచి వచ్చిన సీబీఐ బృందాలు విజయవాడ గవర్నర్ పేటలోని కేఎల్ యూ పరిపాలనా భవనం, వడ్డేశ్వరంలోని క్యాంపస్‌లో సోదాలు చేపట్టాయి. శనివారం రాత్రి 10 గంటల తర్వాత కూడా తనిఖీలు కొనసాగాయి. ఏ++ రేటింగ్ కోసం వర్సిటీ యాజమాన్యం నగదు, బంగారం, ల్యాప్‌టాప్‌లు, సెల్‌ఫోన్ల రూపంలో న్యాక్ బృందానికి లంచాలు ఇచ్చినట్లు సీబీఐకి ఫిర్యాదులు వెళ్లాయి. కేసు నమోదు చేసిన సీబీఐ ఆఘమేఘాలపై ఢిల్లీ నుంచి బృందాలను పంపింది. చెన్నై, బెంగళూరు, విజయవాడ, సంబల్‌పూర్, భోపాల్, బిలాస్‌పూర్, గౌతమ్ బుద్ధనగర్, న్యూఢిల్లీలోని 20 చోట్ల న్యాక్ బృంద సభ్యుల నివాసాలు, కార్యాలయాల్లో ఏకకాలంలో సోదాలు చేశాయి. వారి వద్ద నుంచి రూ.37 లక్షల నగదు, 6 ల్యాప్‌టాప్‌లు, ఒక ఐఫోన్ 16ప్రో స్వాధీనం చేసుకున్నాయి. సీబీఐ అరెస్ట్ చేసినవారిలో కేఎల్ ఈఎఫ్ వైస్ ఛాన్సలర్ జీ.పి.సారథి వర్మ, వైస్ ప్రెసిడెంట్ కోనేరు రాజ హారీన్, కేఎల్ యూ హైదరాబాద్ డైరెక్టర్ ఎ.రామకృష్ణ ఉన్నారు. న్యాక్ తనిఖీ బృందం ఛైర్మన్, రామచంద్ర చంద్రవంశీ విశ్వవిద్యాలయం వీసీ సమరేంద్రనాథ్ సాహా, న్యాక్ తనిఖీ బృందం సభ్య సమన్వయకర్త, జేఎన్ యూ ఢిల్లీ ప్రొఫెసర్ రాజీవ్ సిజిరియా, భారత్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ లా డీన్ డాక్టర్ డి.గోపాల్, భోపాల్‌లోని జగ్రాన్ లేక్ సిటీ విశ్వవిద్యాలయం డీన్ రాజేష్ సింగ్ పవర్, జీఎల్.బజాజ్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ మేనేజ్‌మెంట్ డైరెక్టర్ మానస్‌కుమార్ మిశ్రా, దేవనగరి విశ్వవిద్యాలయం ప్రొఫెసర్ గాయత్రి దేవరాజ, సంబల్‌పూర్ విశ్వవిద్యాలయం ప్రొఫెసర్ డాక్టర్ బులు మహారాణా ఉన్నారు.



# అంగరంగ వైభవంగా రథసప్తమి వేడుకలు

- సూర్యనమస్కారాలతో ప్రారంభం
- హెలికాప్టర్ రైడ్‌ను ప్రారంభించిన కేంద్ర మంత్రి రామ్మోహన్‌నాయుడు
- అట్టహాసంగా సాగుతున్న సాంప్రదాయ క్రీడా పోటీలు

**శ్రీకాకుళం, ఫిబ్రవరి 2 ప్రభాతవార్త** రాష్ట్ర పండుగ అరసవిల్లి శ్రీ సూర్యనారాయణస్వామి రథసప్తమి వేడుకలు అంగరంగ వైభవంగా ప్రారంభమయ్యాయి. రథసప్తమి వేడుకల సందర్భంగా ఈ నెల 4 వరకు శ్రీకాకుళం నగరంలోని డచ్ భవనం ప్రాంగణంలో హెలికాప్టర్ ద్వారా విహరించే అవకాశాన్ని ప్రభుత్వ యంత్రాంగం కల్పిస్తూ కేంద్ర పౌర విమానయాన శాఖమంత్రి కింజరాపు రామ్మోహన్‌నాయుడు, శ్రీకాకుళం ఎమ్మెల్యే గొండు శంకర్‌లు ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వార మాట్లాడుతూ ప్రతి ట్రిప్పుకు విహరించే కాలం 5 నిమిషాలుగా నిర్ణయించామని, ఒక్కొక్కరికి టికెట్ ధర 1800 రెండేళ్ల లోపు పిల్లలకు ప్రవేశం లేదని చెప్పారు. ఆన్‌లైన్ ద్వారా టిక్కెట్స్ పొందడం తెలియని ప్రజల కోసం శ్రీకాకుళం మున్సిపల్ కార్యాలయంలో ప్రత్యేక కౌంటర్‌ను ఏర్పాటు చేశామని వివరించారు. హెలికాప్టర్ రైడ్ బుక్ చేసుకున్న తేది, సమయానికి అనుగుణంగా ఫిబ్రవరి 2, 3, 4 తేదీల్లో ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 5.30 గంటల మధ్య ఉంటుందన్నారు. హెలికాప్టర్ ద్వారా విహరించే అవకాశాన్ని ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని యంత్రాంగం ఒక ప్రకటనలో కోరారు. అలాగే నగరంలోని ఏడు రోడ్ల కూడలిలో సాంప్రదాయ క్రీడలైన కర్రసాము, సంగిడి పోటీలు, వెయిట్ లిఫ్టింగ్, వాలీబాల్ పోటీలను ప్రారంభించారు. చదువుతో పాటు క్రీడలు కూడా అవసరమని చెబుతూ రాష్ట్ర ప్రభుత్వం క్రీడలకు పెద్దపీట వేస్తూ స్పోర్ట్స్ కోటాను మూడు శాతానికి పెంచిందన్నారు. ఈ కార్యక్రమాల్లో టీడీపీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

## కేంద్ర బడ్జెట్‌లో మహిళా పథకాలన్నీ అటకెక్కించారు - ఐద్వా ఆరోపణ

**విజయవాడ,ఫిబ్రవరి2,ప్రభాతవార్తప్రతినిధి:** కేంద్ర బడ్జెట్‌లో పై మెరుగులు తప్ప, సామాన్య, మధ్యతరగతి మహిళల ప్రయోజనాలను విస్మరించిందని ఐద్వా రాష్ట్ర అధ్యక్ష, కార్య దర్శులు బి ప్రభావతి, డి రమాదేవి జండర్ బడ్జెట్‌తోనే మహిళా సాధికారత సాధ్యమవు తుందన్న ప్రజాభిప్రాయాన్ని, ఐరాస సూచనలను బడ్జెట్‌లో పెడచెవిన పెట్టడం శోచనీయమని ఐద్వా రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు బి ప్రభావతి, డి రమాదేవి పేర్కొన్నారు. జండర్ బడ్జెట్‌గా చూపిన నిధులతో 75 శాతం ప్రధాన మంత్రి ఆవాస్ యోజన కింద చూపడంతో మిగిలిన మహిళా పథకాలన్నీ అటకెక్కించారని తెలిపారు. మహిళా, శిశు సంక్షేమ శాఖకు కేటాయించింది రూ.26,889 కోట్లు మాత్రమేనని ఇది బడ్జెట్‌లో కేవలం 0.53 శాతమన్నారు. గతేడాది కంటే తక్కువ వాటా కేటాయించారని తెలిపారు. ఐసిడిఎస్‌కు రూ.21,960 కోట్లు మాత్రమే కేటాయించారని చెప్పారు. వ్యాపారం చేసుకునే 5 లక్షల మంది మహిళలకు అప్పులిస్తామని ప్రకటించారని, గతంలో ఎంఎస్ఎంఇ పథకం కింద 48 యూనిట్లు మూత పడ్డాయన్నారు. చిన్న తరహా వ్యాపారాలు, తయారీ పరిశ్రమలకు రక్షణ లేకుండా ప్రకటించే చర్యలు కంటి తుడుపు మాత్రమేనన్నారు. గ్రామీణ మహిళలకు ఎంతో కొంత ఉపాధి కల్పిస్తున్న ఉపాధి హామీ పథకానికి అవసరమైన నిధులను కేటాయించలేదని ఐద్వా విడుదల చేసిన ప్రకటనలో పేర్కొన్నారు. ఎన్ఎస్ఎస్ సర్వేలో మహిళల అప్పులు విపరీతంగా పెరిగాయన్న నివేదికలున్నాయని తెలిపారు. పొదుపు మహిళలకు తక్కువ వడ్డీతో రుణాల పెంపునకు బడ్జెట్‌లో కేటాయింపులు లేవన్నారు. హింస, అత్యాచారాలు విపరీతంగా పెరుగుతున్నాయని, కానీ నిర్భయకు నిధుల కేటాయింపు లేదన్నారు.

## కోడ్ ముగిసే వరకూ ఎన్నికలు జరుగుతున్న జిల్లాల పరిధిలో లబ్ధిదారుల గుర్తింపు చేపట్టరాదని

### కేంద్ర ఎన్నికల సంఘం

**విజయవాడ ఫిబ్రవరి 02 ప్రభాతవార్త ప్రతినిధి:** ఉపాధ్యాయ, పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ అమలులో ఉన్న కారణంగా స్వయం ఉపాధి రాయితీ రుణాల మంజూరు కోసం బీసీ, ఈడబ్ల్యూఎస్ లబ్ధిదారుల గుర్తింపు ప్రక్రియకు కేంద్ర ఎన్నికల సంఘం తాత్కాలికంగా నిలిపివేస్తూ ఆదేశాలు జారీ చేసింది..జనవరి 31 నుంచి రాష్ట్రవ్యాప్తంగా లబ్ధిదారుల గుర్తింపును చేపట్టాలని నిర్ణయించిన ఆయా శాఖల అధికారులు ముందస్తుగా కేంద్ర ఎన్నికల సంఘం అనుమతి కోరుతూ లేఖ రాశారు. స్పందించిన కేంద్ర ఎన్నికల సంఘం. కోడ్ ముగిసే వరకూ ఎన్నికలు జరుగుతున్న జిల్లాల పరిధిలో లబ్ధిదారుల గుర్తింపును చేపట్టరాదని స్పష్టం చేసింది. దీంతో ఉమ్మడి శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్నం, తూర్పు, పశ్చిమగోదావరి, కృష్ణా గుంటూరు జిల్లాల్లో ఈ ప్రక్రియను చేపట్టలేదు. మిగతా జిల్లాల్లో గత నెల 31 నుంచి లబ్ధిదారుల ఎంపికకు దరఖాస్తులు స్వీకరిస్తున్నారు. ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ ముగిసిన వెంటనే ఆయా జిల్లాల్లోనూ లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియ చేపడతామని అధికారులు స్పష్టం చేశారు.

## అమరావతిలో రైతుల ఫిర్యాదులను సంతృప్తికరంగా పరిష్కరించాలి

### - సిఆర్డీఏ కమిషనర్ కూనపరెడ్డి కన్నబాబు

**విజయవాడ,ఫిబ్రవరి2,ప్రభాతవార్తప్రతినిధి:** అమరావతిలో రైతుల ఫిర్యాదులను సంతృప్తికరంగా పరిష్కరించాలని,పనులన్నీ సకాలంలో పూర్తవ్వాలని సీఆర్డీఏ కమిషనర్ కూనపరెడ్డి కన్నబాబు చెప్పారు రైతుల ఫిర్యాదుల్లో ప్రతి అంశాన్ని క్షుణంగా గమనించాలన్నారు.మొక్కుబడిగా కాకుండా వారి ఫిర్యాదులపై గట్టి దృష్టి పెట్టాలన్నారు.రాజధాని నిర్మాణ పనుల్లో ఎక్కడా అలసత్వం ఉండకూడదని, అధికారులు వీలైనంత వేగంగా, పారదర్శకంగా పని చేయాలని కోరారు. రాజధానిలోని వివిధ ప్రాంతాలలో అధికారులతో కలసి కమీషనర్ పర్యటించారు. సీఆర్డీఏ కార్యాలయ డిజైన్, నిర్మాణ పనుల పురోగతిని అడిగి తెలుసుకున్నారు. రాబోయే అవసరాలను దృష్టిలో పెట్టుకుని నిరుద్యోగుల్లో వృత్తి నైపుణ్యం పెంచాలన్నారు. అమరావతి నిర్మాణ పనుల్లో పాల్గొనేందుకు వచ్చే వలస కార్మికులకు కల్పించే సౌకర్యాలు సంక్షేమంపై దృష్టి సారించాలని కమీషనర్ అధికారులను ఈ సందర్భంగా ఆదేశించారు. అనుసరణగా ప్రజాప్రతినిధులు, సివిల్ సర్వీస్ అధికారుల నివాసల వద్ద నిర్మాణ పనులను, అసెంబ్లీ, హైకోర్టు, సచివాలయం నిర్మించే ఐకానిక్ టవర్స్ వద్ద జరుగుతున్న నీటిని తోడుతున్న పనులను పరిశీలించారు. అనంతరం తుళ్లూరు సీఆర్డీఏ కార్యాలయంలో అధికారులతో వివిధ అంశాలపై కమిషనర్ సమీక్ష నిర్వహించారు. రాజధానిలో జరుగుతున్న అభివృద్ధి పనులు, రైతు సమస్యలు, భూసేకరణపై అధికారులను కమీషనర్ అడిగి తెలుసుకున్నారు. భూసమీకరణలో భూములివ్వని రైతులతో మాట్లాడి వారి అనుమానాలను నివృత్తి చేసి సానుకూలంగా స్పందించేలా చూడాలని డిప్యూటీ కలెక్టర్లను ఆదేశించారు. రాజధాని రైతులకు అందాల్సిన కౌలు, భూమి లేని పేదలకు అందుతున్న పింఛన్ల గురించి అడిగి తెలుసుకున్నారు.

## వాట్సప్ బస్ టికెట్లు అనుమతించండి..

### రాష్ట్రంలో ఆర్టీసి అధికారులకు ఆదేశాలు

**విజయవాడ ఫిబ్రవరి2 ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్ర ప్రభుత్వం అందుబాటులోకి తీసుకొచ్చిన వాట్సప్ ఆధారిత సేవల్లో భాగంగా ఆర్టీసీ బస్ టికెట్లను బుక్ చేసుకునే అవకాశం కల్పించాలని ప్రభుత్వం ఆర్టీసీని ఆదేశించింది.

తదనుగుణంగా వాట్సప్ ద్వారా బుక్ చేసుకున్న ప్రయాణికులను బస్సుల్లో అనుమతించాలని యాజమాన్యం సైతం ఆదేశాలు జారీ చేసింది. దూరప్రాంత బస్ సర్వీసులు అన్నింటా వాట్సప్ ద్వారా టికెట్ బుకింగ్‌కు అవకాశం కల్పించినట్లు పేర్కొంది.

## రాష్ట్రంలో 8 నెలల కాలంలో నేరాలు తగ్గాయి : హోంమంత్రి వంగలపూడి అనిత

**విజయవాడ ఫిబ్రవరి 2 ప్రభాతవార్త ప్రతినిధి:** ఆడబిడ్డలపై అభాండాలు వేసి వీధిన పెడితే కచ్చితంగా జైల్లో పెడతామని ఏపీ హోంమంత్రి వంగలపూడి అనిత హెచ్చరించారు. రాష్ట్రంలో గత ఎనిమిదినెలల కాలంలో సీఎం చంద్రబాబు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వంలో 10 శాతం నేరాలు తగ్గాయి. ఎక్కడికక్కడ డ్రోన్లు, సీసీ కెమెరాలను విరివిరిగా వినియోగించి నేరరహిత సమాజం దిశగా అడుగులేస్తున్నాం. నేరం జరిగిందా లేదా? తేల్చుకోకుండా మానవతా దృక్పథం మరచి ప్రవర్తిస్తే చట్టపరంగా చర్యలుంటాయనితెలిపారు. వంగలపూడి అనిత మీడియాతో మాట్లాడుతూ . మీ ఇంట్లో కూడా ఆడప్లిలలున్నారన్న విచక్షణ మరచిపోయి మృగాళ్ల ప్రవర్తించకండి. దిశ యాప్ పని చేస్తే దిశ చట్టం నిజంగా ఉంటే గత ప్రభుత్వంలో ఆడబిడ్డలపై అన్ని అత్యాచారాలలా జరిగాయి? డిగ్రీ చదువుతున్న ఆడబిడ్డపై అత్యాచారమనే ప్రచారం వల్ల తర్వాత దుష్ప్రరిణామాలకు బాధ్యులెవరు? అత్యాచారం జరిగితేనే మీడియాలో పేర్లు రాయకూడదనే చట్టాలున్నా ఆ సున్నితమైన అంశాలు కనపడవా? ప్రభావితమైన సామాజిక మాధ్యమాలను బాధ్యతగా వినియోగించుకోమన్నారు., నిజమని తేలేలోపు అబద్ధం అవధులు లేకుండా తిరిగొస్తోంది. విచారణ చేసి చట్టపరంగా చర్యలు చేపడతాం. చిన్న ఆరోపణ చేస్తే గత వైకాంగ్రెస్ ప్రభుత్వం గౌతు శిరీషని సీఐడీ అరెస్ట్ చేసింది. 6 నెలల్లోనే ఓ చిన్నారిపై అత్యాచారం నేపథ్యంలో ఫోక్సో కేసు పెట్టి 20 ఏళ్ల జైలు శిక్ష వేయించిన ప్రభుత్వం మాదన్నారు. ఆడపిల్లలనే కనికరం లేకుండా వైఎస్ఆర్సీపీ నీచంగా ప్రవర్తిస్తోంది. ప్రభుత్వంపై బురదజల్లాలనే లక్ష్యంతో ఏ ఘటన జరిగినా రాజకీయం చేస్తోంది. యువతి, మహిళల మర్యాద, గౌరవాలను వీధిన పెట్టేందుకు తెగిస్తోంది. నిన్న శ్రీకాకుళం డిగ్రీ యువతి ఘటననే అందుకు నిదర్శనం. అమ్మాయిపై భౌతిక దాడి కారణంగా స్పృహ తప్పి పడిపోయింది. దీనిపై తప్పుడు సమాచారం ఇచ్చిన ప్రభుత్వ హాస్టల్ వార్డెన్ కూడా సస్పెండ్ చేశాం. మాజీ ఉపముఖ్యమంత్రి ధర్మాన, వైసీపీ నాయకులు లైంగికదాడి అంటూ నీచ ప్రచారానికి తెరలేపారు. అమ్మాయిపై దాడి మాత్రమే జరిగిందని విచారణలోనూ నిర్ధారణ జరిగింది. నిజనిజాలు తేలకుండా ఓ ఆడబిడ్డపై విషప్రచారం చేయాల్సి అవసరమేంటి? మానవతా దృక్పథం కోల్పోయి రాక్షసంగా ప్రవర్తిస్తారా? ఆ కుటుంబం పరువు గురించి కనీసం ఆలోచించారా? తల్లిదండ్రులు కూడా ఆ కోణంలో ఒక్క మాట మాట్లాడకపోయినా మీకెందుకు అంత కుట్రల ఆరాటం? అంటూ మండిపడ్డారు. నందిగామలో ప్రమాదాన్ని కూడా టీడీపీ కార్యకర్తల హత్యగా ఆరోపించడం హేయంగతంలో పుంగనూరులో ఓ మైనర్



బాలిక హత్య ఘటనను కూడా రేప్‌గా చిత్రీకరించాలని తెగ ప్రయత్నించారు. మీ అబద్దాల ట్వీట్‌లతో కుటుంబాలు పడే వేదన తెలుసా? నిజంగా రేప్ జరిగితే కూటమి ప్రభుత్వం నిందితులను వదిలే ప్రసక్తే లేదు. గంట్లో స్పందించి పోలీసులు రాజీపడకుండా అదుపులోకి తీసుకుని అరెస్ట్‌లు చేస్తున్నారు. ఇటీవల అనకాపల్లి హాకీ క్రీడాకారుడు ఓ యువతిపై అత్యాచారం చేస్తే అతన్ని అరెస్ట్ చేశాం. గత ఐదేళ్లలో జరిగిన అరాచకాలు, విధ్వంసాలు మరచారా? కంత్రీ పనులు చేసి న్యూడ్ వీడియో కాల్స్ చేసినోళ్లు వైసీపీ మంత్రులు, ఎంపీలు. చివరి 20 రోజుల్లో ఘటనల ంటూ వైసీపీ ట్వీట్లు చేస్తోంది.పాలనలో అరాచకాలపై పుస్తకం వేస్తే ఏం చర్యలు తీసుకున్నారు? నిందితులకు వంతలు పాడి కాపాడ డానికి ఇక్కడున్నది వైసీపీ ప్రభుత్వం కాదు.

## రాష్ట్రానికి తీరని అన్యాయం జరుగుతున్నా, ప్రశ్నించలేని స్థితిలో చంద్రబాబు: పిసిసి చీఫ్ షర్మిల

**విజయవాడ.ఫిబ్రవరి2,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీకి తీరని అన్యాయం చేస్తున్న కేంద్రాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నిలదీయాల్సిన అవసరం ఉందని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు వైఎస్ షర్మిల వ్యాఖ్యానించారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టినది భారత్ బడ్జెట్ కాదని, బీహార్ ఎన్నికల బడ్జెట్ అని విమర్శించారు. బడ్జెట్‌లో నిధుల కేటాయింపు బీహార్‌కు ఫుల్.., ఎపికి నిల్ అన్న చందంగా ఉందని షర్మిల్ ఎక్స్‌వేదికగా పేర్కొన్నారు. కేంద్ర బడ్జెట్‌లో రాష్ట్రానికి తీవ్ర అన్యాయం చేశారన్నారు. రాష్ట్ర ప్రజల మద్దతుతో గద్దెనెక్కి రాష్ట్రానికి ప్రత్యేక హోదా ప్రస్తావనే లేకుండా ప్రజల మనో భావాలను దెబ్బ





తీశారన్నారు. రాజధాని అమరావతికి గతంలో ఇచ్చిన రుణం తప్ప బడ్జెట్‌లో కేటాయింపులు లేవన్నారు. పోలవరం అంచనాలకు ఆమోదం అన్నారే కాని ఆశించిన స్థాయిలో బడ్జెట్ కేటాయించలేదని తెలిపారు. విభజన హామీలను తుంగలో తొక్కారని, వెనుకబడిన జిల్లాలకు ప్రత్యేక నిధులు ఇవ్వలేదన్నారు. రాష్ట్రానికి ప్రత్యేకంగా పరిశ్రమలను కేటాయించలేదని తెలిపారు. మెట్రో రైల్ ప్రాజెక్టును పట్టించుకోలేదన్నారు.

సిఎం చంద్రబాబు నిస్సహాయతకు ఈ బడ్జెట్ నిదర్శనమన్నారు. ఇటువంటి బడ్జెట్‌ను ప్రగతిశీల బడ్జెటని సీఎం చంద్రబాబు ప్రశంసించడమేమిటని ప్రశ్నించారు. ఆయన ఏపీ ప్రజల పక్షాన ఆలోచించాలన్నారు.

# తిరుమల సమాచారం

## రథసప్తమిన భక్తుల భద్రతకు అహర్నిశలు కృషి

### - ఆలయ మాఢవీధుల్లో మూడంచెల భద్రత

**తిరుమల. ఫిబ్రవరి 2ప్రభాత వార్తప్రతినిధి:** మినీబ్రహ్మోత్సవమ్ (నూర్యజయంతి-రథనవ్తమి) వేడుకల్లో రేపటిరోజుకు భద్రత పరంగా పోలీసు, టిటిడి విజిలెన్స్ సిద్ధమైంది. మంగళవారం వేకువ జామున నుండి మాఢవీధుల్లో గ్యాలరీలు, భక్తులను అనుమతించడం, నిష్క్రమణ ద్వారాలు అంశాలపై ఆదివారం సాయంత్రం



తిరుపతి జిల్లా ఎస్పీ వి.హార్షవర్దన్‌రాజు, ఇన్‌ఛార్జి సివిఎస్ఒ మణికంఠ చందోలు , విజిలెన్స్ అధికారులు ఆలయ మాఢవీదుల్లో తనిఖీ చేశారు. తిరుమల అదనపు ఎస్పీ ఐ.రామకృష్ణ, అదనపు ఎస్పీ వెంకట్రావు, తిరుమల డిఎస్పీ విజయశేఖర్, విఎస్ఒలు ఎన్టీవిరామ్‌కుమార్, అల్లంసురేంద్రతో కలసి భక్తుల భద్రతకు అనుమతించే అంశాలపై తనిఖీలు చేశారు.

## శ్రీవారిసేవకు ఖండాంతరాలు దాటివచ్చిన భక్తురాలు

### - టిటిడి ఇఒ,అదనపు ఇఒ అభినందనలు

**తిరుమల,ఫిబ్రవరి 2ప్రభాతవార్తప్రతినిధి:** ఏడుకొండల వేంకటేశ్వరస్వామి దర్శనార్థం తిరుమలకు వస్తున్న భక్తులకు తనవంతుగా సేవలందించేందుకు ఖండాంతరాలు దాటి తిరుమలకు వచ్చిన యుకె భక్తురాలు రీతూ వక్కలంకను ఆదివారం టిటిడి ఇఒ శ్యామలరావు,అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి అభినందించారు. ఆస్థాన మండపంలో శ్రీవారిసేవకులతో నిర్వహించిన



సమావేశంలో ఆమె ఇఒ,అదనపు ఇఒను కలసి శ్రీవారి సేవచేయడానికి యుకె నుండి తిరుమలకు వచ్చానని తెలిపారు. తనకు 30రోజులు సేవచేసుకునే అవకాశం దక్కడం తన పూర్వజన్మఅదృష్టంగా భావిస్తున్నట్లు ఆనందం వ్యక్తం చేశారు. టిటిడి యంత్రాంగం పక్కాప్రణాళికతో భక్తులకు అన్ని సౌకర్యాలు ఏర్పాట్లు చేయడం అభినందనీయమన్నారు.

## జనవరిలోనూ రూ.100కోట్లు దాటిన హుండీ ఆదాయం

### - 20.34లక్షల మంది భక్తులు దర్శనం

**తిరుమల,ఫిబ్రవరి 2ప్రభాతవార్తప్రతినిధి:** నూతన ఆంగ్లసంవత్సరం 2025 జనవరి నెలలోనూ తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామికి కానుకల రూపంలో హుండీ ఆదాయం వందకోట్లకు తగ్గలేదు. పూర్తిగా జనవరిలో పదిరోజులు తెరచివుంచిన వైకుంఠద్వార దర్శనాల్లోభక్తులు అశేషంగా తిరుమలకు చేరుకుని ఏడు కొండలస్వామిని దర్శించుకున్నారు. ఆ పది రోజుల హుండీ ఆదాయం కలుపుకుని నెలమొత్తం 106.17కోట్ల రూపాయలు చేకూరింది. ఆ పదిరోజులు మాత్రం హుండీ ఆదాయం 34,43 కోట్లుగా నమోదైంది. జనవరి 10వతేదీ నుండి 19వతేదీ వరకు పదిరోజులు వైకుంఠద్వారదర్శనాలు టిటిడి కల్పించింది. ఆ పదిరోజులు 6,83,304 మంది భక్తులకు సంతృప్తికరంగా టిటిడి అధికారులు దర్శనం చేయించారు.ఇక జనవరి నెలకు సంబంధించి శ్రీవేంకటేశ్వరస్వామి దర్శనార్థం తిరుమలకు వస్తున్న భక్తుల సంఖ్యను గమనిస్తే గణాంకాలు మాత్రం భక్తుల సంఖ్యతోబాటు వెంకన్న హుండీ ఆదాయం కూడా భారీగా రెట్టింపయింది. జనవరిలో మొత్తం 20,34,712మంది భక్తులు తమ ఇష్టదైవాన్ని దర్శించుకోగా మొక్కుబడుల రూపంలో కానుకలుగా హుండీలో సమర్పించిన ఆదాయం సుమారుగా 106.17కోట్ల రూపాయలు చేకూరింది. పదిరోజుల వైకుంఠద్వార దర్శనాల రోజుల్లో పూర్తిగా ఆన్‌లైన్‌లో 300 రూపాయలు ప్రత్యేక ప్రవేశ దర్శనాలు 1.40లక్షలు టిక్కెట్లు, శ్రీవాణి 19,500 టిక్కెట్లు, దాతలు 8వేల టిక్కెట్లు, ఆఫ్‌లైన్‌లో టైమ్‌స్లాట్ 4.32వేలు టోకెన్లు జారీచేసి దర్శనం చేయించారు. పరిమితంగానే దర్శన టోకెన్లు, టిక్కెట్లు అనుమతించి వైకుంఠద్వారంలో వెంకన్నను దర్శనం చేసుకునేలా చూశారు.

## సమష్టిగా.. ప్రణాళికాబద్ధంగా సేవలు

### - విధుల్లోని ఉద్యోగులకు టిటిడి ఇఒ,అదనపు ఇఒ సూచన

**తిరుమల,ఫిబ్రవరి 2ప్రభాత వార్త ప్రతినిధి:** ఒకేరోజు రేపు ఉదయం నుండి రాత్రి వరకు ఏడు వాహనాలపై మలయప్ప స్వామి భక్తులకు దర్శనమివ్వ నుండటంతో మంగళవారం విచ్చేసే అశేషసంఖ్యలో భక్తులకు సేవలందించేందుకు అందరూ సమిష్టిగా, ప్రణాళికాబద్ధంగా



పనిచేయాలని టిటిడి ఇఒ జె.శ్యామలరావు, అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి సూచించారు. మొత్తం సిబ్బంది, అధికారులు ఉమ్మడి కార్యాచరణతో సేవలందించాలని కోరారు. రథసప్తమి వేడుకల సందర్భంగా విధుల్లో నిమగ్నమయ్యే టిటిడి, పోలీసు, విజిలెన్స్, శ్రీవారిసేవకులుతో ఆస్థానమండపంలో ఆదివారం సమావేశమయ్యారు. ఆలయ మాఢవీధుల్లోని గ్యాలరీల్లో వేచివుండే భక్తులకు ఉదయం నుండి రాత్రి వరకు నిరంతరాయంగా 66అన్నదానం కౌంటర్లు, 351 టాయిలెట్లు, 3,500మంది శ్రీవారిసేవకులు, 2వేలమంది పోలీసులు, 1,500మంది విజిలెన్స్ సెక్యూరిటీ సిబ్బంది, హెల్త్ సిబ్బంది అందరూ క్షేత్రస్థాయిలో సేవలందించేందుకు సిద్ధంగా ఉండాలన్నారు. రథసప్తమిని విజయవంతం చేయడంలో అందరి సహకారం అవసరమని ఇఒ శ్యామలరావు, అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి కోరారు. ఈ సమావేశంలో అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి, జెఇఒ వీరబ్రహ్మం, ఇన్‌ఛార్జి సివిఎస్ఒ మణికంఠచందోలు, తిరుపతి జిల్లా ఎస్పీ వి.హార్షవర్ధన్‌రాజు ,విఎస్ఒలు ఎన్టీవిరామ్‌కుమార్, సురేంద్ర, తిరుమల అదనపు ఎస్పీ రామకృష్ణ, డిఎస్పీ విజయశేఖర్ ,ఉద్యోగులు పాల్గొన్నారు.

## శ్రీవారి సేవ చేసుకునే భాగ్యం అదృష్టం

### - టిటిడి ఎక్స్‌అఫిషియోసభ్యుడు రామచంద్రమోహాన్

**తిరుమల,ఫిబ్రవరి 2ప్రభాత వార్త ప్రతినిధి:** ఏడుకొండల వేంకటేశ్వరస్వామి చెంత సేవకుడుగా భక్తులకుసేవచేసే భాగ్యం కలగడం తన పూర్వజన్మ సుకృతంగా భావిస్తున్నానని రాష్ట్రదేవాదాయశాఖ కమిషనర్ కె.రామచంద్రమోహాన్ తెలిపారు. టిటిడి బోర్డులో ఎక్స్‌అఫిషియో సభ్యుడుగా ఆయన నియమితులవడంతో ఆదివారం ఉదయం తిరుమలకు చేరుకుని



ఆలయంలో ప్రమాణస్వీకారం చేశారు. టిటిడి అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి ఆయన చేత ప్రమాణస్వీకారం చేయించారు. ఈ సందర్భంగా శ్రీవారి దర్శనం చేయించి బోర్డు సెల్ డిప్యూటీ ఇఒ ప్రశాంతి, పేష్కార్ రామకృష్ణ స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.


వార్త

ఏమీ చేయకుండానే ఎంతో కొంత పొందాలని ఎదురుచూసే వ్యక్తులు తప్పని సరిగా నిరాశకు గురవుతారు.

న-జియోర్ట్ ఎలైట్

# వేతనజీవికి ఊరట!

కొత్త ఆర్థికసంవత్సరానికి కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలాసీతారామన్‌ప్రవేశపెట్టిన బడ్జెట్ సామాన్య, మధ్యతరగతికి ఊతం ఇచ్చేదిగా ఉంది. ఎంత సంపాదిస్తే ఏంలాభం, అంతా పన్నులకే పోతోంది అనుకునే మధ్యతరగతి, వేతన జీవులకు ఈ బడ్జెట్ భారీ ఊతం ఇచ్చిందనే చెప్పాలి. ఏకంగా 12 లక్షల ఆదాయం వరకూ కూడా ఎలాంటి పన్నులు చెల్లించనవసరంలేదన్న ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ ప్రకటన వేతన జీవులకు ఎంతో ఊరట నిచ్చింది. గతంలో పన్ను పరిమితి ఒక లక్ష మాత్రమే ఉండేది. అలాంటిది ఇపుడు వ్యక్తిగత ఆదాయ పన్ను పరిమితిని కూడా ఒకేసారి పెంచడంపట్ల ప్రజల్లో పొదుపును పెంచ గలమన్న లక్ష్యంతోనే ఈ పన్ను శ్లాబులు ఏర్పాటుచేసినట్లు తెలుస్తోంది.సీనియర్ సిటిజన్లకు వడ్డీరూపంలో కూడా రాయితీలిచ్చింది. వార్షిక వడ్డీ రూ.50వేలు దాటితే మూలవనరుల వద్ద టిడిఎస్ వసూలు చేసేవారు. ఈ మొత్తం ఇపుడు ఈ వడ్డీ పరిమితిని లక్ష రూపాయలకు పెంచారు. అలాగే వాణిజ్య సముదాయాల అద్దె పరిమితిని కూడా ఆరు లక్షలకు పెంచారు. దీనితో పదిశాతం టిడిఎస్ ఇపుడు ఆరు లక్షలు దాటితేనే వసూలవుతుంది. మొత్తం 51 లక్షల కోట్లతో ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో అటు సామాన్య మధ్యతరగతి కుటుంబాలకుతోడు రక్షణరంగం, వ్యవసా యం, ఉత్పత్తిరంగానికి కూడా ఇతోధిక ప్రాధాన్యం లభిం చింది. రక్షణరంగం తర్వాత వ్యవసాయానికే ఎక్కువ ప్రాధా న్యతను ఇచ్చారు. వ్యవసాయం అనుబంధ రం గాలకు మొత్తం 1.45 లక్షలకోట్లు కేటాయించారు. రైతు లకు కిసాన్‌క్రెడిట్ కార్డుల రుణపరపతిని పెంచారు. 7 కోట్లమంది రైతులకు ఈ లబ్ధిచేకూరుతుంది. ధన్‌ధాన్య కృషియోజన కింద 1.7 కోట్లమందిరైతులకు మేలుచేసే కొత్త ప్రణాళిక అమలుకు రాబోతోంది. దీనివల్ల దేశంలోని 100కుపైగా వెనుకబడిన జిల్లాల్లో వ్యవసాయానికి అత్యధికప్రాధాన్యత లభిస్తుంది. ఇక పప్పుదినుసుల దిగుబడిపెంచేందుకు రూ.1000 కోట్లతో ప్రత్యేక మిషన్, 100కుపైగా కొత్త వంగడాల కోసం ఆర్‌అండ్‌డి అభివృద్ధి వంటివి ప్రకటించారు. ఉద్యానవన పంటలకుసైతం 500 కోట్లుకేటాయించారు. పిఎం కిసాన్ పథకానికి 63,500 కోట్లు కేటాయింపులుజరిగాయి. మైక్రోఫుడ్‌ప్రాసెసింగ్ పరిశ్రమలకు కేటాయింపులు కూడాభారీగానే పెంచారు. అదేక్రమంలో దేశభద్రత, సరిహద్దులపరిరక్షణతోపాటు అత్యాధునిక వ్యవస్థలకోసం రక్షణరంగానికి తొలి ప్రాధాన్యం ఉంటుందన్న సంగతి తెలిసిందే. అదేవిధంగా ఉత్పత్తిరంగాన్ని పెంచి ఉత్పాదకతను మరింత వృద్ధి చేయడంద్వారా ఉపాధిని పెంచవచ్చున్న లక్ష్యంతో కేటాయింపులు, ప్రత్యేకించి ఎంఎస్‌ఎంఇరంగానికి భారీ ఊతం ఇచ్చారు. ఈ రంగంలో అరక్షితరుణాలు రూ.5 కోట్లనుంచి 10 కోట్లకు పెంచారు. స్టార్టప్‌లకు ఇచ్చే రుణా లు రూ.10కోట్లనుంచి రూ.20 కోట్లకు పెంచుతున్నట్లు విత్తమంత్రి ప్రకటించారు. అలాగే ఔత్సాహిక చిన్న పారిశ్రామికవేత్తలకోసంరూ.5 లక్షలతో కూడిన యుపిఐ క్రెడిట్‌కార్డును కూడా ప్రవేశపెట్టారు. అదేవిధంగా పెట్టు బడులను ఆకర్షించేందుక ఎల్‌ఐసిలో విదేశీపెట్టుబడులు నూరుశాతానికి పెంచారు. అయితేప్రీమియం వాటాను భారత్‌లోనే పెట్టుబడులుపెట్టాలి. అక్కడితో ఆగకుండా దేశంలో విస్తరిస్తున్న కేన్సర్ మహమ్మారిని కట్టడి చేసేందుకు ప్రత్యేక కార్యాచరణను కూడా ప్రకటించారు. 36 రకాల ప్రాణాధార మందులపై సుంకాలను తొల గించారు. మరికొన్నింటిపై ఐదుశాతానికి కుదించారు. అంతేకాకుండా దేశవ్యాప్తంగా జిల్లా ఆసుపత్రుల్లోకూడా కేన్సర్‌కేర్ కేంద్రాలను ప్రారంబించాలన్న స్పష్టత ఇచ్చారు. విద్యారంగంలో సాంకేతికతను పెంపొందిం చేందుకుగాను కృత్రిమమేధను పాఠశాలనుంచే అభ్య సించే విధంగా అవగాహణ పెంచేందుకు సిద్ధం అవుతోంది. బడ్జెట్‌లో విద్యారంగానికి 1.28 లక్షల కోట్లుకేటాయించింది. అన్ని పాఠశాలలకు భారత్ నెట్, 50వేలతో అటల్ టింకరింగ్ ల్యాబ్‌ల ఏర్పాటు, కొత్తగా ప్రతిభను ప్రోత్సహించేందుకు పిఎం ఇంటర్న్‌షిప్ పథకాలు విద్యార్థులను మరింత ఆకర్షిస్తాయి. వచ్చే పదేళ్లలో 4.1 కోట్లమంది యువతకు ఉపాధికల్పన లక్ష్యంతోనే విద్యారంగానికి హైటెక్ సొబగులు అద్దినట్లు స్పష్టం అవుతోంది. వీటితోపాటే పారిశ్రామిక రంగానికి కూడా పలు అంశాల్లోసుంకాల రాయితీని కల్పించారు. దేశంలో పెట్టుబడులుపెట్టేందుకు ముందుకు వచ్చే ఇన్వె స్టర్లకు మరిన్ని తాయిలాలు ప్రకటించడంతో ఇక పెట్టు బడులు వెల్లువలా రాగలవన్న అంచనాలు పెరిగాయి. స్టార్టప్‌లను మరింతగా ప్రోత్సహించేందుకువీలుగా ఫండ్‌ఆఫ్ ఫండ్స్‌కింద రూ.10వేల కోట్లతో నిధిని కూడా ఏర్పాటుచేయడం ఆరంగానికి ఎంతో ఉపశమనం కలిగి స్తోంది. కేవలం పారిశ్రామిక కార్పొరేట్‌రంగాల్లోనే కాకుం డా బీమా, విద్యుత్, ఇంధన ఉత్పత్తిరంగాల్లో కూడా ఆర్థిక మంత్రి బడ్జెట్‌లో స్వాగతం పలికారు. అణుఇంధన ఉత్పత్తికి ప్రైవేటు సహకారం కూడా తీసుకుంటున్నట్లు ప్రకటించారు. ద్వితీయశ్రేణి నగరాలకు సైతం విమాన యానరంగాన్ని విస్తరించే లక్ష్యంతో కొత్తగా 120 గమ్య స్థానాలను ఉడాన్ పథకం కింద సేవలు విస్తరించేందుకు నిర్ణయించారు. 25 కీలక ఖనిజాలకు దిగుమతి సుంకాలను రద్దు చేయడంతోపాటు మరికొన్నింటికి సుంకాలను తగ్గించి పారిశ్రామికరంగానికి ఊతం ఇచ్చింది. అలాగే రాష్ట్రాలకు అందుబాటులో రూ.1.5 లక్షలకోట్లను కేటా యింపులు జరిపారు. 50 ఏళ్లపాటు వడ్డీరహిత రుణాలు ఇవ్వడం ద్వారా రాష్ట్రాలకు మరింత ఆర్థికపరిపుష్టినిచ్చే కార్యాచరణను పునరుద్ధరించారు. అదేవిధంగా రూ.లక్ష కోట్లతో ఏర్పాటు చేసిన అర్బన్ ఛాలెంజ్ ఫండ్‌వల్ల దేశంలోని నగరాలను వృద్ధికి ఊతం ఇచ్చే కేంద్రాలుగా మార్చే లక్ష్యం కనిపిస్తోంది. ప్రస్తుతం జరగనున్న ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికలతోపాటు త్వరలో ఎన్నిలకు వస్తున్న బీహార్‌కు జరిపిన కేటాయింపులు మినహాయిస్తే ఆర్థికమంత్రి ప్రవేశపెట్టిన బడ్జెట్ వికసిత్ భారత్ లక్ష్యసాధన దిశగా కేటాయింపులు చేసారని తేటతెల్లం అవుతోంది.



వచ్చినవాడు మిత్రుడైనా, శత్రువైనా చిరుదరహాసంతో స్వాగతం పలకడం ఉత్తమ లక్షణం.

జాన్‌సావంత్



వ్యక్తులు ఇతరుల బోధన ద్వారా కంటే తమ కష్టాల ద్వారానే ఎక్కువ నేర్చుకుంటారు.

వివేకానందుడు

# ప్రభుత్వ పాఠశాలల బలోపేతం అవసరం

**ఉపాధ్యాయులకు నిరంతరం బోధనేతర కార్యక్రమాలు ఇవ్వడం వలన, అంతిమంగా విద్యార్థులకు నష్టం చేకూరుతుంది. ఈ విషయం తెలిసినప్పటికీ, మండల విద్యాశాఖ అధికారులు, విద్యార్థులకు నష్టం జరుగుతుంది అనే అభిప్రాయం, ప్రభు త్వం దృష్టికి తీసుకెళ్లకపోవడం ఫలితంగానే, ప్రభుత్వ పాఠశాలలు చాలా బలహీనంగా తయారవుతున్నాయి. ప్రస్తుత పాల కులు,వీటిమీద దృష్టిపెట్టి, ఉపాధ్యాయులను బోధనకు పరిమితం చేసి, విద్యార్థులకు భవిష్యత్తులో పనికివచ్చే కరికులాన్ని పొందుపరిచి, చక్కని బోధనా విధానాలను అమలుపరిచి, ఉపా ధ్యాయులకు, విద్యార్థులకు కేవలం బోధనకు మాత్రమే స్వేచ్ఛను ఇచ్చి, బ్యూరోక్రసీ అనవసరంగా విద్యావ్యవస్థలో జోక్యం చేసుకోకుండా, స్వతంత్ర వ్యవస్థగా ఉంచగలిగితే, ప్రభుత్వ పాఠశాలలు బలోపేతం అవుతాయి. కొత్త పాలకులు ఆ విధంగా కృషి చేయాలి.**

తరిగోపుల నారాయణస్వామి

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ప్రస్తుత పాలకులు చెబుతున్నట్లు ప్రభుత్వ పాఠశాలలు బలోపేతం చేయటం సాధ్యమేనా? పాలకుల మాటలకు క్షేత్రస్థాయిలో అమలు పరిచే విధానాలకు పూర్తిగా వ్యత్యాసం కనిపిస్తున్నది. గత పాలకులు రకరకాల ప్రయోగాలతో, విద్యావ్యవస్థలో నిలకడ లేని విధానాలను అమలుపరుస్తూ, అటు విద్యార్థులకు ఇటు ఉపాధ్యాయులకు ఊపిరి ఆడకుండాచేశారు. పైగావిద్యార్థుల అభ్యసనలో పూర్తిగా వెనకపడేటట్లు చేయడం ఫలితంగా, వేలాది విద్యార్థులు ప్రైవేటు పాఠశాలల బాటపట్టారు. పాల కులవిధానాలతో, క్షేత్రస్థాయిలో ఎదురయ్యే ఇబ్బందులు చెప్పటంలో అధికారులు విఫలం కావడం ఫలితంగానే, 117 జీవో మీద విపరీతమైన వ్యతిరేకత రావడం జరిగినది. ఈ 117 జీవో ఫలితంగానే, రాష్ట్రవ్యాప్తంగా వందలాది విద్యార్థులతో కళకళలాడిన పాఠశాలలు, నేడు ఏకోపాధ్యాయ పాఠశాలలుగా మారాయి. సాధారణంగా ప్రాథమిక పాఠశాలలు బలోపేతం చేయటంలో ప్రధానమైన భాగం, పూర్వ ప్రాథమిక పాఠశాలలను, ప్రాథమిక పాఠశాలలో విలీనం చేస్తారు. కానీ గత ప్రభుత్వం ఆ విధంగా చేయకుండా, ప్రాథమిక పాఠశాలలను విభజించారు. మూడు, నాలుగు ఐదు తరగతులను, ఉన్నత పాఠశాలలో విలీనం చేశారు. ఫలితంగా ఉన్నత పాఠశాల విద్యార్థులతో 3, 4, 5 తరగతి విద్యార్థులు సర్దుబాటు కాకపోవడం, అదే సమయంలో, ఉపాధ్యాయులు, బోధనాస్థాయిలో, మూడు, నాలుగు, ఐదో తరగతి స్థాయికి వెళ్లి చెప్పలేకపోవడం, ఫలితంగా మూడు ,నాలుగు, ఐదు తరగతుల విద్యార్థుల అభ్యసనా స్థాయిలు బాగా దిగజారాయి. నిజానికి సెకండరీ గ్రేడ్ ఉపాధ్యాయులతో చెప్పించవలసిన బోధన, పాఠశాల సహాయకులతో చెప్పించడం ఫలితంగానే, వారిలో అభ్యసన స్థాయిలు బాగా వెనకబడినాయి. అదే సమయంలో, తల్లి దండ్రులు కేవలం ఒకటి,రెండు తరగతుల కోసం ప్రాథమిక పాఠశాలలో చేర్చడం ఇష్టం లేక, వారు ప్రైవేట్ పాఠశాలకు చేర్పించడం జరిగినది. ఇలాంటి విధానాలు వల్లనే, ప్రభుత్వ పాఠశాలలు, విద్యార్థుల లేమితో, కళాహీనంగా తయారు అవుతున్నాయి. ప్రస్తుత పాలకులు ఎన్నికల హామీలో భాగంగా ఇచ్చిన జీవో 117రద్దుచేయటంలో భాగంగా, ప్రాథమికంగా కొన్ని నిబంధనలు తయారు చేసి ,అధికారుల ద్వారా క్షేత్రస్థాయి అభిప్రాయం కోరారు. అభిప్రాయం కోరటం మంచిదే. కానీ ప్రాథమికంగా ఇచ్చినటువంటి నిబంధనలో,అనేక నిబంధనలు ప్రభుత్వ పాఠశాలలు బలోపేతంఅవుటకు సహకరించేటట్లు లేవు. ప్రాథమిక నిబంధనలు ప్రకారమే, కొత్త పాఠశాలలు రూపుదిద్దితే ,గత పాలకుల నిర్ణయాలకు,ఈ పాలకుల నిర్ణయాలకు పెద్దగా తేడా ఉండదు. ప్రభుత్వ పాఠశాలలు బలోపేతం కావు. కనుక ప్రాథమిక నిబంధనలు మార్చవలసిన అవసరం ఉన్నది.ప్రాథమిక నిబంధనలో, కొత్తగా నాలుగు రకాల పాఠశాలలుగా రూపుదిద్దుతామని ప్రకటించారు.అందులో మొదటిది ఫౌండేషన్ పాఠశాలలు, పాఠశాలలో నర్సరీ, యూకేజీ ఎల్కేజీలతోపాటు, ఒకటి రెండు తరగతులు ఉంచుతున్నారు. ఇందులో ఉపాధ్యాయ విద్యార్థి నిష్పత్తి 1:30 అని ప్రాథమిక నిబంధనలో పేర్కొనడం జరిగినది. రెండోరకం పాఠశాలలు,బేసిక్ ప్రైమరీ పాఠశాలలు. ఇందులో పూర్వ ప్రాథమిక విద్యార్థులతోపాటు ఒకటినుంచి ఐదవ తరగతులవరకు ఉంచుతున్నారు. ఇందులో ఉపాధ్యాయ విద్యార్థి నిష్పత్తి 1:20గా నిర్ణయించారు. ఇది ఎంతవరకు సబబు? ఒక పాఠశాలకేమో ఉపాధ్యాయ విద్యార్థి నిష్పత్తి 1:30గా, మరో రకమైన పాఠశాలకు ఏమో ఉపాధ్యాయ విద్యార్థి నిష్పత్తి 1:20గా నిర్ణయించడం ఎంత వరకు సబబు? ఇలాంటి విధానాలు వలన వేలాది పాఠశా




లలో ఏకోపాధ్య పాఠశాలలుగా తయారవుతాయి. ఫలితంగా విద్యార్థుల అభ్యసన భారీగా దిగజారుతుంది. కనుక తుది నిబంధనలలో, ఈ రెండు రకాలపాఠశాలల్లో కూడా ఉపాధ్యాయ, విద్యార్థి నిష్పత్తి 1:20గా నిబంధనలు ఉంచాలి. అలాగే మూడో రకమైన పాఠశాలలు, మోడల్ ప్రైమరీ పాఠశాలలు, విద్యార్థులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు అధికారులు, ఈ రకమైన పాఠశాలలను ఏర్పాటు చేయడం పట్ల హర్షం వ్యక్తంచేస్తున్నారు. కానీ ఇందులో కూడా ప్రాథమికంగా ఇచ్చిన నిబంధనలో, కొన్ని సవరించవలసిన అవసరం ఉన్నది. ముఖ్యంగా ఈపాఠశాలల్లో, ప్రతి గ్రామపంచాయితీకి,కనిష్టంగా ఒకటి, అలాగే విద్యార్థుల సంఖ్యను బట్టి ఎక్కువ సంఖ్యలో కూడా ఏర్పాటు చేస్తామని, ప్రాథమిక నిబంధనలో తెలియజేయడం జరిగినది. ఇది మంచి పరిణామమే. కానీమోడల్ ప్రైమరీపాఠశాలలో, 120మంది విద్యార్థులు ఉంటేనే, ప్రధానోపాధ్యాయుని పోస్టులు మం జూరు చేస్తామని ప్రాథమిక నిబంధనలో ఉంచడంసరికాదు. ప్రతి మోడల్ ప్రైమరీ పాఠశాలల్లో, ప్రధానోపాధ్యాయుని పోస్టులు మంజూరు చేయవలసిన అవసరం ఉన్నది. నాలుగవ రకమైన పాఠశాలైనటు వంటిఉన్నత పాఠశాలలో, 75మంది విద్యార్థులకు ప్రధానో పాధ్యాయుని పోస్టును వ్యాయామ ఉపాధ్యాయుని నియ మిస్తామని తెలపడం హర్ష ణీయమే. మోడల్ ప్రైమరీ పాఠశాలలో 120మంది విద్యార్థులకు ప్రధానోపాధ్యాయులు పోస్టులుఇచ్చి, అదే ఉన్నత పాఠశాలలో, 75 మంది విద్యార్థులకు ప్రధానోపాధ్యాయుని పోస్ట్ మంజూరు చేయడం సరికాదు.మనోవిజ్ఞానశాస్త్రం ప్రకారం, ప్రాథమిక పాఠశాలలో చదివే విద్యార్థులను క్రమశిక్షణలో ఉంచడం,ఉన్నత పాఠశాలలో చదివే విద్యార్థులకన్నా చాలా కష్టమైన పని. అలాంటిది మోడల్ ప్రైమరీ పాఠశాలలలో 120 మంది విద్యార్థులకు ప్రధానోపాధ్యాయుని పోస్ట్ ఇవ్వడం, అదే సమయంలో,ఉన్నత పాఠశాలలో మాత్రం, 75 మంది విద్యార్థులకు ప్రధానోపాధ్యాయుని పోస్టు ఇవ్వడం సమంజసం కాదు. కనుక తుది నిబంధనల లో ప్రతి మోడల్ ప్రైమరీ పాఠశాలకు ప్రధానోపాధ్యాయుని పోస్ట్ ఇవ్వడం ఆవశ్యకం. అలాగే,ప్రాథమిక నిబంధనలలో, హై స్కూల్ ప్లస్ పాఠశాలను రద్దుపరిచి ,ఇంటర్మీడియట్ కళాశాలలుగా మార్చారు. ఇది పంచాయతీరాజ్ ఉపాధ్యాయులకు నష్టం చేకూరుస్తుంది. పంచాయతీరాజ్ ఉపాధ్యాయులు 20సంవత్సరాలు పైబడి పనిచేస్తున్నప్పటికీ, కనీసం ఒక స్థాయి పైబడికూడా, ప్రమోషన్ పొందలేకపోతున్నారు. ఈ విధంగా ఇంటర్మీడియట్ కళాశాలగా మార్చడం వలన ,కొంతమంది కలిగే ప్రయోజనం లేకుండా పోతుంది, కనుక వాటిని హైస్కూల్ ప్లస్ పాఠశాలలుగా కొనసాగించి, పంచాయతీరాజ్ ఉపాధ్యాయులకు పదోన్నతులు ఇచ్చి, అందులో బోధన చేపించవలెను. అలాగే, ప్రాథమికోన్నత పాఠశాలలో తగు మోతాదుల్లో విద్యార్థులు ఉన్నట్లయితే, పాఠశాల సహాయకులను నియమించి, వాటిని కొనసాగించవలసిన అవసరం ఉన్నది. ఇది ప్రస్తుత పాలకులు117 జీవోను రద్దుపరచి అమలుపరిస్తే బాగుంటుంది. ఇక్కడ ప్రధానంగా ప్రభుత్వ పాఠశాలలు బలోపేతం కావాలి అంటే, ఈ విధంగా పాఠశాలలను తయారుచేసి ,ఉపాధ్యాయులకు బోధనకు మాత్రమే పరిమితం చేయాలి. అప్పుడే విద్యార్థులకు అభ్యసన ఆశించిన స్థాయిలోఉంటాయి. అదే సమయంలో,విద్యా సంవత్సరానికి ఆటంకం కలగకుండా,ఉపాధ్యాయులకుఆటంకం కలిగించకూడదు. ప్రభుత్వ కార్యక్రమాలు, ప్రభుత్వానికి కావలసిన విద్యార్థుల విద్యా సంబంధమైన సమాచారం బోధనేతర సిబ్బంది ద్వారా మాత్రమే సేకరించాలి. ఉపాధ్యాయులకు నిరంతరం బోధనేతర కార్యక్రమాలు ఇవ్వడం వలన, అంతిమంగా విద్యార్థులకు నష్టం చేకూరుతుంది. ఈ విషయం తెలిసినప్పటికీ, మండల విద్యాశాఖ అధికారులు, విద్యార్థులకు నష్టం జరుగుతుంది అనే అభిప్రాయం, ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లకపోవడం ఫలితంగానే, ప్రభుత్వ పాఠశాలలు చాలా బలహీనంగా తయారవుతున్నాయి. ప్రస్తుత పాలకులు, వీటి మీద దృష్టి పెట్టి, ఉపాధ్యాయులను బోధనకు పరిమితం చేసి, విద్యార్థులకు భవిష్యత్తులో పనికివచ్చే కరికులాన్ని పొందుపరిచి,చక్కని బోధనా విధానాలను అమలుపరిచి ,ఉపాధ్యాయులకు, విద్యార్థులకు కేవలం బోధనకు మాత్రమే స్వేచ్ఛను ఇచ్చి, బ్యూరోక్రసీ అనవసరంగా విద్య వ్యవస్థలో జోక్యం చేసుకోకుండా, స్వతంత్ర వ్యవస్థగా ఉంచగలిగితే, ప్రభుత్వ పాఠశాలలు బలోపేతం అవుతాయి. కొత్త పాలకులు ఆ విధంగా కృషి చేయాలి. ●

# వంద వసంతాల రైల్వే విద్యుద్దీకరణ

షేక్ అక్బర్ హుస్సేన్

భారతీయ రైల్వేలో విద్యుత్ రైలు మార్గాల శకం ప్రారంభమై వంద వసంతాలు. భారతదేశంలో బొంబాయి వీటి-కుర్లా టెర్మినస్ మధ్య 16రూట్ కి.మీలతో 1925 ఫిబ్రవరి 3న తొలి విద్యుత్ రైలు ప్రప్రథమంగా ప్రారంభమైంది. విద్యుదీకరణ ప్రస్థానానికి ఈ ఏడాది ఫిబ్ర వరి 3తో వందేళ్లు అవుతుంది. భారతీయ రైల్వేలో 66, 504 రూట్ కి.మీల మేర రైలు మార్గం ఉండగా ఇప్పటి వరకు 64,547కి.మీలను(97.06శాతం) విద్యుదీకరణ పూర్తి అయ్యింది. మిగిలిన రైలు మార్గాన్ని విద్యుదీకరించే పనులు వేగవంతంగా జరుగుతున్నాయి. మనం 21వ శతా బ్దంలో ముందుకు వెళ్తున్న ప్రస్తుత తరుణంలో భారతీయ రైల్వే సైతం 2030నాటికి నికర జీరో కార్బన్ ఉద్గారాల లక్ష్యంతో మెరుగైన వృద్ధి కోసం పర్యావరణ అనుకూల రవాణా నెట్‌వర్క్ వ్యవస్థను ఏర్పాటు చేయవలసిన అవ సరాన్ని గుర్తించి అనేక చర్యలకు శ్రీకారం చుట్టింది. తద్వారా పర్యావరణ కాలుష్యాన్ని తగ్గించడంతోపాటు ఇంధనం అదనపు




భారాన్ని తగ్గిస్తోంది. భారతీయ రైల్వేలోని 18రైల్వే జోన్‌లకు గాను,12 రైల్వే జోన్ లలో విద్యుదీకరణ వందశాతం పూర్తి కాగా,మిగిలిన జోన్‌లలో సైతం వంద శాతానికి అతిచేరు వలో ఉన్నాయి.

**100శాతం విద్యుదీకరణ పూర్తయిన రైల్వే జోన్‌లు :**సౌత్ ఈస్ట్ సెంట్రల్ రైల్వే-2,446కి.మీ,నార్థన్ రైల్వే-7,272కి.మీలు, ఈశాన్య రైల్వే-3,225కి.మీలు, పశ్చిమ మధ్య రైల్వే- 3,129కి.మీలు,నార్త్ సెంట్రల్ రైల్వే-3,286కి.మీలు, తూర్పు తీరరైల్వే-3,017కి.మీలు, సెంట్రల్ రైల్వే-4,002 కి.మీలు,ఈస్టన్ రైల్వే-2,817 కి.మీలు,కొంకణ్ రైల్వే-738 కి.మీలు, మెట్రో రైల్వే-50 కి.మీలు,ఆగ్నేయ రైల్వే-2,753 కి.మీలు,ఈస్ట్ సెంట్రల్ రైల్వే-4,222కి.మీలను వందశాతం విద్యుదీకరించారు. కాగా దక్షిణ మధ్య రైల్వేలో 6,225కి. మీలకుగాను 6,159 కి.మీలను (99శాతం)విద్యుదీకరించారు.

**దక్షిణ మధ్య రైల్వే జోన్‌లో :** అలాగే తెలుగు రాష్ట్రాలలోని దక్షిణ మధ్య రైల్వే జోన్ పరిధిలో మొత్తం 6,610రూట్ కి.మీలు ఉండగా,డిసెంబరు 15వరకు 6,181కిలోమీటర్లను విద్యుదీకరించారు. గుంతకల్లు డివిజన్‌లో 1,452కిలోమీటర్లకు గాను 1,431కి.మీలను(99శాతం) విద్యుదీకరణ పూర్తయ్యింది. సికింద్రాబాద్ డివిజన్‌లో 1,612కి.మీలకు గాను 1,546కి.మీలు(96శాతం),విజయవాడ డివిజన్‌లో 1,071గాను 1,024కి.మీలను(96శాతం), గుంటూరు డివిజన్‌లో706కి.మీలకుగాను 678కి.మీలను (96శాతం), హైదరాబాద్ డివిజన్‌లో 783కి.మీలకు గాను 690కి.మీలను (88శాతం),నాందేడ్‌డివిజన్‌లో 986కి.మీలకు గాను 812కి.మీలు(82శాతం)చొప్పున మొత్తం6,610కి.మి 6,181 కి.మీలలో విద్యుత్ రైలు మార్గం పూర్తి చేశారు. ●

# ప్రజావాక్కు



## విధుల పట్ల నిర్లక్ష్యం

రాష్ట్రంలో గ్రామస్థాయి నుంచి జిల్లా స్థాయి వరకు అధికారుల్లో విధుల పట్ల పూర్తిగా నిర్లక్ష్యం, బాధ్యతారాహిత్యం నిత్యం పత్రికావార్తల్లో చోటు చేసుకుంటున్నాయి. మరోవైపు అసలు కోర్టు ఆదేశాలను సైతం బేఖాతరు చేస్తున్నారు.ఈజాడ్యం అన్ని శాఖలకు విస్తరించింది. కొంతమంది అధికారులు ప్రభుత్వానికి చెడ్డపేరు తీసుకురావడానికి కావాలని తప్పుడు నిర్ణయాలు చేస్తున్న వైనాలు వెలుగు చూస్తున్నాయి. ప్రభుత్వం ఇటువంటి వారిని సస్పెన్షన్లతో సరిపెట్టక ఉద్యోగాలనుంచి డిస్మిస్ చేయాలి. ముఖ్యమంత్రి మంత్రులు ప్రజల ఆకాంక్షలను దృష్టిలో పెట్టుకుని పాలనా వ్యవహారాల్లో కఠినంగా ఉండాలి. లేకుంటే ప్రజా విశ్వాసం కోల్పోయే ప్రమాదం ఉంది.

-జి. రామకృష్ణ, ఏలూరుజిల్లా

## ప్రజలపై పన్నుల భారం

కొత్త ప్రభుత్వం ఆస్తి పన్నుపై కొత్త నిర్ణయం తీసుకుంది. గతంలో ఆరు నెలలకు యేడాదికి ఒకసారి చెల్లించే ఆస్తి పన్ను ఇకపై నెలనెలా కట్టాలని ప్రతిపాదించింది. కానీ ఇందులో కొన్ని ఇబ్బందులు ఎదురవుతాయి. వాటిని కూడాపరిగణనలోకి తీసుకోవాలి.పేద, మధ్యతరగతి ప్రజలపైఇదిఎంతో భారం పడుతుంది.చిన్నాచితకా ఆదాయం వారికి ప్రతీనెలా పన్ను వెసులుబాటు కాదు. అదీ కాక మళ్లీ ఈ పన్ను కట్టుటకు మీ సేవలను ఆశ్రయించాలి. దానికి కొంత రుసుము చెల్లించాలి. ప్రతినెలా బిల్లులు పంపడం,వసూలు చేయడం వల్ల సిబ్బందికి ఒత్తిడి ఎక్కువగా ఉంటుంది. ఆ బిల్లులు అందుకోవడం దాచుకోవడం ప్రజలకు ఇబ్బంది అవుతుంది. కావునా ప్రభుత్వం ఈ ప్రతిపాదనపై పునరాలోచించాలి.

-కె.నాగేంద్రకుమార్, హైదరాబాద్

## విద్యార్థులకు సదుపాయాలు కల్పించాలి

తెలంగాణ రాష్ట్రంలోని ఎస్సీ,ఎస్టీబిసి మైనారిటీ వికలాంగుల సంక్షేమశాఖ బాలికల గురుకులాల, సంక్షేమ హాస్టళ్లలో విద్యార్థులకు గురుకులాలలో, హాస్టల్లో తినడానికి నాణ్యమైన ప్లేట్లు, గ్లాసులు సరఫరా చేయాలి. ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులు మధ్యాహ్నం భోజనం చేయడానికిగాను ప్రభుత్వం ప్రతి విద్యార్థికి, టీచింగ్ స్టాఫ్ అందరికీ ప్లేట్‌లు, గ్లాసులు సరఫరా చేయాలి.

- రాపాక రవీందర్, జనగాం

## పెరుగుతున్న సైబర్ నేరగాళ్లు

చిన్న, పెద్ద అనే తేడా లేకుండా అందరూ ఫోన్లు ఉపయోగిస్తున్నారు. ఫోన్లు ఉపయోగిస్తున్న వారిని ఇటీవలకాలంలో స్పామ్ కాల్స్ తెగ విసిగిస్తున్నాయి. అలాగే స్పామ్‌కాల్స్, ఎస్ఎంఎస్‌లతోపాటు ఈ మధ్యకాలంలో సైబర్ నేరగాళ్ల మోసపూరిత కాల్స్ పెరుగుతున్నాయి.రకరకాలుగా బయపెట్టి టెలికం యూజర్లను దోచుకుంటున్నారు. ట్రాయ్ పేరుతో కాల్స్ చేస్తూ మీ నెంబర్‌ను బ్లాక్ చేస్తున్నామని బెదరించి 'ఈడి' పేరుతో అందినంత దోచుకుంటున్న సంఘటనలు ఎక్కువగా జరుగుతున్నాయి. ఇలాంటి కాల్స్‌ను నిరోధించడానికి ఉన్న అవకాశాలను టెలికం సంస్థలు అన్నీ కలిసి ట్రాయ్ ద్వారా వెంటనే చర్యలు తీసుకుంటే మునుముందు ఎంతో మంది అమాయకులు స్పామ్‌కాల్స్‌కు గురికాకుండా ఉంటారు.

-డి. వెంకటరెడ్డి, బెంగళూరు

## ఆర్థిక వ్యవస్థపై నిరుద్యోగ ప్రభావం

నిరుద్యోగం ప్రపంచ దేశాల ఆర్థిక వ్యవస్థలనే అతలాకుతలం చేస్తున్న సమస్య. ఆర్థికవ్యవస్థలు చిన్నాభిన్నమైన దేశాల ఉనికినే ప్రశ్నిస్తున్న సమస్య. జనాభా తక్కువగా ఉన్న ఒకనాటి కాలంలోప్రాథమిక విద్యవరకు చదువుకున్నవారికి కూడా జీతం తక్కువైనా వారిస్థాయికి తగ్గ ఉద్యోగం లభించేది. మహిళలు ఉద్యోగం చేయడం కోసం ముందుకు రాని రోజులవి. ఐదవ తరగతి చదివిన వాళ్లు కూడా వార్డు మెంబర్లుగా, పంచాయతీ బోర్డు ప్రెసిడెంట్లుగా, ఇంకాచిన్నా చితకాఉద్యోగాలు చేసేవారు. అక్షరం ముక్కరాని వాళ్లు కూడా ప్రశాంతంగా పల్లె ప్రాంతాల్లో ఏదో ఒక పనిచేసుకుంటూ బతికేవారు. నాడు ప్రజా సమస్యలే ఏజెండాగా పార్టీలతోపనిలేకుండా ప్రజలందరినీ, తమకుటుంబ సభ్యులుగా భావించే పాలకులుండేవారు. మారిన కాలానికనుగుణంగా విద్యకు ఉన్న ప్రాధాన్యతను అందరూ గుర్తించారు.

-జి. వేణుగోపాల్, హైదరాబాద్

## గ్రామాన్ని అభివృద్ధి చేయాలి


అనంతపురం జిల్లాలోని ఉరవకొండ అభివృద్ధికి నోచుకోవడం లేదు. ఇక్కడ అభివృద్ధి ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్నట్లు ఉన్నది. ఇక్కడ ఉన్న అరబిక్ హైస్కూల్ ప్రాంగణం పూర్తిగా అపరిశుభ్రంగా తయారైంది. ఈపరిసర ప్రాంతమంతా కుక్కలు, పందుల ఆవాస కేంద్రంగా మారింది.దశాబ్దం గడుసుతన్నా ఉరవకొండ అభివృద్ధిమాత్రం శూన్యం. ఈప్రాంత శాసనసభ్యుడు ఇక్కడ అభివృద్ధికి ప్రత్యేక ప్రణాళికలు రూపొందించాలి.

-సాగర్, ఉరవకొండ

# తిరుమల కొండ ప్రక్షాళన జరిగేనా?

రత్నకుమారి

అయ్య వచ్చిన అంతే అబ్బవచ్చినా అంతే అనిసామెత. ఇటీవల కలియుగ దైవం శ్రీ వెంకటేశ్వర స్వామి కొలువున్న తిరుమలక్షేత్రంలో జరుగుతున్న వ్యవహారాలు సామాన్య భక్త జనకోటికి సంతోషాన్ని కలిగించేలాలేవు.కొండ కచో తిరుమల క్షేత్ర పవిత్రత, ప్రతిష్ట మంటకలిసిపోయే విధంగా వ్యవహారాలు సాగడం దురదృష్టకరం. గత కొన్ని నెలలుగా శ్రీవారి క్షేత్రంలో జరగకూడని దుస్సంఘటనలు జరుగుతున్నాయి. ఎవరు ఊహించనివిధంగా హఠాత్తుగా జరిగే దుర్ఘటనలు కొన్ని. అంకిత భావంతో విధులు నిర్వర్తించవలసిన తిరుమల తిరుపతి దేవస్థానం ఉద్యోగులు తమ విధులపట్ల పూర్తిగా నిర్లక్ష్యభావంతో ఉదాసీన వైఖరితో ఉండటం వల్ల జరిగే దుర్ఘటనలు మరికొన్ని. భక్తుల ముసుగులో తిరుమల చేరిన ఆకతాయిలు చేసే చేష్టలవల్ల ఇంకొన్ని ఆచారాలు, ధారావాహికంగా వెలువడి తిరుమల ప్రతిష్టకు కళంకం తెచ్చి పెడుతున్నవి. హిందువులే కాదు హైందవేతరులు కూడా పవిత్రంగా భావించేది శ్రీనివాసుడి లడ్డూ ప్రసాదం. అటు వంటి లడ్డు ప్రసాదం తయారీకి జంతువుల కొవ్వు అవశేషా లతో కల్తీచేసిన నెయ్యిని ఉపయోగించారన్న వార్త వెలువడి అఖిలాండ కోటి భక్తజనావళిని భయాందోళనకు గురిచేసిం ది. అంతేకాదు లడ్డు ప్రసాదంలో కల్తీ నెయ్యి వ్యవహారం ఆంధ్రప్రదేశ్ రాజకీయాలలో సంచలనాన్ని కలిగించింది కూడా. చివరకు ఈ విషయంలో సుప్రీంకోర్టు జోక్యం చేసు కొని నిజనిర్ధారణకు ఒక ఉన్నత స్థాయి కమిటీని ఏర్పాటు చేసింది. మొన్నటికి మొన్న వైకుంఠ ఏకాదశి పర్వదినాన ఉత్తర ద్వారా దర్శనం టోకెన్ల కొరకు కౌంటర్ల వద్ద తొక్కిసలాట జరిగి ఆరుగురు భక్తులు తమ విలువైన ప్రాణాలను కోల్పోవాల్సి వచ్చింది. మరెందరో భక్తులు గాయపడ్డారు. ఈ తొక్కిసలాట పూర్తిగా తిరుమల తిరుపతి దేవస్థానం నిర్లక్ష్య వైఖరి కారణంగా జరిగిందనే ప్రచారం టీటీడీ బోర్డు ప్రతిష్టను దెబ్బతీసింది. ఇటీవలే ఏడుకొండల స్వామి దర్శ నానికి కుటుంబంతోపాటు వచ్చిన ఓ చిన్నారి వసతిభవనం రైలింగ్ పైనుంచి జారిపడి మృతి చెందిందనే వార్త కూడా కలవరాన్ని కలిగించింది. అలాగే శ్రీవారి పరకామణిలోనుంచి 100 గ్రాముల బంగారు బిస్కట్ను తస్కరిస్తూ దేవస్థానం తాత్కాలిక ఉద్యోగి సెక్యూరిటీకి దొరికిపోయాడు. ఇలా ఆ ఉద్యోగి దాదాపు 45లక్షలు విలువ చేసి వెండి బంగారు ఆభరణాలను ఇంతవరకు దొంగలించాడట. ఇటీవలే ఇతర రాష్ట్రాల భక్తులకు ప్రత్యేక దర్శనం నకిలీ టోకెన్లు అంటగట్టి ఇద్దరూ టీటీడీ ఉద్యోగులు దొరికిపోయారు. తాజాగా తమిళనాడు రాష్ట్రానికి చెందిన పర్యాటకుల గుంపు అలిపిరి తనిఖీలను దాటుకొని శ్రీవారి ఆలయం చెంతనఉన్న రామ్ బగీచా వసతిగృహం వెలుపల పలావును కోడిగుడ్డు కూరతో బహిరంగంగా భుజించడం సంచలనాన్ని కలిగించిం ది. ఈ దురాగతాన్ని చూసిన కొందరు భక్తులు పోలీసులకు ఫిర్యాదు చేయడంతో ఆ గుంపును అదుపులోకి తీసుకోవడం జరిగింది. ఇంకా భక్తుల ముసుగులో ఉన్న ఆకతాయిలు సోషల్ మీడియాలో వ్యూస్ కోసం నిబంధనలకు విరుద్ధంగా శ్రీవారి మాడవీధులలో రీల్స్ చేయడం విమర్శల దాడి



ప్రారంభమయ్యాక క్షమాపణలు చెప్పడం ఒక ప్రహసనంగా మారుతోంది. అయితే ఆంధ్రప్రదేశ్‌లో కూటమి ప్రభుత్వం ఏర్పాటు చేసిన తిరుమల తిరుపతి దేవస్థానం బోర్డ్ కాలంలోనే తిరుమల క్షేత్రంలో ఇటువంటి దుస్సంఘటనలు జరుగుతున్నావనడం సమంజసం కాదు.ఈ అపప్రదను పూర్తిగా కూటమి ప్రభుత్వం, టిటిడి బోర్డుకు ఆపాదించడం సహేతుకం కూడా కాదు. ఇలావిమర్శించడం సమంజసం కాదు. ఇటువంటి దుస్సంఘటనలు ఇతర పార్టీలు అధికారంలో ఉన్నప్పుడు, ప్రభుత్వ ముఖ్యనాయకుల అనుచరులే తిరుమల తిరుపతి పాలకమండలి సభ్యులుగా ఉన్నప్పుడు కూడా జరిగాయి. గత విషయాలు మచ్చుకు కొన్ని తిరుమలకు వచ్చే ఆర్టీసీ బస్సులలో ప్రయాణికులకు ఇచ్చే టికెట్ల వెనుక భాగంలో క్రైస్తవ మత ప్రచారం జరిగేలా టికెట్లను ముద్రించడం జరిగింది. ఏకంగా టీటీడీ వెబ్సైట్లోనే క్రీస్తు బోధనలు ఉన్నట్టు మీడియాలో ప్రచారం జరిగింది. తిరుమల వైభవాన్ని ఏడుకొండలకు కాకుండా రెండు కొండలకు మాత్రమే పరిమితం చేస్తారన్న ప్రచారం జరిగింది. అంతేకాకుండా గత కాలంలో అలిపిరి నడకదారి భక్తులపై మొదటిసారిగా చిరుతపులులు దాడి చేయడం జరిగింది. చిరుతలను ఎదుర్కోవడానికి నడకదారి భక్తులకు అప్పటి టీటీడీ బోర్డు కర్రలను ఇవ్వాలని వింతైన ప్రయత్నం చేసింది. ఏతావాత తేలేదేమిటంటే తిరుమల క్షేత్ర పవిత్రతను మంట కలిపే వ్యవహారాలు అప్పుడు ఇప్పుడు జరుగుతూనే ఉన్నాయి. శ్రీవారి భక్తుల మనోభావాలు గాయపడుతూనే ఉన్నాయి.అయితే ఇలా ఎంతకాలం? ఆంధ్రప్రదేశ్లో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి తిరుమలను ప్రక్షాళన చేయాలని కసరత్తు చేసిన బి.ఆర్ నాయుడుని తిరుమల తిరుపతి దేవస్థానం బోర్డు అధ్యక్షుడిగా ఎంపిక చేసినప్పుడు బి ఆర్ నాయుడు ఎంపిక సరైనదేనని మెజారిటీ ప్రజలు భావించారు. అయితే బిఆర్ నాయుడుశ్యామలరావు కృష్ణార్జునుల వ్యవహరించి పరస్పర సహాయ సహకారాలతో తిరుమల కొండను ప్రక్షాళన చేస్తారని, టీటీడీని గాడిలో పెడతారని ఆశించిన వారికి మాత్రం నిరాశే ఎదురైంది. గతం గతః. ఇకపోతే ప్రస్తుత టీడీపీ బోర్డు కానీ భవిష్యత్తులో ఏర్పాటు కాబోయే తిరుమల తిరుపతి దేవస్థానం పాలకమండలి కానీ శ్రీవారి క్షేత్రంలో ఉద్దేశ పూర్వకంగా జరిగే అవకతవకలను పసిగట్టి గట్టిగా అరికట్టే ప్రయత్నంచేయాలి. దీనికి ముందు తిరుమల తిరుపతి పాలకమండలి కానీ టీటీడీ ఉన్నతాధికారుల మధ్య సమన్వయం పెంపొందించుకొని కలియుగదైవం వెంకట చలపతి దేవాలయ ప్రతిష్టను పెంపొందించడానికి ఉమ్మడిగా కృషి చేయాలి.అలిపిరి నుంచి చట్టవ్యతిరేకమైన వస్తువులు కానీ, తిరుమలలో భుజించకూడని ఆహార పదార్థాలు కూడా కానీకొండపైకి రాకుండా సమర్థవంతంగా అడ్డుకోవాలి. టీటీడీ ఉద్యోగ వ్యవస్థలో క్రమశిక్షణను పెంపొందించి అంకితభావంతో తమ విధులను నిర్వర్తించేలా పర్యవేక్షణ చేయాలి. వారికి భక్తుల పట్ల మానవత దృక్పథంతో వ్యవహరించేలా శిక్షణను ఇవ్వాలి. విధుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించే వారిపట్ల కఠినంగా వ్యవహరించాలి. దేవ దేవుడికి జరగాల్సిన అభిషేకాలుకానీ, సేవలనుకానీ, ఉత్సవాలను కానీ ఆగమ శాస్త్రానుసారం క్రమబద్ధంగా జరిగేలా చర్యలు తీసుకోవాలి. శ్రీవారి ఆస్తులను అక్రమంగా తిని బలిసిన వారి ఆట కట్టించాలి. శ్రీవారికి దేశం నలుమూలలా ఉన్న ఆస్తులు అన్యాక్రాంతం కాకుండా సమర్థంగా న్యాయపరమైన చర్యలు తీసుకోవాలి. దేవదేవుడి దర్శనానికి వచ్చే సామాన్యుడికి తగినవసతి కల్పించాలి.ఆకలిని తీర్చడానికి తిరుమల అంతట అన్నప్రసాద కేంద్రాలను విరివిరిగా ఏర్పాటు చేయాలి. టీటీడీబోర్డు సమస్తం విఐపి సేవలకే అంకితం కాకుండా సామాన్యుడి ఇక్కట్లను పరిగణలోకి తీసుకోవాలి. ●

మన వి | ఎడిట్ పేజీకి..

ఆర్థిక, సామాజిక, రాజకీయ విశ్లేషణాత్మక రచనలు పంపగోరు రచయితలు మాకు పంపే వ్యాసాలు ఇతర పత్రికలకు కూడా పంపడం సరైన విధానం కాదు. సహకరిస్తారని ఆశిస్తాం. -ఎడిటర్

(e-mail: editpage@vaartha.com)

# అమెరికా సుంకాలపై చైనా ఆగ్రహం

## డబ్ల్యుటిఒలో సవాల్ చేస్తామని హెచ్చరిక



**బీజింగ్, ఫిబ్రవరి 2:** చైనాపై సుంకాలు విధించాలన్న అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ నిర్ణయంపై చైనా వాణిజ్య మంత్రిత్వ శాఖ మండి పడింది. ప్రపంచ వాణిజ్య సంస్థ (డబ్ల్యుటిఒ)లో వాషింగ్టన్ నిర్ణయాన్ని సవాల్ చేస్తామని ఆ శాఖ ఆదివారం ప్రకటించింది. కెనడా, మెక్సికోపై 25 శాతం, చైనాపై 10 శాతం సుంకాలు విధిస్తూ ట్రంప్ శనివాయం నిర్ణయం తీసుకున్న విషయం తెలిసిందే. ఈ సుంకాలు మంగళవారం నుంచి అమలులోకి రానున్నాయి. దీనిపై చైనా స్పందిస్తూ అమెరికా నిర్ణయాన్ని వ్యతిరేకిస్తున్నామని పేర్కొంది. దేశ ప్రయోజనాలు, హక్కులను కాపాడుకోవడానికి అవసరమైన చర్యలు తీసుకుంటామని పేర్కొంది. 'అమెరికా తప్పుడు పద్ధతులు అనుసరిస్తోంది. దీనిపై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నాం. ఈ నిర్ణయాన్ని వ్యతిరేకిస్తున్నాం. ఈ చర్యలతో అమెరికా సమస్యలు తీరకపోగా.. సాధారణ ఆర్థిక వ్యవస్థ, వాణిజ్య సహకారాలు దెబ్బతింటాయి. ఈ విషయాన్ని సహేతుక దృష్టితో వాషింగ్టన్ చూడాలి. ఇతర దేశాలను సుంకాలతో ప్రతిసారి బెదరించకుండా.. తన దేశంలో ఫెంటనిల్ వంటి సమస్యలను సొంతంగా పరిష్కరించుకోవాలి. తప్పుడు పద్ధతులను సరిచేసుకోవాలని అమెరికాను కోరుతున్నాం' అని చైనా వాణిజ్య మంత్రిత్వ శాఖ ఓ ప్రకటనలో కోరింది.

అమెరికా ఎన్నికల్లో డొనాల్డ్ ట్రంప్ ప్రధాన ప్రచారాస్త్రాల్లో ఫెంటనిల్ అంశం ఒకటి. ఈ డ్రగ్‌ను తమ దేశంలోకి డంప్ చేస్తోందన్న ఒక్క కారణంతోనే చైనాపై 25 శాతం అదనపు టారీఫ్‌ను విధిస్తానని నాడే ఆయన హెచ్చరించారు. కేంద్ర నాడీ వ్యవస్థపై పనిచేసే ఈ నొప్పి నివారిణి.. హెరాయిన్ కంటే 50 రెట్లు శక్తిమంతమైనదని నిపుణులు చెబుతున్నారు. రెండు మిల్లీ గ్రాముల డోసు కూడా ప్రాణాంతకమని నిపుణులు హెచ్చరిస్తున్నారు. దీనికి బానిసలుగా మారిన వారు తప్పుడు చీటీలతో ఔషధ దుకాణాల్లో కొనుగోలు చేస్తున్నట్లు గుర్తించారు. దీనిని ఇతర మాదక ద్రవ్యాలతో కలిపి కూడా వాడుతున్నట్లు తెలుస్తోంది.

2022 సంవత్సరంలో ఫెంటనిల్ అధిక డోస్ కారణంగా 1,07,941 మంది ప్రాణాలు కోల్పోయినట్లు అమెరికా సిడిసి పేర్కొంది. అంటే సగటున రోజుకు 295 మంది దీని కారణంగా చనిపోతున్నారు. 2023లో ఈ సంఖ్య 1,10,640 ఉండొచ్చని అంచనా వేస్తోంది. 2019లో కొందరు అమెరికా అధికారులు ఈ డ్రగ్‌ను సామూహిక విధ్వంసక ఆయుధంగా వర్గీకరించాలని కోరినట్లు న్యూయార్క్ పోస్టు కొన్ని నెలల కిందట ప్రచురించిన కథనంలో పేర్కొంది.



# ఢిల్లీలో త్వరలో కొత్త వసంతం

## మార్చి 8న తలా రూ. 2,500 మహిళల ఖాతాల్లో :ప్రధాని మోడీ హామీ

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 2:** ఢిల్లీలో త్వరలో కొత్త వసంతం రాబోతున్నదని ప్రధాని నరేంద్రమోడీ అన్నారు. ఈసారి ఢిల్లీలో బిజెపిదే అధికారమని ఆయన ధీమా వ్యక్తం చేశారు. ఈ నెల 8న బిజెపి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తుందని, మార్చి 8న అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మహిళల ఖాతాల్లో రూ. 2,500 చొప్పున పడతాయని హామీ ఇచ్చిరు. ఆర్కేపురం ఎన్నికల ప్రచార సభలో పాల్గొన్న ప్రధాని మోడీ ఆప్ ప్రభుత్వం అసత్యాలు ప్రచారం చేస్తోందని విమర్శించారు.

తాము అధికారంలోకి వచ్చిన తర్వాత ఢిల్లీలో ఏ ఒక్క గుడిసెను తొలగించబోని, సంక్షేమ పథకాలను రద్దు చేయబోమని, అన్ని సంక్షేమ పథకాలను కొనసాగిస్తామని ప్రధాని స్పష్టం చేశారు. ఆరోగ్య రంగంలోనూ 'ఆపద' ప్రభుత్వం అవినీతికి పాల్పడిందని, ప్రజలను దోచుకున్న వారు తిరిగి ఇచ్చేయాల్సి ఉంటుందని హెచ్చరించారు. స్వాతంత్ర్యం వచిచన తర్వాత నెహ్రూ హయాంలో రూ. 12 లక్షల ఆదాయం ఉంటే నాల్గో వంతు వేతనాన్ని ప్రభుత్వం ట్యాక్స్ రూపంలో వెనక్కి తీసుకునేదని, ఇందిర హయాంలో అయితే రూ. 12 లక్షల ఆదాయంపై దాదాపు రూ. 10 లక్షల ట్యాక్స్ రూపంలో పోయేవని ఆయన గుర్తు చేశారు.

పది పన్నెండేళ్లకు ముందు కాంగ్రెస్ ప్రభు త్వంలో రూ. 12లక్షలు సంపాదిస్తే రూ. 2.60 లక్షలు ట్యాక్స్ రూపంలో ఇవ్వాల్సి వచ్చేదని, బిజెపి తాజా బడ్జెట్ తర్వాత యేడాదికి రూ. 12 లక్షల సంపాదించే వారు కూడా ఒక్క రూపాయి పన్నుకట్టాల్సిన అవసరంలేదనిప్రధాని చెప్పారు. సోమవారం వసంత పంచమి వస్తోందని, ఆ తర్వాత వాతావరణంలో మార్పు ప్రారంభమవుతుందన్నారు. ఈ నెల 5న ఢిల్లీలో అభివృద్ధికి సంబంధించిన కొత్తవసంతం రానుందని చెప్పారు. ఢిల్లీలో ఓటింగ్‌కు ముందే చీపురు పుల్లలు ఒక్కొక్కటి ఊడిపోతున్నాయని, ఆప్ నాయకులు ఆ పార్టీని వదిలి వెళ్తున్నారని అన్నారు.



## పెళ్లి వేడుకలో వరుడి డ్యాన్స్.. పెళ్లినే రద్దుచేసిన వధువు తండ్రి

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 2:** పెళ్లిసంబరాల్లో నృత్యాలు, బంధువులుస్నేహితులతో సరదాలు సహజమే. ఇదే విషయంలో ఒక వరుడికి ఊహించని విదంగా షాక్ తగిలింది. పెళ్లి సంబరాల్లో సరదాగా చేసిన నృత్యం ఏకంగా వివాహం రద్దుకు కారణమైంది. ఢిల్లీలో ఈ వ్యవహారం వెలుగులోకి వచ్చింది. ఒక వరుడు తన పెళ్లి ఊరేగింపుతో ఢిల్లీలోని వివాహ వేదిక వద్దకు చేరుకున్నాడు. ఆ సమయంలో ఆతడిస్నేహితులు డ్యాన్స్ చేద్దామంటూ పిలిచారు. ఈ క్రమంలోనే ఛోలీకేపీఛే క్యాహై అనే బాలివుడ్‌పాటకు కాలుకదిపాడు. కానీ ఈ డ్యాన్సే ఆతడిపాలిట ఆశనిపాతమైంది. వరుడి నృత్యం అనుచితంగా ఉందంటూ ఆతడి కాబోయే మామ వెంటనే వేడుకలను నిలిపివేసాడు. పెళ్లిరద్దు చేస్తున్నట్లుప్రకటించాడు. వరుడు తన తీరుతో కుటుంబ విలువలను అవమానించాడని చెప్పినట్లు ప్రత్యక్ష సాక్షులు తెలిపారు. ఇదంతా సరదాకోసమే చేశామంటూ ఆతడు వివరణ ఇచ్చేందుకు యత్నించినప్పటికీ ఫలితం లేకపోయింది. ఈ పరిణామంతో వధువుసైతం కంట తడిపెట్టుకుంది. ఇపుడు ఈ డ్యాన్స్ వ్యవహారం మొత్తం వైరల్ అవుతోంది. వధువు తండ్రి సరైన నిర్ణయమే తీసుకున్నారని కొందరు వత్తాసు పలికితే అటువంటి పాటలుంటే నేనుకూడా డాన్స్ చేసేవాడినంటూ మరికొందరు పోస్టులు పెట్టారు.

## కాలువలోకి దూసుకు పోయిన పెళ్లి జీపు

# తొమ్మిది మంది మృతి, మరికొందరు గల్లంతు

**చండీగఢ్, ఫిబ్రవరి 2:** రాష్ట్రంలోని ఫతేహాబాద్ జిల్లాలో విషాదం చోటుచేసుకుంది. పెండ్లి వేడుక ముగించుకుని తిరిగి వస్తుండగా ఓ జీపు అదుపు తప్పి కాలువలోకి దూసుకుపోయింది. దీనితో 9 మంది మరణించారు. మరో ముగ్గురు గల్లంతయ్యారు. 14 మందితోకూడిన బృందం పంజాబ్‌లోని ఫజిల్కాలో జరిగిన వివాహానికి హాజరై క్రూజర్‌లో తమ స్వస్థలాలకు తిరుగు పయనం అయ్యారు. ఈ క్రమంలో ఫతేహాబాద్‌లోని భాఖాడా కాలువ దాటుతుండగా అదుపు తప్పిన జీపు బ్రిడ్జిపైనుంచి నీళ్లలో పడిపోయింది. దీనితో తొమ్మిది మందిచనిపోయారు. మరో ముగ్గురు గల్లంతుకాగా ఇద్దరు బతికే ఉన్నారని జిల్లా సబ్‌కలెక్టర్ జగదీస్ చంద్ర చెప్పారు. గల్లంతైన వారికోసం ఎన్డీఆర్ఎఫ్ ఎస్డీఆర్ఎఫ్ సిబ్బందిముమ్మరంగా గలింపు కొనసాగిస్తున్నారు. మృతుల్లో ఏడాదిన్నర చిన్నారితో పాటుపదేళ్ల బాలిక, ఒక మహిళ కూడా ఉన్నారు. కాలువలోనీటిప్రవాహం తకునకవైతే గాలింపు సులభమవుతుందని దీనికోసం నీటిపారుదలశాఖ అధికారులను సంప్రదించనున్నట్లు తెలిపారు.



## అదుపు తప్పి లోయలో పడిపోయిన బస్సు

# ఏడుగురు మృతి, 15 మందికి గాయాలు



**డాంగ్,(గుజరాత్), ఫిబ్రవరి 2:** రాష్ట్రంలోని డాంగ్ జిల్లాలోని సపుతర హిల్‌స్టేషన్‌పరిధిలోజరిగిన ఘోరరోడ్డుప్రమాదంలో ప్రైవేటు బస్సు అదుపు తప్పి లోయలోకిపడిపోయింది. ఈ ప్రమాదంలో ఏడుగురుప్రాణాలు కోల్పోగా 15 మందికి తీవ్ర గాయాలయ్యాయి. ఆదివారం తెల్వాఆరుజామున 5.30 గంటలకు బస్సు అదుపు తప్పి 200 అడుగులలోయలోకి దూసుకుపోయింది. బ్రేకులు ఫెయిల్ కావడంవల్లనే బస్సు అదుపు తప్పి లోయలో పడిందనిపోలీసులు తెలిపారు. ప్రమాదంలో డ్రైవర్‌సహా ఏడుగురు చనిపోయారు. సమాచారం అందుకున్న పోలీసులు హుటాహుటిన ఘటనాస్థలానికి చేరుకుని క్షతగాత్రులను సమీపంలోని ఆసుపత్రికి తరలించారు యాత్రీకులు మహారాష్ట్రలోని త్రయంబకేశ్వర్‌నుంచి గుజరాత్‌లోని ద్వారకకు వస్తుండగా ఈ ప్రమాదంజరిగినట్లు పోలీసులు తెలిపారు. బాధితులంతా మధ్యప్రదేశ్‌లోని గుణ, శివపురి, అశోక్‌నగర్‌జిల్లాలకు చెందినవారని డాంగ్‌జిల్లా కలెక్టర్ మహేశ్‌పటేల్ తెలిపారు. వారంతా 2025 డిసెంబరు 23న మనదేశంలోని వివిధ రాష్ట్రాల్లోగల పుణ్యక్షేత్రాలను దర్శించుకునేందుకు నాలుగు వేర్వేరు బస్సుల్లో బయలుదేరారని చెప్పారు. వాటిలో ఒక బస్సు అదుపుతప్పి లోయలోపడిపోయింది. బ్రేక్‌ఫెయిల్యూర్‌వల్లనే డ్రైవర్ వాహనంపై నియంత్రణ కోల్పోయినట్లు ప్రాథమిక విచారణలో తేలింది.

# ఇజ్రాయెల్ ఆర్మీ చీఫ్ ఆఫ్ స్టాఫ్‌గా ఇయల్ జమీర్

**టెల్‌అవీవ్, ఫిబ్రవరి 2:** ఇజ్రాయెల్ సైన్యాధిపతిగా మాజీ మేజర్ జనరల్ ఇయల్ జమీర్ నియమితులయ్యారు. ఈ మేరకు దేశ అధ్యక్ష కార్యాలయం ఓ ప్రకటనలో పేర్కొంది. 'ఇజ్రాయెల్ ఆర్మీ తదుపరి చీఫ్ ఆఫ్ స్టాఫ్‌గా మాజీ మేజర్ జనరల్ ఇయల్ జమీర్ నియమితులయ్యారు. ప్రధాని బెంజమిన్ నెతన్యాహు, రక్షణ మంత్రి కాట్జ్‌లు సంయుక్తంగా ఆయనను ఎంపిక చేశారు' అని ప్రధాని కార్యాలయం ఓ ప్రకటనలో పేర్కొంది. 2023 అక్టోబరు 7న హమాస్ జరిపిన దాడుల్లో టెల్‌అవీవ్ పౌరులు 1,200 మంది ప్రాణాలు కోల్పోయిన సంగతి తెలిసిందే. మిలిటెంట్ సంస్థ దాడిని నిరోధించడంలో భద్రతా వైఫల్యానికి బాధ్యత వహిస్తూ.. ఇజ్రాయెల్ సైన్యాధిపతి (చీఫ్ ఆఫ్ స్టాఫ్) లెఫ్టినెంట్ జనరల్ హెర్జీ హాలేవీ ఇటీవల తన పదవికి రాజీనామా చేశారు. మార్చి 6న తాను బాధ్యతల నుంచి వైదొలుగుతున్నట్లు ఆయన ఓ ప్రకటనలో పేర్కొన్నారు. ఈ క్రమంలోనే ఇజ్రాయెల్ తన కొత్త సైన్యాధిపతిని ప్రకటించింది. ఈ సందర్భంగా హాలేవీ నూతన సైన్యాధిపతి ఇయల్‌కు అభినందనలు తెలిపారు.



**ఎవరీ ఇయల్ జమీర్..** ఇజ్రాయెల్ సైన్యంలో 28 యేళ్లు పనిచేసిన అనుభవం జీమర్‌కు ఉంది. 2018 నుంచి 2021 వరకు మిలిటరీ డిప్యూటీ చీఫ్ ఆఫ్ స్టాఫ్‌గా ఆయన బాధ్యతలు నిర్వర్తించారు. దక్షిన కమాండర్లకు సైతం ఆయన నాయకత్వం వహించారు. ఈ విభాగం గాజా సరిహద్దు సహా సైనిక కార్యకలాపాలు, రక్షణకు బాధ్యతలను పర్యవేక్షిస్తోంది. జమీర్ గతంలో నతన్యాహుకు సైనిక కార్యదర్శిగానూ విధులు నిర్వర్తించారు.

# రోహిత్ చోప్రాపై ట్రంప్ సర్కారు వేటు

## బైడెన్ హయాంలో వినియోగదారుల రక్షణ బ్యూరో డైరెక్టర్



**పామ్ బీచ్, ఫిబ్రవరి 2:** వినియోగదారుల ఆర్థిక రక్షణ బ్యూరో డైరెక్టర్‌గా బైడెన్ హయాంలో నియమితుడైన భారత సంతతి అధికారి రోహిత్ చోప్రాపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ వేటు వేశారు. క్రెడిట్ రిపోర్టుల నుంచి వైద్య రుణాలను తొలగించడం వంటి సంస్కరణలను డెమోక్రటిక్ ప్రభుత్వంలో చోప్రా హయాంలో తీసుకొచ్చారు. ఇంతకాలం తమ ఆలోచనలు, అనుభవాలు పంచుకున్న వారందరికీ రోహిత్ చోప్రా తన సామాజిక మాధ్యమ పోస్టులో ధన్యవాదాలు తెలిపారు. ట్రంప్ తొలిసారి అధ్యక్షుడైనప్పుడు చోప్రాను ఫెడరల్ ట్రేడ్ కమిషన్ డెమోక్రటిక్ సభ్యుడిగా ఎంచుకున్నారు. తాజాగా ట్రంప్ విధానాలకు అనుగుణంగా అనుగుణంగా పని చేసేందుకూ చోప్రా నేతృత్వంలోని బ్యూరో సిద్ధమైనా.. అంతలోనే ఆయనను తొలగిస్తున్నట్లు ఇ మెయిల్ అందింది.

# బాబా రామ్‌దేవ్‌పై అరెస్టు వారంటు



**పాలక్కడ్(కేరళ), ఫిబ్రవరి 2:** యోగా గురువు బాబా రామ్‌దేవ్‌పై కేరళకోర్టు నాన్‌బెయిలబుల్ అరెస్టు వారంట్ జారీచేసింది. బాబా రాందేవ్ సహచరుడు, పతంజలి ఆయుర్వేద సంస్థ ఎండి ఆచార్య బాలకృష్ణపైనా వారంట్ జారీచేసింది. పతంజలి ఆయుర్వేద ఉత్పత్తులకు సంబంధించిన ప్రకటనలు ప్రజలను తప్పుదోవ పట్టించేలా ఉన్నాయని, అవాస్తవాలనుప్రచారం చేసారన్న ఆరోపణలువచ్చాయి. ఇందుకు సంబంధించి కేరళ డ్రగ్ ఇన్‌స్పెక్టర్ వారిద్దరిపైనా కేసునమోదుచేసారు. ఈ కేసు విచారణలో భాగంగా పాలక్కడ్‌కోర్టు బాబా రాందేవ్‌కు ఆచార్య బాలకృష్ణకు గతంలో నోటీసులు పంపించింది. ఈనెల ఒకటవ తేదీ విచారణకు స్వయంగా హాజరుకవాలని ఆదేశించింది. అయితే శనివారం జరిగిన విచారణకు ఇద్దరూ హాజరుకాకపోవడంతో వారిపై నాన్ బెయిలబుల్ వారంట్ జారీచేసింది. ఈకేసును ఈనెల 15న విచారిస్తామని చెవుతూ వాయిదావేసింది. కాగా పతంజలి అనుబంధ సంస్థ దివ్య ఫార్మసీకి చెందిన పది ఉత్పత్తులపై ప్రభుత్వంగతంలోనే వేటువేసింది. ఆ ఉత్పత్తులకు సంబంధించి ప్రసారమాధ్యమాల్లో విడుదలచేసిన ప్రకటనలు ప్రజలను తప్పుదోవ పట్టించేలా ఉన్నాయని పేర్కొంటూ వాటి తయారీ లైసెన్స్‌ను రద్దు చేసింది.

# మహాకుంభమేళాలో రిలయెన్స్ 'తీర్థయాత్రిసేవ'!

**ప్రయాగ్‌రాజ్, ఫిబ్రవరి 2:** మహా కుంభమేళాలో కార్పొరేట్ దిగ్గజం రిలయన్స్ యాత్రికుల కోసం పలు సేవాకార్యక్రమాలు చేపట్టింది. త్రివేణి సంగగమ ఉన్న ప్రయాగ్‌రాజ్‌లో ఆ సంస్థ వాలంటీర్లు పలు కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. రిలయన్స్ 'వి కేర్' ఫిలాసఫీ కింద వీటిని మొదలుపెట్టింది. తీర్థయాత్రికులకు సేవ చేస్తే భగవంతుడి ఆశీర్వాదం లభిస్తుందని చెబుతారు. ఆధ్యాత్మిక యాత్రకు వచ్చే యానరతికులకు మా సేవలు ఉంటాయి. మహా కుంభమేళా జీవితకాల అవకాశం. అక్కడకు వచ్చే లక్షల మంది భక్తుల ఆరోగ్యం, సంక్షేమం, రక్షణకు సహాయపడే అవకాశం లభించింది అని రిలయన్స్ డైరెక్టర్ అనంత్ అంబానీ పేర్కొన్నారు. ప్రస్తుతం ఈ కార్పొరేట్ దిగ్గజం కుంభమేళాలో అన్నసేవ పేరిట భక్తులకు ఆహారం అందిస్తోంది.



దీంతోపాటు వైద్యసేవల కింద ఒపిడి, డెంటల్ సర్వీసులు అందుబాటులోకి తెచ్చింది. మహిళలకు అవసరమైన చికిత్సలను సిద్ధంగా ఉంచింది. ప్రయాగ్‌రాజ్ నుంచి సంగమ్ ప్రదేశానికి భక్తులు ప్రయాణించడానికి వీలుగా వాహనాలను నడుపుతోంది.

# భర్తతో కిడ్నీ అమ్మించి ప్రియుడితో పరార్!

**కోల్‌కత్తా, ఫిబ్రవరి 2:** మాయమాటలు చెప్పి ఒక మహిళ తన భర్తతో కిడ్నీని అమ్మించి ఆ డబ్బుతో తన ప్రియుడితో చెక్కేసింది. ఈ ఘటన బెంగాల్‌లోని హౌరా జిల్లాలో చోటుచేసుకుంది. ఒక మహిళ తమ కుమార్తె చదువు వివాహానికి కావాల్సిన డబ్బుకోసం కిడ్నీ అమ్మాలని తన భర్తకు సూచించింది. అలాచేస్తే తమ కుటుంబానికి ఉన్న ఇబ్బందులు తొలగిపోతాయని నమ్మించింది. భార్య పట్టుబట్టడంతో చేసేదేమీ లేక భర్త తన కిడ్నీని రూ.10 లక్షలకు విక్రయించాడు. దీనితో తమ ఆర్థికపరిస్థితి మెరుగు పడుతుందని ఆశించాడు. ఆతడి భార్య మాత్రం ఈ సొమ్ము మొత్తం రూ.10 లక్షలు తీసుకుని తనకు ఫేస్‌బుక్‌లో పరిచమం అయిన రవిదాస్ అనే వ్యక్తితో పరారయింది. విషయం తెలుసుకున్న బాధితుడు పోలీసులకు ఫిర్యాదు చేసాడు. వారి సాయంతో వీరిద్దరూ ఉన్న ప్రాంతానికి వెళితే ఆమె తన భర్తతో మాట్లాడటానికి నిరాకరించింది. విడాకులిస్తానని హెచ్చరించింది. తనభార్య మాటలు నమ్మి మోసపోయానని ఎలాగైనా తనకు తన పిల్లలకు న్యాయం చేయాలని బాధిత భర్త ఇపుడు పోలీసులకు మొరపెట్టుకున్నాడు.

# మరదలి హత్య కిరాయి కోసం రూ.40 వేల రుణం



**లక్నో, ఫిబ్రవరి 2:** తనతో వివాహేతర సంబంధం కొనసాగించిన మరదలు అడ్డుతొలగించుకునేందుకు బావ ఆమెను హత్యచేయాలని కుట్రలుచేసి అందుకోసం ఏకంగా 40 వేలరూపాయలు బ్యాంకురుణం తీసుకున్నాడు. కిల్లర్స్ కోసం ఈ సొమ్మును పోగుచేసుకుని మరదలిహత్యకోసం ఆసుపత్రి ఉద్యోగి శుభమ్ సాయం కోరాడు. తర్వాత మరో సహచరుడు దీపక్ వీరికి తోడయ్యాడు. రూ.30వేలిస్తే ఆమెను చంపేస్తామన్నారు. దీనితో ఆశిష్ 40 వేల రుణం తీసుకని అడ్వాన్స్‌గా వారికి పదివేలు చెల్లించాడు. మరదలి హత్య తర్వాత మిగతా రూ.20వేలు ఇస్తానని చెప్పాడు. గతనెల 21న ఆశిష్, శుభమ్, దీపక్‌లు కలిసి ఆ మహిళను స్కూటర్‌పై మీరట్‌లోని నానుకాలువవద్దకు తీసుకెళ్లారు. అక్కడ ఆమెపై వారు సామూహిక అత్యాచారానికి పాల్పడ్డారు. ఆ తర్వాతచున్నీతో గొంతునొక్కి మహిళను హత్యచేసి పెట్రోలుపోసి తగులబెట్టారు. మరోవైపు మహిళ మిస్సింగ్‌పై ఆమె కుటుంబం పోలీసులకు ఫిర్యాదుచేసింది. దర్యాప్తులో ఆమె చివరిసారి ఆశిష్, శుభం, దీపక్‌తో కలిసికనిపించినట్లు చెపుతున్నారు. దీనితో ఆశిష్‌ను అదుపులోకి తీసుకుని ప్రశ్నించారు. నేరం ఒప్పుకోవడంతో పోలీసులు ఆతడిని అరెస్టుచేసారు. మహిళ మృతదేహాన్ని కాల్చిన ప్రదేశంనుంచి ఆధారాలు సేకరించారు. పరారీలో ఉన్న శుభం, దీపక్‌కోసం గాలింపు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

# పెళ్లికాకుండానే గర్భం..కళాశాలలో ప్రసవం

## చెత్తకుండీలో పారేసిన 20 యేళ్ల విద్యార్థిని



**తంజావూర్, ఫిబ్రవరి 2:** పెళ్లికాకుండానే ఒక కళాశాల విద్యార్థిని గర్భం దాల్చింది. నెలలు నిండే వరకూ విషయం ఎవరికీ తెలియకుండా జాగ్రత్త తీసుకుని చివరికి గత వారంలో పురిటినొప్పులు రావడంతో కాలేజి టాయిలెట్‌లోకి వెళ్లి ఆడ శిశువుకు జన్మనిచ్చింది. తర్వాత ఆ బిడ్డను చెత్త కుండీలో పడేసి వచ్చి క్లాస్‌రూమ్‌లో కూర్చుంది. తమిళనాడులోని తంజావూరు జిల్లా కుంబకోణంలో ఈసంఘటన జరిగింది. స్థానికంగా ఒక మహిళా కాలేజిలో చదువుతున్న 20 ఏళ్ల విద్యార్థిని వివాహం కాకుండానే గర్భం దాల్చింది. బయటికి పొక్కకూడదన్న భయంతో ఎవరికీ తెలియకుండా జాగ్రత్తలు తీసుకుని టాయ్‌లెట్‌లో బిడ్డను కని చెత్తకుండీలో పడేసింది. యూట్యూబ్‌లో చూసి తన బొడ్డు తాడును కత్తిరించుకుంది. అనంతరం శిశువును తీసుకెళ్లి కాలేజి ఆవరణలోని చెత్తకుండీలో పడేసింది. కానీ తీవ్ర రక్తస్రావం కావడంతో కళ్లు తిరిగిపడిపోయింది. గమనించిన కాలేజి అధ్యాపకులు సిబ్బంది ఆమెను హుటాహుటిన ఆసుపత్రికి తరలించారు. పరిశీలించిన వైద్యులు ఆమెకు ప్రసవం జరిగిందని చెప్పడంతో షాక్ అయ్యారు. వైద్యులు పోలీసులకు కూడా సమాచారం ఇచ్చారు. శిశువును ఏంచేసావని వైద్యులు నిలదీయడంతో చెత్తకుండీలో వేసినట్లు చెప్పింది. కళాశాల సిబ్బందిని అప్రమత్తం చేసి చెత్త కుండీలో ఉన్న శిశువును తీసుకుని ఆసుపత్రికి వెళ్లారు. అక్కడ తల్లీబిడ్డ ఇద్దరికీ వైద్యులు ట్రీట్‌మెంట్ చేసారు. ఇద్దరూ క్షేమంగా ఉన్నారని చెప్పారు. ఈ అమానవీయ ఘటనపై నాచ్చియార్‌కోయిల్‌స్టేషన్ మహిళా పోలీసులు దర్యాప్తు చేపట్టారు. ఆమె తన సమీప బంధువుతో ప్రేమలో పడిందని ఫలితంగానే గర్భం దాల్చిందని పోలీసులు తెలిపారు. సమాజానికి భయపడి ఎవరికీ తెలియకుండా ఇద్దరూ జాగ్రత్త పడ్డారని పోలీసులు తెలిపారు. ఆ యువకుడు కూడా మేజరేనని ఆతడు విద్యార్థినితో తనకున్న సంబంధం నిజమేనని ఒప్పుకున్నట్లు పోలీసులు చెప్పారు. ఆమెను వివాహమాడేందుకు కూడా తాను సిద్ధమేనని చెప్పాడు. ఇద్దరూ మేజర్లు కావడంతో ఎలాంటి కేసు నమోదు చేయలేదని పోలీసులు చెప్పారు.

# శివసేన ఎంపి సంజయ్‌రౌత్ కాంగ్రెస్‌లోకి..

## మహారాష్ట్ర మంత్రి నితీశ్ రాణే!



**ముంబయి, ఫిబ్రవరి 2:** శివసేన సీనియర్ నేత సంజయ్‌రౌత్ త్వరలో పార్టీని వీడనున్నారని మహారాష్ట్ర మంత్రి, బిజెపి నేత నితీశ్ రాణే వ్యాఖ్యానించారు. ఆయన కాంగ్రెస్‌లో చేరేందుకు ప్రయత్నిస్తున్నారని ఈ మేరకు ఆ పార్టీతో చర్చ లు జరుపుతున్నారని ఆరోపించారు. సంజయ్ రౌత్ రాజ్యసభ పదవి కాలం ముగిసే సమయం ఆసన్నమైంది. ఈసారి ఉద్ధవ్ ఠాక్రే నేతృత్వం లోని శివసేన నుంచి నేతలు విజయం సాధిం చడం కష్టమే. అసెంబ్లీ ఎన్నికల్లోనూ ఆ పార్టీ 20 స్థానాలు మాత్రమే దక్కించుకోగలిగింది. ఇక పార్టీ భవిష్యత్తు గురించి అర్థం చేసుకున్న సం జయ్‌రౌత్ కాంగ్రెస్‌లో చేరేందుకు సిద్ధమవు తున్నారు. అందుకోసం ఢిల్లీలోని ఓ నాయకుడి తో సంప్రదింపులు జరుపుతున్నారు అని మంత్రి నితీశ్ రాణే ఆరోపించారు. రౌత్ ఇంకా ఎంతకాలం పార్టీలో కొనసాగుతారు? కాంగ్రెస్ చేరేందుకు ఢిల్లీలో చర్చలు జరుపుతున్న నేత గురించి ఉద్ధవ్ పార్టీ సామ్నాలో రాయాలి. సం జయ్‌రౌత్ కూడా తన ఉద్దేశాన్ని అధికారికంగా ప్రకటించాలి అని డిమాండ్ చేశారు. మహారాష్ట్ర దేవేంద్ర ఫడ్నవీస్, డిప్యూటీ సిఎం ఏక్‌నాథ్ శిండే మధ్య విభేదాలు ఉన్నాయని, ఇది రాష్ట్ర ప్రజలపై ప్రభావం చూపే ప్రమాదం ఉందని ఇటీవల సామ్నాలో సంజయ్ పేర్కొన్నారు. శిండే సిఎం పదవి కోసం పోరాడుతున్నారని ఈ విష యంపై ఇరువురి మధ్య విభేదాలు తలెత్తాయంటూ ఆరోపించారు. దీనిపై తాజాగా స్పందించిన మంత్రి నితీశ్‌రాణే ఆరోపణలను ఖం డించారు. సంజయ్‌రౌత్‌పై తీవ్ర విమర్శలు గుప్పించారు.

# బిజెపి గూండాయిజం చేస్తోంది: కేజ్రీవాల్



**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 2:** అసెంబ్లీ ఎన్నికలకు సమయం దగ్గరపడుతున్న నేపథ్యంలో ఢిల్లీలో రాజకీయం వేడెక్కింది. పార్టీల మధ్య మాటల యుద్ధం కొనసాగుతోంది. తమ కార్యకర్తలపై దాడులకు పాల్పడుతూ బిజెపి గూండాయిజం చేస్తోందని ఆప్ కన్వీనర్ కేజ్రీవాల్ ఆరోపించారు. ఆదివారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన కమలం పార్టీపై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. ఢిల్లీలో జరిగే ఎన్నికల్లో ఆప్ విజయం దిశగా పయనిస్తోంది. ఇది బిజెపి నాయకులను, ముఖ్యంగా కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్‌షాను అయోమయానికి, నిరాశకు గురిచేస్తోంది. అందుకే ఆ పార్టీ నేతలు ఆప్ కార్యకర్తలపై బెదిరింపులకు, దాడులకు తెగబడుతున్నారు. ఇలాంటి బెదిరింపులకు మేం భయపడం. ఆ పార్టీకి ఢిల్లీ అభివృద్ధిపై అజెండా లేదు. సిఎం అభ్యర్థి కూడా లేదు. వారికి కేవలం గూండాయిజం మాత్రమే తెలుసు అని కేజ్రీవాల్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఢిల్లీ ప్రజలంతా ఎన్నికల్లో బిజెపిని ఓడించి బుద్ధిచెప్పాలని ఆయన పిలుపునిచ్చారు. అంతకుముందు కేజ్రీవాల్ ఎన్నికల కమిషనర్ రాజీవ్‌కుమార్‌కు లేఖ రాశారు. తమ పార్టీ కార్యకర్తలపై కమలం పార్టీతో పాటు పోలీసులు పదేపదే బెదిరింపులకు పాల్పడుతున్నారని ఆయన ఆరోపించారు. వారిపై చర్యలు తీసుకోవాలని కోరారు. దీంతో పాటు న్యూఢిల్లీ నియోజకవరానికి స్వతంత్ర్య ఎన్నికల పరిశీలకులను నియమించాలని అభ్యర్థించారు. ఆప్ వాలంటీర్లకు భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. కాగా ఫిబ్రవరి 5న ఢిల్లీలో అసెంబ్లీ జరుగనున్నాయి. ఈన ఫలితాలు వెలుగుపడనున్నాయి.

# సచివాలయ సర్టిఫికెట్లపై ముఖ్యమంత్రి ఫొటో వద్దు: సిఎం

**విజయవాడ,ఫిబ్రవరి2,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో నూతన గ్రామ/ వార్డు సచివాలయ వ్యవస్థను కార్యచరణను తీసుకుని వచ్చే దిశలో ప్రభుత్వం చర్యలు తీసుకుందని ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు స్పష్టం చేసారు. "ఎక్స్" వేదికగా గ్రామ/వార్డు సచివాలయాల క్రమబద్ధీకరణ గురించి వివరించారు. రాష్ట్రంలో ప్రస్తుతం 11,162 గ్రామ సచివాలయాలు, 3,842 వార్డు సచివాలయాలు ఉన్నాయి. వీటిలో 1,27,175 మంది పనిచేస్తున్నారు. ప్రతి సచివాలయంలో 10 మంది ఉద్యోగులు ఉండేలా ఈ విభాగాన్ని డిజైన్ చేయగా... చాలా ప్రాంతాల్లో తక్కువ మంది సిబ్బందితో కార్యకలాపాలు నడిపిస్తున్నారు. కొన్నిచోట్ల 4 నుంచి ఆరుగురితో సచివాలయాలు పనిచేస్తున్నాయి. రేషనలైజేషన్‌లో భాగంగా మల్టీపర్పస్ ఫంక్షనరీస్, టెక్నికల్ ఫంక్షనరీస్‌గా వీరిని విభజించాలనేది ప్రతిపాదన వచ్చింది. మల్టీపర్పస్ ఫంక్షనరీస్ విభాగంలోకి విలేజ్ సెక్రటేరియట్ పరిధిలోని పంచాయతీ సెక్రటరీ, డిజిటల్ అసిస్టెంట్, వెల్ఫేర్ అండ్ ఎడ్యుకేషన్ అసిస్టెంట్, గ్రామ మహిళా పోలీస్ వస్తారు. అలాగే వార్డు సెక్రటేరియట్‌లో వార్డు అడ్మినిస్ట్రేషన్ సెక్రటరీ, వార్డు ఎడ్యుకేషన్ అండ్ డాటా ప్రాసెసింగ్ సెక్రటరీ, వార్డు వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ సెక్రటరీ, వార్డు మహిళా సంరక్షణ కార్యదర్శి వస్తారు. టెక్నికల్ ఫంక్షనరీస్ విభాగంలోకి గ్రామ సచివాలయం పరిధిలో విలేజ్ రెవెన్యూ ఆఫీసర్, ఎఎన్ఎం, సర్వే అసిస్టెంట్, ఇంజనీరింగ్ అసిస్టెంట్, అగ్రికల్చర్ సెక్రటరీ, వెటర్నరీ సెక్రటరీ, ఎనర్జీ అసిస్టెంట్ ఉంటారు. టెక్నికల్ ఫంక్షనరీస్ విభాగంలో వార్డు సచివాలయంలో వార్డు రెవెన్యూ సెక్రటరీ, వార్డు హెల్త్ సెక్రటరీ, వార్డు ప్లానింగ్ సెక్రటరీ, వార్డు ఎమినిటీస్ సెక్రటరీ, వార్డ్ శానిటేషన్ సెక్రటరీ, వార్డు ఎనర్జీ సెక్రటరీ వస్తారు. 2500 మంది లోపు జనాభాకు ఇద్దరు మల్టీపర్పస్ ఫంక్షనరీస్, నలుగురు టెక్నికల్ ఫంక్షనరీస్ కలిపి ఆరుగురు ఉంటారు. 2500 నుంచి 3500 మంది జనాభాకు ముగ్గురు మల్టీ పర్పస్ ఫంక్షనరీస్, నలుగురు టెక్నికల్ ఫంక్షనరీస్ కలిపి ఏడుగురు ఉంటారు. 3501 నుంచి ఆపై జనాభాకు నలుగురు మల్టీ పర్పస్ ఫంక్షనరీస్, నలుగురు టెక్నికల్ ఫంక్షనరీస్ కలిపి ఎనిమిది మంది ఉంటారు. ఈ విధంగా రేషనలైజేషన్ చేస్తే 2500లోపు జనాభా కలిగిన ప్రాంతంలో ఆరుగురు సిబ్బందితో 3,562 గ్రామ, వార్డు సచివాలయాలు ఉంటాయి. 2500 నుంచి 3500 మంది జనాభా కలిగిన ప్రాంతంలో ఏడుగురు సిబ్బందితో 5,388 గ్రామ, వార్డు సచివాలయాలు ఉంటాయి. 3500 పైగా జనాభా కలిగిన ప్రాంతంలో 8 మంది సిబ్బందితో 6054 గ్రామ, వార్డు సచివాలయాలు ఉంటాయి. మొత్తం 15,004 గ్రామ వార్డు సచివాలయాలు ఉంటాయి. కనీసం 2500 జనాభాకు లేదా 5 కి.మీ పరిధిలో ఒక సెక్రటేరియట్ ఉండాలని సిఎం సూచించారు. ఏజెన్సీలలో అవసరం అయితే అదనంగా సచివాలయాలు పెంచాలని సూచించారు. గతంలో ప్రతిపాదించిన విధానం ప్రకారం మొత్తం 1,61,000 సచివాలయ ఉద్యోగులు ఉండాలి. కానీ ప్రస్తుతం 1,27,000 మంది మాత్రమే పనిచేస్తున్నారు. అయితే ప్రస్తుతం కొత్తవిధానం వల్ల తక్కువ సంఖ్యతో ఎక్కువ సేవలు పొందే అవకాశం ఉంది. ఉన్నవారిని సమర్థవంతంగా ఉపయోగించుకోవడం ద్వారా మెరుగైన సేవలు అందించనున్నారు. కొత్త విధానం అమలు పరిస్తే 15 వేల మంది సెక్రటేరియట్ స్టాఫ్ అదనంగా ఉంటారు. వీళ్లలో సాంకేతికంగా అవగాహన ఉన్న వారిని శిక్షణ ఇచ్చి యాస్పిరేషనల్ సెక్రటరీగా నియమించాలని సీఎం సూచించారు. అదే విధంగా ప్రజల సమాచారం పూర్తి స్థాయిలో అందుబాటులో ఉండేలా చూడాలన్నారు. సమాచారం లేని ప్రజలకు సంబంధించి పూర్తి వివరాలు తీసుకునే ప్రక్రియను ఈ నెలాఖరుకు పూర్తి చేయాలని ఆదేశించారు. ఒకరిని ఆస్పిరేషనల్ సెక్రటరీగా నియమించాలని సూచించారు. వీరి ద్వారా ఎఐ, డ్రోన్ వంటి కొత్త టెక్నాలజీని గ్రామాల్లోకి తీసుకువెళ్లాలని సూచించారు. ఈ సెక్రటరీ ద్వారా గ్రామాల్లో, వార్డుల్లో టెక్నాలజీ పరంగా సేవలు అందించే కార్యక్రమానికి శ్రీకారం చుట్టాలని సిఎం అధికారులను ఆదేశించారు. అదే విధంగా ప్రతి ఇంటినీ జియో ట్యాగింగ్ చెయ్యాలని సూచించారు గ్రామ, వార్డు సచివాలయాలు రియల్‌టైమ్ గవర్నెన్స్ కార్యాలయాలుగా పనిచేయాలని సిఎం సూచించారు. సచివాలయాల పనితీరు అంచనా వేసి వారికి తగిన విధంగా బహుమతి ఇవ్వాలన్నారు. పంచాయతీ కార్యదర్శి/వార్డు పరిపాలనా కార్యదర్శి సచివాలయ విభాగానికి అధిపతిగా ఉంటారు. సచివాలయాలు నైపుణ్య అభివృద్ధి, పరిశ్రమ అభివృద్ధి, ప్రాసెసింగ్, మార్కెటింగ్, ఉపాధి, విలువ జోడింపు వంటి వాటికి కేంద్రంగా ఉండాలన్నారు. గూగుల్, మైక్రోసాఫ్ట్ వంటి సంస్థల ద్వారా కార్యనిర్వాహకులకు సాంకేతిక శిక్షణ అందించాలన్నారు. సచివాలయాల ద్వారా జారీ చేసే సర్టిఫికెట్లపై ముఖ్యమంత్రి ఫోటోలు ముద్రించవద్దని సీఎం స్పష్టమైన ఆదేశాలు ఇచ్చారు. సర్టిఫికెట్లపై ప్రభుత్వ లోగో మాత్రమే ఉండాలని సీఎం ఆదేశించారు.

# రథసప్తమికి విస్తృత ఏర్పాట్లు

## - రేపు ఉదయం నుండి రాత్రి వరకు సప్తవాహన సేవలు
## - సీనియర్ అధికారులు, పోలీసులు సేవకులే



**తిరుమల,ఫిబ్రవరి 2ప్రభాతవార్తప్రతినిధి:** మాఘమాసం సప్తమితిధి మంగళవారం రేపు సూర్యజయంతి(రథసప్తమి) వేడుకలు అంగరంగ వైభవంగా జరగనున్నాయి. ఉదయం 5.30 గంటల నుండి రాత్రి 9గంటల వరకు ఒకేరోజు ఏడువాహనాలపై ఏడుకొండలస్వామి ఆలయ మాఢవీధుల్లో ఊరేగనున్నారు. ఆరోజు ఆలయంలో జరిగే అన్ని ఆర్జితసేవలు, ప్రత్యేక దర్శనాలతోబాటు సర్వదర్శన టైమ్‌స్లాట్ టోకెన్లు కూడా టిటిడి రద్దుచేసింది. భక్తులను వైకుంఠమ్ 2 క్యూకాంప్లెక్స్‌ద్వారా అనుమతించి దర్శనం కల్పించనున్నారు. ఇందుకోసం అన్ని రకాల ఏర్పాట్లు, భక్తులకు సేవలందించేందుకు సీనియర్ అధికారులు, సిబ్బందిని నియమించారు. వీరంతా కలసి సమన్వయంతో భక్తులకు తిరుమలలోని మాఢవీధుల్లో, గ్యాలరీల్లో నిరంతరాయంగా సేవలందిస్తారు. రథసప్తమి పర్వదినం ఏర్పాట్లు, భక్తులకు సౌకర్యాలు, భద్రత అంశాలపై ,సేవలపై టిటిడి ఇఒ శ్యామలరావు, అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి, జెఇఒ వీరబ్రహ్మం, ఇన్‌ఛార్జి సివిఎస్ఒ మణికంఠచందోలు, తిరుపతి జిల్లా ఎస్పీ వి.హర్షవర్ధన్‌రాజు ,వివిఎస్ఒలు ఎన్టీ విరామ్‌కు మా ర్, సు రేంద్ర, తి రుమల అదనపు ఎస్పీ రామకృష్ణ, డిఎస్పీ విజయశేఖర్ విజిలెన్స్,పోలీసు విభాగాల అధికారులు ఆదివారం ఏర్పాట్లు తనిఖీలతో బాటు సేవలందించడంపై సమీక్షించారు. ఆలయం ముందు, మాఢవీధుల్లో గ్యాలరీలు, జర్మన్‌షెడ్లను ఏర్పాటుచేశారు. ఉదయం నుండి రాత్రి వరకు నిరంతరాయంగా భక్తులకు అన్నప్రసాదాలు, తాగునీరు. టీ,కాఫీ,పాలు అందించేలా శ్రీవారి సేవకులు, టిటిడి ఉద్యోగులకు విధులు కేటాయించారు .భక్తులకు ఉదయం నుండిరాత్రి వరకు చలికి, ఎండకు ఇబ్బందులు కలగకుండా మాఢవీధుల్లో అవసరమైన ప్రాంతాల్లో అదనపు ఏర్పాట్లు చేశారు. మంగళవారం అన్ని ఆర్జితసేవలు, ఇతర ప్రత్యేక దర్శనాలు, సిఫార్సు దర్శనాలు, బ్రేక్ దర్శనాలు పూర్తిగా రద్దుచేశారు. నేటి నుండి 5వరకు తిరుపతి లోని కౌంటర్లలో ఆఫ్‌లైన్‌లో సర్వదర్శనం టైమ్‌స్లాట్ టోకెన్లు జారీని నిలుపుదలచేశారు.

**-ఉదయం నుండి రాత్రి వరకు వాహనసేవలు:** 4వతేదీ ఉదయం 5.30గంటలకు తొలివాహనంగా సూర్యప్రభవాహనం మొదలై ఉదయం 8గంటల వరకు మాఢవీధుల్లో ఊరేగనుంది. ఉదయం 9గంటల నుండి 10గంటల వరకు చిన్నశేషవాహనం, ఉదయం 11గంటల నుండి మధ్యాహ్నం 12గంటల వరకు గరుడవాహనం, మధ్యాహ్నం 1నుండి 2గంటల వరకు హనుమంతవాహనం, మధ్యాహ్నం 2గంటల నుండి 3గంటల వరకు చక్రస్నానమహోత్సవం, సాయంత్రం 4గంటల నుండి 5గంటల వరకు కల్పవృక్షవాహనం, సాయంత్రం 6గంటల నుండి 7గంటల వరకు సర్వభూపాల వాహనం, రాత్రి 8గంటల నుండి చంద్రప్రభవాహనసేవలు నిర్వహిస్తారు.

# దుర్గమ్మకు బంగారు ఆభరణాల కానుక



డిజిపికి దుర్గమ్మవారి జ్ఞాపికనందిస్తున్న దృశ్యం

**ఇంద్రకీలాద్రి, ఫిబ్రవరి 2, ప్రభాతవార్త :** దుర్గమ్మవారికి బంగారు ఆభరణాలను విజయవాడకు చెందిన చింతలపట్టి మల్లికార్జునరావు తమ కుటుంబసభ్యులతో కలిసి ఆదివారం అందించారు. బంగారు సూత్రాలు 2, నాన్‌కోడ్ 1 ను మొత్తం 120 గ్రాముల బరువైన బంగారు ఆభరణాలు డిప్యూటి ఇఒ ఎం రత్నరాజుకు అందించారు. వారికి దుర్గమ్మ దర్శనానంతరం దుర్గమ్మవారి ప్రసాదం, శేషవస్త్రం, మెమొంటో లను డిప్యూటి ఇఒ ఎం రత్నరాజు అందించారు. వేదపండితులు వేదాశీర్వచనాలు పలికారు.

**- దుర్గమ్మ సేవలో డిజిపి:** దుర్గమ్మవారిని రాష్ట్ర డిజిపి హరీష్‌కుమార్ గుప్తా కుటుంబసభ్యులతో కలిసి ఆదివారం దర్శించుకున్నారు. వారికి దుర్గమ్మ దర్శనానంతరం దుర్గమ్మవారి ప్రసాదం, శేషవస్త్రం, మెమొంటో లను డిప్యూటి ఇఒ ఎం రత్నరాజు అందించారు. వేదపండితులు వేదాశీర్వచనాలు పలికారు.

**- శ్రీ పంచమి పర్వదినం నాడు సరస్వతి యాగం:** నేడు శ్రీపంచమి సందర్భంగా దుర్గమ్మవారి ఆలయంలో సరస్వతియాగం నిర్వహిస్తామని ఇఒ కె రామచంద్ర మోహన్ తెలిపారు. పాఠశాల, కళాశాలల విద్యార్థులకు ఈ సందర్భంగా శ్రీమహాసరస్వతి దేవిగా దర్శనమిచ్చే దుర్గమ్మవారి దర్శనంతో పాటు శ్రీ సరస్వతి దేవి యాగంలో వుంచి పూజించిన కలం, శ్రీ అమ్మవారి లడ్డూ ప్రసాదాలను ఉచితంగా ఉదయం 6 నుండి సాయంత్రం 7 వరు అందిస్తామని ఇఒ తెలిపారు. విద్యార్థులు ఆయా పాఠశాల మరియు కళాశాలల వారి గుర్తింపుకార్డులను తీసుకుని , యూనిఫాంలో రావాలన్నారు.

**- మాఘమాసం సందర్భంగా వేదోక్తంగా సూర్యోపాసన సేవ:** పవిత్ర మాఘమాసం సందర్భంగా దుర్గమ్మవార్ల ఆలయంలో సూర్యోపాసన సేవలు నిర్వహించారు. అరుణ పారాయణ, సూర్యనమస్కారాలు, ఆదిత్యహృదయం, సూర్యాష్టకం పఠిస్తూ పండితులు పూజాదికాలు నిర్వహించారు. ఈ మాఘమాసంలో సూర్యోపాసన సేవలను ఈనెల 4వ తేదీ రథసప్తమి, 8వ తేదీ శనివారం భీష్మఏకాదశి, 9వ తేదీ ఆదివారం మాఘశుద్ధ ద్వాదశి, 12వ తేదీ మాఘమాస పూర్ణిమ, 16 ఆదివారం, 23వ తేదీ ఆదివారం, 24 సోమవారం బహుళ ఏకాదశి, 26 బుధవారం మాఘబహుళ చతుర్దశి పర్వదినాల్లో ఉదయం 8 గంటలకు నిర్వహిస్తామని, రు.1000ల ఉభయంతో దంపతులు పూజలో పాల్గొనవచ్చని ఇఒ కె రామచంద్రమోహన్ తెలిపారు.

## ఎస్‌టి వర్గీకరణ కోసం
# యానాదుల భేటీ

**విజయవాడ, ఫిబ్రవరి 2, ప్రభాతవార్త :** ఏప్రిల్ 14న నెల్లూరులో ఎస్‌టీ వర్గీకరణ కోసం యానాదుల వర్గీకరణ భేటీ నిర్వహిస్తామని యానాదుల పొలిటికల్ ఫోరం రాష్ట్ర కన్వీనర్ కెసి పెంచలయ్య తెలిపారు. ఆదివారం విజయవాడలో జరిగిన యానాదుల రౌండ్ టేబుల్ సమావేశంలో పాల్గొన్న యానాది సంఘ నాయకుల నుద్దేశించి ఆయన ప్రసంగిస్తూ ఎస్‌టి వర్గీకరణ కోసం చేసే పోరాటం కోసం రిజర్వేషన్ పోరాట సమితిని ఏర్పాటు చేయాలన్నారు. రాష్ట్రంలో గిరిజనుల్లో అధిక సంఖ్యలో వున్న యానాదులు నేటికి అన్ని విధాలుగా వెనుకబడి వున్నారని, సామాజిక న్యాయం దిశగా కూటమి ప్రభుత్వం ఎస్టీ వర్గీకరణ చేసి న్యాయం చేయాలన్నారు. చట్టసభల్లో అవకాశాలు కల్పించడం, నామినేటెడ్ పోస్టులు ఇవ్వడం తదితర హామీలిచ్చిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, మంత్రి లోకేష్‌లు తమ హామీలు అమలు చేయాలన్నారు. యానాదులకు ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేయాలన్నారు. ఈనెల 8న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు ఎస్‌టి వర్గీకరణ చేసి యానాదుల డిమాండ్లపై వినతిపత్రం సమర్పిస్తామన్నారు. ఏప్రిల్ 14న నెల్లూరులో జరిగే బహిరంగ సభకు యానాదులంతా హాజరై విజయవంతం చేయాలన్నారు. కార్యక్రమంలో సంఘ నాయకులు బాపట్ల బ్రహ్మయ్య, చేవూరు సుబ్బారావు, రావూరి రాజు, చలంచర్ల పెద బ్రహ్మయ్య, కొమరగిరి మాల్యాద్రి, తలపల చెంచు మల్లికార్జున, చెంబేటి ఉష, కల్లూరు వరలక్ష్మి పాల్గొన్నారు.

# అభివృద్ధిపై వైఎస్సార్సీపి పనికిరాని ఆరోపణలు

## - పెద్దిరెడ్డి.. దమ్ముంటే అసెంబ్లీకి వెళ్లు : జనసేన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నాగబాబు

**పుంగనూరు, ఫిబ్రవరి 2, ప్రభాతవార్త** రాష్ట్రంలో కూటమి ప్రభుత్వ సారథ్యంలో జరుగుతున్న అభివృద్ధి పనులు చూసి ఓర్వలేక వైసిపి సన్యాసి ఆరోపణలు చేస్తుందని జనసేన రాష్ట్ర పార్టీ చూసి ఓర్వలేక వైసిపి సన్యాసి ఆరోపణలు చేస్తుందని జనసేన రాష్ట్ర పార్టీ ప్రధాన కార్యదర్శి కొణిదల నాగబాబు అన్నారు. ఆదివారం ఆయన చిత్తూరు జిల్లా సోమలలో జరిగిన భారీ బహిరంగ సభకు ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో అనేక ప్రాంతాలలో అనేక అభివృద్ధి కార్యక్రమాలను తీసుకువచ్చిన ఘనత కూటమి ప్రభుత్వానికే చెల్లిందన్నారు. పుంగనూరు ఎమ్మెల్యేగా గెలిచిన పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి అడ్డు అసెంబ్లీకి ఇటు ప్రజలకు ముఖం చూపక దాక్కుని తిరుగుతున్నాడని విమర్శించారు. పెద్దిరెడ్డి చేసిన అక్రమాల చిట్టా ప్రభుత్వం వద్ద ఉందని అడవి భూములు ప్రజల భూములు ప్రభుత్వ భూములు వారి దందాలు అక్రమ సంపాదనలు వంటి విషయాలను పూర్తిగా వెలికి తీసుకువచ్చి తప్పనిసరిగా అవినీతికి పాల్పడిన వారికి శిక్ష పడేలా మెడబెట్టి జైలులోకి తోసే బాధ్యత ప్రభుత్వం తీసుకుంటుందని అన్నారు. రాష్ట్రంలో విద్యాసంస్కరణలు గ్రామీణ ప్రాంతాల అభివృద్ధితో పాటు అనేక సమస్యల పరిష్కారం ధ్యేయంగా అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం వచ్చిన తొలి నెలలోనే పేదలకు ఇచ్చే పెన్షన్ రూ. 4 వేలకు పెంచిందని గుర్తు చేశారు. ఆర్థిక మద్యం తీవ్రంగా ఉన్న సమయంలో అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం పేదల సంక్షేమాన్ని వదల లేదన్నారు. పుంగనూరులో పెద్దిరెడ్డి చేస్తున్నా అరాచకాలు చిట్టాను ఆయన చెప్పారు. పదేళ్లుగా హింస దౌర్జన్యాలు అరాచకత్వాలతో అన్ని విధాల నష్టపోయిన పుంగనూరు నియోజకవర్గంలో జనసేన ప్రత్యేక దృష్టి కేంద్రీకరిస్తుందని జనసేన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొణిదల నాగబాబు స్పష్టం చేశారు. ఆదివారం మధ్యాహ్నం చిత్తూరు జిల్లా సోమలలో జనసేన పార్టీ నాయకుడు ఎన్. వేణుగోపాల్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన బహిరంగ సభకు ఆయన ముఖ్య అతిధిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా సోమల మండలం సురయ్యగారి పల్లెకు చెందిన 300 కుటుంబాలు నాగబాబు సారథ్యంలో జనసేన పార్టీలో చేరుతున్నట్లు ప్రకటించి కండువాలు కప్పుకున్నారు. ఈ సందర్భంగా నాగబాబు మాట్లాడుతూ ప్రశాంతమైన పచ్చటి నేలలు మనుషులు ఉన్న పుంగనూరు నియోజకవర్గంలో కొందరు ప్రవేశించి దౌర్జన్యం అరాచకత్వం హింసలతో రొచ్చు చేశారన్నారు. ప్రజల ఆస్తులు కాజేసి ప్రభుత్వ స్థలాలు మాయం చేసి వేల కోట్ల రూపాయిల ఆస్తులు కూడపెట్టుకుని రిగ్గింగు దౌర్జన్యాలతో గెలవడం కూడా ఒక గెలుపు కాదన్నారు. యువకుడు ఉత్సాహవంతుడైన వేణుగోపాల్ రెడ్డి సారథ్యంలో పుంగనూరు నియోజకవర్గంలో విప్లవాత్మకమైన మార్పులు తీసుకువచ్చేందుకు ప్రజలను చైతన్యవంతం చేసేందుకు అనేక కార్యక్రమాలను త్వరలో చేపడతామన్నారు. ఈ సందర్భంగా జనసేన పార్టీ నాయకుడు వేణుగోపాల్ రెడ్డి మాట్లాడుతూ పుంగనూరు నియోజకవర్గంలో ప్రజలను ఆదుకునేందుకు తాను ఎల్లవేళలా సిద్ధంగా ఉంటారని స్పష్టం చేశారు. నియోజకవర్గంలో రౌడీయిజం గుండాగిరి దౌర్జన్యాలు జరిగితే ఎటువంటి పరిస్థితులను సహించేది లేదని, ఎందుకు పాల్పడిన వారికి జనసేన అప్పటికప్పుడు బుద్ధి చెబుతుందన్నారు. 70 ఏళ్ల కాలంలో పుంగనూరు నియోజకవర్గాన్ని పాలకులు దారుణంగా మోసం చేశారన్నారు. ఇతర ప్రాంతాల నుంచి ఈ నియోజకవర్గానికి వచ్చి ఇక్కడ ప్రజలను భయభ్రాంతులకు గురిచేసి వేలకోట్ల కాంట్రాక్టు వర్కులు చేసుకుని ప్రజలను మోసం చేశారన్నారు. తన సారథంలో నియోజకవర్గంలో రైతుల ఉన్నతికి తొలి ప్రాధాన్యత ఇస్తానని నియోజకవర్గంలోని అన్ని మండలాలలో ఆర్గానిక్ వ్యవసాయాన్ని ప్రవేశపెట్టి రైతన్నలను అభ్యుదయ పథంలోకి నడిపిస్తానన్నారు.

కూటమి ప్రభుత్వ సహకారంతో నియోజకవర్గంలో అన్ని మండలాల్లో చిన్న పరిశ్రమలు ఏర్పాటు చేసి యువకులకు స్వతంత్ర ఎదుగుదల ఆర్థిక విప్లవాన్ని సాధ్యం చేసి చూపిస్తాను అన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో రోడ్లు మంచినీరు అంటే మౌలిక సదుపాయాలు కల్పించేందుకు రెండేళ్ల కాలంలో నూరు శాతం అభివృద్ధిని సాధిస్తామన్నారు. రాష్ట్ర టిట్కో చైర్మన్ అజయ్ కుమార్ మాట్లాడుతూ రాష్ట్రానికి పవన్ కళ్యాణ్ పుంగనూరు నియోజకవర్గానికి వేణుగోపాల్ రెడ్డి సారథ్యం ఎంతో అద్భుతంగా ఉందన్నారు.

# తొక్కిసలాటపై విచారణ షురూ!

## - భద్రతలో పోలీసు, విజిలెన్స్‌సెక్యూరిటీ వైఫల్యమే

**తిరుపతి,ఫిబ్రవరి 2ప్రభాతవార్తప్రతినిధి:** తిరుపతిలో జనవరి 8వతేదీ రాత్రి జరిగిన తొక్కిసలాటకు కారణాలపై న్యాయవిచారణ మొదలైంది. ఇందుకోసం ప్రభుత్వం నియమించిన హైకోర్టు విశ్రాంత న్యాయమూర్తి జస్టిస్ ఎం.సత్యనారాయణమూర్తి సిబ్బంది ఆదివారం తిరుపతి జిల్లా కలెక్టరేట్‌లో ప్రత్యేక ఛాంబర్‌లో కొలువుదీరారు. ఇక్కడ నుండి ఇక మొత్తం కార్యకలాపాలు నిర్వహిస్తారు. పూర్తిగా పోలీసులు, విజిలెన్స్ సిబ్బంది నిర్లక్ష్యం కారణంగా తొక్కిసలాట, ఆరుగురు ప్రాణీలు తీసిందనే విశ్లేషకుల అంచనా. ఇప్పుడు విచారణ అధికారి జస్టిస్‌సత్యనారాయణమూర్తి తిరుపతిలో ఉండటంతో పదిరోజులు వైకుంఠద్వార దర్శనాలకు జనవరి 8నే తిరుపతికి భక్తులు రమ్మని పిలవడం, భారీగా వచ్చిన భక్తులకు భద్రత కల్పించలేకపోవడం ఎలా ఎక్కడకు దారితీసిందనే కోణంలో విచారణ చేయనున్నారు. బైరాగిపట్టెడ పద్మావతి ఉద్యానవనంలో, విష్ణునివాసంలో 8వతేదీ రాత్రి తమిళనాడు, కర్నాటక, కేరళ తెలుగురాష్ట్రాల నుండి వచ్చిన భక్తులకు సదుపాయాలు కల్పించలేకపోగా వారిని కట్టడిచేయడంలో విఫలం ఎందుకు అయ్యారనేది దర్యాప్తు సాగనుంది. ఇక పోలీసులు, విజిలెన్స్, బందోబస్తు విధుల్లో నిమగ్నమైన వారికి నోటీసులు జారీచేసే అవకాశం కూడా ఉందనేది తెలుస్తోంది. భక్తుల భద్రతలో, రద్దీని నియంత్రించడంలో టిటిడి అధికారులు, బందోబస్తుకు వచ్చిన పోలీసులు, రెవెన్యూ విభాగం కూడా పూర్తిగా విఫలమైందనేది ప్రధాన ఆరోపణ,

ఈ కారణంతోనే 50మందివరకు భక్తులు తీవ్రంగా గాయపడటం, ఆరుగురు ప్రాణాలు కోల్పోవడం జరిగిందనేది సిఎం చంద్రబాబుకు, డిప్యూటీ సిఎం పవన్‌కల్యాణ్‌కు బాధితుల వాదన వినిపించారు.

# రాష్ట్రానికి అన్యాయం జరుగుతుంటే కూటమి ఎంపిలు ఏం చేస్తున్నారు

## - ప్రత్యేక హోదా సాధన సమితి అధ్యక్షుడు చలసాని శ్రీనివాస్

**విజయవాడ ఫిబ్రవరి2 ప్రభాతవార్త ప్రతినిధి:** ఆంధ్రుల జీవ నాడి పోలవరాన్ని నిర్వీర్యం చేసేందుకు కుట్ర జరుగుతోందని ప్రత్యేక హోదా సాధన సమితి అధ్యక్షులు చలసాని శ్రీనివాస్ ఆరోపించారు. గతంలో పోలవరం ప్రాజెక్టుపై అప్పటి ఎంపీలను ఏం చేస్తున్నారని ఇప్పటికి డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ప్రశ్నించారన్నారు. ఇప్పుడు పార్లమెంటులో కూటమి ఎంపీలే ఎక్కువగా ఉన్నారన్నారు. ఒకప్పుడు పవన్ అడిగినట్లే మేము ఇప్పుడు ఆయనను ప్రశ్నిస్తున్నామన్నారు.. కూటమి ఎంపీలకు సిగ్గు శరం లేదా? కూటమి ఎంపీలు కేంద్రానికి చిడతల భజన చేసుకోండి అంటూ ఘాటు విమర్శలు చేశారు. ప్రత్యేక హోదా సాధన సమితి అధ్యక్షులు చలసాని శ్రీనివాస్ విజయవాడలో మీడియాతో మాట్లాడుతూ తెలుగు వారి ఆత్మగౌరవం మరో మారు ఢిల్లీలో తాకట్టు పెట్టారం.



ఆంధ్రుల జీవనాడి పోలవరాన్ని నిర్వీర్యం చేసేందుకు కుట్ర జరుగుతోంది. 41.5 ఎత్తులో మీటర్లకు నీటిని పరిమితం చేయడం అన్యాయం . 155 అడుగలు ఎత్తున నీటి నిల్వ ఉంటేనే ప్రాజెక్టు ప్రయోజనం ఉంటుంది. ఎంపీలంతా ఏం చేస్తున్నారని పవన్ కల్యాణ్ గతంలో ప్రశ్నించారు. పవన్‌ను మేం ఇప్పుడు ప్రశ్నిస్తున్నాం. కూటమి ఎంపీలకు సిగ్గు శరం లేదా? వైఎస్ జగన్ కేంద్ర ఒత్తిడికి తలొంచి ఉంటే 12500 కోట్లు పోలవరానికి ఎప్పుడో వచ్చేవి. కానీ, పోలవరానికి అన్యాయం జరగకూడదని జగన్ ఒప్పుకోలేదు. కేంద్రంలో చంద్రబాబు ప్రభావమేమీ లేదు. కూటమి ఎంపీలు కేంద్రానికి చిడత భజన చేసుకోండి.

# మహిళా ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తాం

## - ఎన్జీజీఓ రాష్ట్ర అధ్యక్షుడు కె.వి. శివారెడ్డి, ప్రధాన కార్యదర్శి ఎ. విద్యాసాగర్

**విజయవాడ.ఫిబ్రవరి2,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్ర ప్రభుత్వం లోని వివిధ విభాగాలలో బాధ్యతలు నిర్వహిస్తున్న మహిళా ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోసం ఏపీ ఎన్జీజీఓ అసోసియేషన్ రాష్ట్ర శాఖ చిత్తశుద్ధితో కృషి చేస్తోందని అధ్యక్షులు కె.వి. శివారెడ్డి, అన్నారు. అసోసియేషన్ లో భాగమైన మహిళా ఉద్యోగుల విభాగం కార్యవర్గ సమావేశం ఆదివారం గాంధీనగర్ లోని ఏపీ ఎన్జీజీఓ హోమ్ లో మహిళా సంఘం అధ్యక్షురాలు నిర్మల కుమారి అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా శివారెడ్డి మాట్లాడుతూ ఏపీ ఎన్జీజీఓ సంఘంలో మహిళలకు ప్రాధాన్యత కల్పించేందుకు కృషి చేస్తామన్నారు. మహిళలు ఉద్యోగ బాధ్యతలు నిర్వహించే ప్రదేశాలలో వారికి సంపూర్ణ రక్షణ కల్పించేందుకు అవసరమైన చర్యలు ప్రభుత్వం తీసుకునేలా సంఘం కృషి చేస్తుందన్నారు. ఇటీవల రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా ఎన్నికైన ఎ. విద్యాసాగర్ ను మహిళా ఉద్యోగులు ఆత్మీయంగా సత్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మహిళా ఉద్యోగులు తమ కుటుంబ జీవితంతో పాటు అసోసియేషన్ కార్యకలాపాలలో సైతం చురుకుగా పాల్గొనడం అభినందనీయమన్నారు. మహిళా ఉద్యోగుల సమస్యలను రాష్ట్ర నాయకత్వం ఎప్పటికప్పుడు ప్రభుత్వ పెద్దల దృష్టికి తీసుకు వెళుతుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఇప్పుడిప్పుడే ఆర్థికంగా నిలదొక్కుకుంటున్న నేపథ్యంలో ఉద్యోగుల సమస్యలను కూడా పరిష్కరించాలని ఉన్నతాధికారులను, మంత్రులను కలిసినప్పుడు విజ్ఞప్తి చేస్తున్నామన్నారు. గత ప్రభుత్వంలో ఉద్యోగులు అనుభవించిన మానసిక వేదన, ఆర్థిక ఇబ్బందులను

ఒక్కొక్కటిగా అధిగమిస్తా మన్నారు. గతంలో ఒకటో తేదీన జీతాలు వస్తాయో లేదో అని ఆందోళన పడిన ఉద్యోగులు నూతన ప్రభుత్వంలో ఒకటవ తేదీ నాడు జీతాలు అందుకునే పరిస్థితి వచ్చిందన్నారు. చైల్డ్ కేర్ లీవ్ ని అందరు మహిళా ఉద్యోగులు ఉపయోగపడే విధంగా ఉండాలని సమావేశంలో మహిళ ఉద్యోగులు రాష్ట్ర నాయకత్వం దృష్టికి తీసుకువచ్చారు.

# కేంద్ర బడ్జెట్‌లో పలు అంశాలు దేశానికి ప్రోత్సాహకరం

## - కాన్ఫెడరేషన్ ఆఫ్ ఇండియన్ ఇండస్ట్రీస్ (సిఐఐ)

**విజయవాడ,ఫిబ్రవరి2,ప్రభాతవార్తప్రతినిధి:**భ కేంద్ర బడ్జెట్ 2025పై కాన్ఫిడరేషన్ ఆఫ్ ఇండియన్ ఇండస్ట్రీసస్పందించింది. బడ్జెట్‌లో చాలా అంశాలు దేశానికి ప్రోత్సాహకంగా ఉందని చైర్మన్ డీవీ రవీంద్రనాథ్ అన్నారు. న్యూ ఇన్‌కమ్‌ట్యాక్స్ బిల్లు మిడిల్ క్లాస్‌కు ఉపయోగపడుతుందని.. ఇది పెద్ద విప్లవమే అని చెప్పాలన్నారు. ఆయన మీడియాతో మాట్లాడుతూ. దేశంలో ప్రస్తుత ఆదాయార్జన తదితరంశాలను పరిగణనలోకి తీసుకుని రూ.12 లక్షల వరకూ ఇన్‌కమ్‌ట్యాక్స్ లేకపోవడం చాలా మంచి పరిణామమని చెప్పుకొచ్చారు. టీడీఎస్ సీనియర్ సిటిజన్స్‌కు 2.5 నుంచి 6 లక్షలకు పెంచారని డీవీ రవీంద్రనాథ్ తెలిపారు. . కేంద్రం రుణభారం కూడా భారీగానే ఉందన్నారు. రుణ భారాన్ని నిలకడగా ఉంచి, ఇతరత్రా భారీ రుణాలను అరికట్టేలా బడ్జెట్ ప్రతిపాదనలు ఉన్నాయని తెలిపారు. తొలిసారి మధ్యతరగతి సమస్యల గురించి బడ్జెట్ కేటాయింపులు ఉండటం ఆహ్వానించదగ్గ పరిణామని వెల్లడించారు. బడ్జెట్ వ్యవసాయ రంగానికి గొప్ప ఊతం ఇచ్చేలా ఉందని సీఐఐ మాజీ చైర్మన్ లక్ష్మీప్రసాద్ అన్నారు. గ్రామాల్లో మహిళలకు ఉపాది కల్పించేలా బడ్జెట్ ఉందన్నారు. పప్పుధాన్యాలలో ఆత్మనిర్భర్‌గా మారేలా చర్యలు తీసుకున్నారన్నారు. ఆయిల్ సీడ్స్ ను ప్రోత్సహించేలా చర్యలు ఉన్నాయన్నారు. బిహార్‌లో మఖానా బోర్డు పెట్టాలని నిర్ణయించారని అది మంచి పరిణామమని తెలిపారు. కాటన్ విషయంలో ఇంపోర్టులు తగ్గించి లోకల్‌గా హైఈల్డింగ్ వెరైటీలు తేవాలని మేజర్ ఫండింగ్ చేస్తున్నారన్నారు. చేపలు, రొయ్యల ఎక్స్‌పోర్టుకు ఐదేళ్ల మిషన్ ఇచ్చారని తెలిపారు. ఈ రంగంలో 60 వేల కోట్ల వరకూ ఎక్స్‌పోర్టు రీచ్ అయ్యే వరకూ ఎంకరేజ్ చేస్తామన్నారని చెప్పారు. కిషాన్ క్రెడిట్ కార్డులకు 3 లక్షల నుంచి 5 లక్షలు వరకూ పెంచారన్నారు. యూరియా దిగుమతిని తగ్గించి ఇక్కడే ఉత్పత్తి చేయాలని నిర్ణయం తీసుకోవడం శుభపరిణామమన్నారు. 10 లక్షల వెరైటీలతో జీన్ బ్యాంకు ఏర్పాటుకు తీసుకున్న నిర్ణయం చాలా మంచిదన్నారు. ఇది బయోటెక్నాలజీకి సంబంధించి మంచి నిర్ణయమన్నారు. ఎంఎస్ఎంఈ లో రెండు అంశాలను ప్రధానంగా కవర్ చేశారని మాజీ సీఐఐ చైర్మన్ డి.రామకృష్ణ అన్నారు. స్టార్టప్‌కు క్రెడిట్ గ్యారెంటీ స్కీం, లోన్స్ విషయంలో సానుకూలంగా ఉన్నారన్నారు. ఫుట్ వేర్, టాయిస్, ఫుడ్ వంటివి అభివృద్ధికి స్కిల్ యూనివర్సిటీలు అంతర్జాతీయ స్థాయిలో తెస్తామనడం మంచిదే అని చెప్పారు. ఏఐని అగ్రికల్చర్, హెల్త్‌లలో ఎలా అప్లై చేయాలని అనే ప్లాన్ ఉన్నట్టు చెప్పారన్నారు. అయితే ఈ సారి బడ్జెట్ మొత్తంగా కాస్తా డిసప్పాయింట్‌మెంట్ ఉందన్నారు. 40 శాతం యువతకు ఉద్యోగాలు లేవని.. వారికి స్కిల్ పెంచి మెయిన్ స్ట్రీంలోకి తేవాలి అనేది ముఖ్యమన్నారు. ఎయిర్ పోర్టులు పెంచడంతో పాటు ఇతర ఇన్‌ఫ్రాస్ట్రచ్చర్ పైనా మాట్లాడడం మంచిదే అని రామకృష్ణ పేర్కొన్నారు.

ఆర్థిక వృద్ధిలో కీలకమయిన వ్యవసాయ రంగానికి మంత్రి సీతారామన్ అధిక ప్రాధాన్యం ఇచ్చారు. పీఎం ధన ధాన్య కృషి యోజన అమలు చేయనున్నారు. కిసాన్ క్రెడిట్ కార్డుల పరిమితిని రూ.3 లక్షల నుంచి రూ.5 లక్షలకు పెంచుతున్నట్లు ప్రకటించారు. దీంతో ఉమ్మడి కృష్ణా జిల్లాలోని 70 శాతం మంది అన్నదాతలకు లబ్ధి చేకూరనుంది.

# వైఎస్సార్సీ పనైపోయింది

## - ఆర్యవైశ్య వెల్ఫేర్ కార్పొరేషన్ ఛైర్మన్ పారేపల్లి (డూండీ) రాకేశ్

**విజయవాడ.ఫిబ్రవరి2,ప్రభాతవార్తప్రతినిధి:** వైఎస్సార్సీపీ పనైపోయిందని, ఆ పార్టీ నుంచి తలపండిన నాయకులు సైతం బయటకు వెళ్లిపోతున్నారని ఆర్యవైశ్య వెల్ఫేర్ కార్పొరేషన్ ఛైర్మన్ పారేపల్లి (డూండీ) రాకేశ్ అన్నారు. ఏదో ఒక పార్టీలోకి వెళ్లేందుకు మాజీమంత్రి వెల్లంపల్లి శ్రీనివాసరావు వంటివారు ప్రయత్నిస్తున్నారని, వారిని కూటమి పార్టీల్లో ఎవరూ చేర్చుకోరని ఆయన స్పష్టం చేశారు. విజయవాడ విద్యాధరపురంలో మీడియా సమావేశంలో మాట్లాడిన రాకేశ్, వైఎస్సార్సీపీ నేతలపై ధ్వజమెత్తారు. వైఎస్సార్సీపీ పాలనలో దేవాలయాలపై దాడులు జరిగితే ఒక్కరినీ పట్టుకున్న పాపానపోలేదని ఆరోపించారు. వెల్లంపల్లి డ్రామాను ప్రజలు పట్టించుకోరని, ఆయనని ఏ పార్టీలో చేర్చుకునే ప్రసక్తి లేదని స్పష్టం చేశారు. రాజ్యాంగ విరుద్ధంగా తప్పులు చేసి ప్రజలకు ఇబ్బందులు కలిగించారన్నారు.

# మూడు రోజుల లోపల కరకట్ట దారి సమస్యను పరిష్కరించండి

## ఇఒకు దేవాదాయశాఖ కమిషనర్ దిశా నిర్దేశం

**శ్రీకాళహస్తి,ఫిబ్రవరి 2 ప్రభాతవార్త** శ్రీకాళహస్తీశ్వరాలయంలో మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు ఈ నెల 21నుంచి ప్రారంభం కానున్న దృష్ట్యా జటిలంగా ఉన్న సన్నిధివీదిలోని ఓ లాడ్జి, ట్రాఫిక్‌కు ఇబ్బంది లేకుండా స్వర్ణముఖి కరకట్ట మీద నుంచి రోడ్డు సమస్యలను, భూసేకరణకు సంబంధించిన అంశాలను మూడు రోజుల లోపల పరిష్కరించాని దేవాదాయశాఖ కమిషనర్ రామచంద్రమోహన్ స్థానిక ఇఒ టి.బాపిరెడ్డికి సూచించారు. ఆదివారం కమిషనర్ కుటుంబసభ్యులతో కలసి వాయులింగేశ్వరుని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆయన శనివారం జరిగిన సమీక్షలో రాష్ట్ర దేవాదాయశాఖ మంత్రి ఆనంరామనారాయణరెడ్డి, రెవెన్యూశాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్‌లు కలెక్టర్ వెంకటేశ్వరన్ సమక్షంలో సూచించిన సూచనలను అలాగే దీర్ఘకాలంగా నలుగుతున్న సన్నిధివీధిలో మాస్టర్‌ప్లాన్‌కు అడ్డంకిగా ఉన్న లాడ్జి సేకరణలకు సంబంధించి మూడు రోజుల్లో పరిష్కరించి తనకు నివేదిక పంపాలని ఆదేశించారు. శ్రీకాళహస్తీశ్వరాలయంలో నిర్వహిస్తున్న మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల సందర్భంగా గతంలో ఎన్నడూ లేని విధంగా కీలకమైన ంరెండు శాఖల మంత్రులతో భారీ ఎత్తున సమీక్షా సమావేశాన్ని శాసనసభ్యుడు బొజ్జల వెంకటసుధీర్‌రెడ్డి అభ్యర్థన మేరకు వచ్చారు. రెండు రోజులుగా దేవాదాయశాఖ కమిషనర్ రామచంద్రమోహన్ ఇక్కడే ఉంటూ ఏర్పాట్లను సమీక్షిస్తూ అంతేకాక మార్పులు చేర్పులను ఆదేశిస్తూ ఇప్పటి వరకు చేసిన ఏర్పాట్లును అభివృద్ధి పనులకు సంబంధించి ఇఒ టి.బాపిరెడ్డి, ఇంజనీరింగ్ అధికారి మురళీధర్‌రెడ్డి, డెప్యూటీ ఇఒ ఎన్ ఆర్ కృష్ణారెడ్డిలతోసమీక్షించారు.

# కేంద్ర బడ్జెట్ సమాఖ్య స్ఫూర్తికి వ్యతిరేకం

## కేంద్రం వివక్షను ప్రజాక్షేత్రంలో ఎండగడతాం

### పిసిసి చీఫ్ బి.మహేష్‌కుమార్‌గౌడ్



అంబేద్కర్ విగ్రహం వద్ద జరిగిన నిరసన ప్రదర్శన, ధర్నాలో ప్రసంగిస్తున్న పిసిసి చీఫ్ మహేష్‌కుమార్‌గౌడ్

**హైదరాబాద్ (సైఫాబాద్), ఫిబ్రవరి 2, ప్రభాతవార్త:** కేంద్ర ప్రభుత్వం బడ్జెట్‌లో తెలంగాణ రాష్ట్రానికి అన్యాయం చేసిందని ఆరోపిస్తూ వందలాది మంది కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, నాయకులు నల్ల బ్యాడ్జిలు ధరించి ట్యాంక్‌బండ్ వద్దగల డా.బి.ఆర్. అంబేద్కర్ విగ్రహం ఎదుట నిరసన ప్రదర్శన, ధర్నా నిర్వహించారు. కేంద్ర ప్రభుత్వానికి, ప్రధాని నరేంద్రమోదీ వ్యతిరేకంగా కార్యకర్తలు పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. ఈ సందర్భంగా పిసిసి అధ్యక్షుడు బి.మహేష్ కుమార్‌గౌడ్ మాట్లాడుతూ కేంద్రంలోని నరేంద్రమోదీ ప్రభుత్వం సమాఖ్య స్ఫూర్తికి విరుద్ధంగా వ్యవహరిస్తున్నదని ధ్వజమెత్తారు. దేశాభివృద్ధికి తెలంగాణ రాష్ట్రం ఎంతో సహాయపడుతుంటే కే ంద్ర ప్రభుత్వం మాత్రం రాష్ట్రంపై వివక్ష చూపిస్తున్న దని ఆరోపించారు. కేంద్రం వివక్షను ప్రజా క్షేత్రంలోనే ఎండగట్టాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చేపడతున్న సంక్షేమ పథకాలకు, ప్రాజెక్టులకు సహాయం అందించాలని పలు మార్లు ప్రధానికి, కేంద్ర మంత్రులకు విజ్ఞప్తి చేసి, నివేదికలు, వినతిపత్రాలు సమర్పించినా పట్టించుకోలేదని విమర్శించారు. నిధులు కేటాయింపులో రాష్ట్రానికి ఏటా అన్యాయం జరుగుతున్నదని, జిడిపిలో రాష్ట్ర వాటా 5 శాతం ఉన్నప్పటికి తెలంగాణకు ఎప్పుడు మొండి చెయ్యి చూపిస్తూ వస్తున్నదని, కేంద్రంపై యుద్ధం ప్రకటించి రాష్ట్రానికి నిధులు సాధించాలనిఅన్ని పార్టీలు ఏకమై కేంద్ర ప్రభుత్వంపై వత్తిడీ తీసుకురావాలని, ఈ పోరాటానికి పార్టీలకు అతీతంగా బిఆర్ఎస్ నాయకులు కెటిఆర్, హరీష్‌రావు రావాలని మహేష్‌కుమార్‌గౌడ్ కోరారు. బిజెపికి ప్రజలు 8 మంది ఎంపిలను ఎన్నుకున్నారని, వారిలో ఇద్దరూ కేంద్ర మంత్రులుగా జి.కిషన్‌రెడ్డి, బండి సంజయ్ ఉన్నప్పటికి కేంద్రం నుంచి నిధులు తీసుకురావడంలో విఫలం చెందారని, కేవలం ప్రధాని ఓట్ల కోసమే ఈ బడ్జెట్‌ను ప్రవేశపెట్టారని ఆరోపించారు.

తెలంగాణకు జరిగిన అన్యాయంపై కే ంద్ర మంత్రులు, ఎంపిలు ప్రధానినీ నీలదీయాలని డిమాండ్ చేశారు. రేవంత్‌రెడ్డి రాష్ట్రాభివృద్ధి, సంక్షేమం కోసం ఒంటరి పోరాటం చేస్తున్నారని, నేడు జరిగిన నిరసన ప్రదర్శన, ధర్నా అంతం కాదు అరంభమేనని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మంత్రులు సీతక్క, పొన్నం ప్రభాకర్, ప్రభుత్వ సలహాదారులు షబ్బీర్‌అలీ, వేం నరేం దర్‌రెడ్డి, ఎంపి ఎం.అనిల్‌కుమార్‌యాదవ్, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, సీనియర్ నాయకులు దానం నాగేందర్, శంకర్, గణేష్, చిన్నారెడ్డి, బల్మూరి వెంకట్, మల్లేశం, సంపత్‌కుమార్, శ్రీశైలంగౌడ్, ఉమ్మడి ఆ ంధ్రప్రదేశ్ అధికారిక యూత్ కాంగ్రెస్ మాజీ అధికార ప్రతినిధి డాక్టర్ పి.వి.రవిశేఖర్‌రెడ్డి, సునీతారావు, రోహిన్‌రెడ్డి, శివశరణ్, స్వామి తదితరులు పాల్గొన్నారు.

## కేంద్ర బడ్జెట్లో విద్యారంగానికి మొండిచెయ్యి

### నిధుల కోతకు నిరసనగా ఆందోళనలకు సిద్ధమైన ఎస్ఎఫ్ఐ

**హైదరాబాద్, ఫిబ్రవరి 2, ప్రభాతవార్త:** కేంద్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన బడ్జెట్‌లో విద్యారంగానికి మొండి చేయి చూపిందని భారత విద్యార్థి ఫెడరేషన్(ఎస్ఎఫ్ఐ) తెలంగాణ రాష్ట్ర కమిటీ తీవ్రంగా విమర్శించింది. విద్యను కార్పోరేటీకరణ చేస్తూ.. ప్రైవేటు రంగానికి ధారదత్తం చేయడానికి బడ్జెట్‌లో చర్యలు తీసుకుందని సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఆర్ఎల్ మూర్తి, రాష్ట్ర కార్యదర్శి టి నాగరాజు విమర్శించారు. పీఎం పోషన్ పథకం (మధ్యాహ్న భోజన పథకం) కూడా అత్యంత తక్కువ నిధులు కేటాయించారని అన్నారు. జూన్ 2024 లో వచ్చిన పోషన్ ట్రాకర్ డేటా ప్రకారం.. భారతదేశంలో 17 శాతం (2.7 కోట్ల మంది పిల్లలు) తక్కువ బరువుతో, 36 శాతం మంది మందబుద్ధి, 6 శాతం మంది ఎలాంటి అవకాశం అందకుండా వృధాగా ఉన్నారని వెల్లడించింని గుర్తు చేశారు. ఇప్పటికే పాఠశాల విద్యకు దేశంలో నిధుల కొరత తీవ్రంగా వేధిస్తుందన్న వారు.. పాఠశాల విద్యకు రూ. 78,572 కోట్లకు నిధుల కేటాయింపు చేశార న్నారు. ప్రైవేటు రంగంలో పరిశోధకులు కోసం ఈ బడ్జెట్లో కేటాయింపులు పెరిగాయన్నారు. ఉన్నత విద్య కోసం రూ. 50077.95 కోట్లను కేటాయించారన్నారు. ఈ ఏడాది బడ్జెట్‌లో ఉన్నత విద్య వాటా 1 శాతం కంటే తక్కువగా ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. దేశంలో ఉన్నత విద్యను అభివృద్ధి చేయకపోవడంతో దేశంలోని విద్యార్థులు అమెరికా, ఆస్ట్రేలియా, జార్జియా, చైనా, యూకే వంటి దేశాలకు వలసలు పోతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో బీజేపీ ఇచ్చిన హామీలైన జిల్లాకో నవోదయ విద్యాలయం, సైనిక పాఠశాల, ఏకలవ్య పాఠశాల, ములుగు ట్రైబల్ యూనివర్శిటికి నిధులు కేటాయింపు చేయలేదన్నారు.

## బిసి కులగణనపై చట్టం చేయాలి

### రిజర్వేషన్ల పెంపుపై సమావేశం ఏర్పాటు చేయాలి

### సిఎం రేవంత్‌కు జాజుల బహిరంగ లేఖ

**హైదరాబాద్, ఫిబ్రవరి 2, ప్రభాతవార్త:** రాష్ట్ర వ్యాప్తంగా సేకరించిన కులగణన లెక్కలను తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం ప్రజల ముందు బహిర్గత పరిచాలని బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్ డిమాండ్ చేశారు. కులగణన లెక్కలపై బీసీ సంఘాలు, మేధావులతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమావేశం ఏర్పాటు చేయాలన్నారు. ఈ మేరకు సీఎం రేవంత్ రెడ్డికి ఆయన ఆదివారం బహిరంగ లేఖ విడుదల చేశారు. రాష్ట్రంలో కులగణన లెక్కలను క్రోడికరించి డెడికేషన్ కమిషన్ ద్వారా రాష్ట్ర ప్రభుత్వం సేకరించిదని.. కానీ ఇప్పుడు మంత్రివర్గ ఉప సంఘం అంటూ హడావిడి చేస్తూ గందరగోళ స్థితిలో నిర్ణయాలు తీసుకోవద్దని సూచించారు. ఎలాంటి న్యాయపరమైన చిక్కులు రాకుండా చట్టపరమైన అవరోధాలు లేకుండా ఉండాలంటే బీసీ నిష్ణాతులు, అఖిలపక్ష పార్టీల నేతలు, బీసీ సంఘాలతో రాష్ట్ర ముఖ్యమంత్రి తక్షణమే ఉన్నత స్థాయి సమావేశాన్ని ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. పత్రికల్లో హెడ్ లైన్ల కోసం.. డెడ్ లైన్లు పెడితే బీసీ రిజర్వేషన్లు పెరగవని, బీసీ రిజర్వేషన్లు పెరగాలంటే తమిళనాడు రాష్ట్రం తరహాలో రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక అసెంబ్లీ సమావేశం ఏర్పాటు చేసి .. అసెంబ్లీలో చట్టం చేసి కేంద్ర ప్రభుత్వానికి, పార్లమెంటుకు నివేదించాలని శ్రీనివాస్ గౌడ్ డిమాండ్ చేశారు. పార్లమెంటుకు నివేదించే క్రమంలో బీసీ కులగణన జనాభా లెక్కలు సంఖ్యలు, అంకెలు మొత్తం శాస్త్రీయ బద్ధంగా న్యాయబద్ధంగా శాసన ప్రక్రియ ద్వారా పకడ్బందీగా నిర్వహించాలన్నారు. ఈ నెల 2న డేడికేషన్ కమిషన్ రిపోర్టు, 3న తారీఖున మంత్రివర్గ ఉప సంఘ సమావేశం, 5న అసెంబ్లీ సమావేశాలు పెట్టి హడావిడిగా గందరగోళ పరిస్థితిలో నిర్ణయాలు తీసుకుంటే బీసీ రిజర్వేషన్ల విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వం చేతులు కాల్చుకోక తప్పదని హెచ్చరించారు. కులగణనపై రాష్ట్ర మంత్రివర్గ ఉప సంఘం ఇప్పటివరకు ఎవరితోనూ చర్చించలేదని, బీసీ సంఘాలు, బీసీ మేధావులు, న్యాయ నిపుణులతో చర్చించకుండా మంత్రివర్గ ఉప సంఘం నిర్ణయాలు ఎలా తీసుకుంటారని జాజుల ప్రశ్నించారు. బీసీలను మభ్యపెట్టడానికి, మోసగించడానికి ఎలాంటి ప్రయత్నం చేసినా.. కాంగ్రెస్ రాజకీయంగా భారీ మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుందన్నారు.

## మత వైషమ్యాలను వ్యాప్తి చేస్తోన్న పాలకులు

### అఖిల భారత కార్మిక సంఘాల సమాఖ్య రాష్ట్ర సదస్సు

**హైదరాబాద్ (చిక్కడపల్లి), ఫిబ్రవరి 2, ప్రభాతవార్త:** అఖిల భారత కార్మిక సంఘాల సమాఖ్య ఆధ్వర్యంలో ఆదివారం బాగ్‌లింగంపల్లి సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో తెలంగాణ రాష్ట్ర కార్యవర్గం ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర కార్మిక సదస్సు తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు మోడం మల్లేశం అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య వక్తలు జస్టిస్ చంద్రకుమార్ హాజరై మాట్లాడారు. సమాజంలో ఉన్నటువంటి అన్ని రకాల ఉత్పత్తులను చేసేది కార్మిక వర్గం మాత్రమే, ఆ ఉత్పత్తి కార్మిక వర్గ శ్రమ ద్వారానే జరుగుతుంది. స్వాతంత్రం వచ్చి కొన్ని సంవత్సరాలైనా ఆ రోజు నుండి ఈరోజు వరకు ఎలాంటి మార్పు రాలేదు. ఆరోజు స్వతంత్రం కోసం ఏ ఆకాంక్ష తో పాల్గొని ప్రాణాలు వదిలారో, తెలంగాణ సాయుధ పోరాటం సైతం పోరాటాలు జరిగాయని, వాటి స్ఫూర్తితో ప్రస్తుత పరిస్థితులలో అదేవిధంగా ఐక్య ఉద్యమాలు చాలా అవసరం అని, కేంద్ర ప్రభుత్వం ప్రస్తుతం కేంద్ర బడ్జెట్ ప్రకటనలో పేద ప్రజలకు జిఎస్‌టితో కొంత ఉపశమనం జరిగిందని చెప్పన్నటువంటి మాటలు విడ్డూరంగా ఉన్నాయన్నారు. బడాబడా పారిశ్రామికవేత్తల కోట్లాది రూపాయల బ్యాంకు రుణాలను రద్దుచేసి ప్రజల పైన అదనపన్నులు విధించి ఆ పన్నుల రాబడితో రద్దు చేసిన బ్యాంకు రుణాల లోటును పొడుస్తున్నారని, కార్మికుల పైన శ్రమ భారాన్ని పెంచుతూ కార్మిక వర్గానికి గతంలో ఉన్న ప్రయోజనాలను అన్నింటిని రద్దు చేస్తున్నారన్నారు. మోడీ ప్లస్ ఇతర కేంద్ర పాల కులు ఒక పథకం ప్రకారం భారత సమాజంలో మత వైషమ్యాలను వ్యాప్తి చేస్తున్నారన్నారు. ఇంకా ఈ సదస్సును ఉద్దేశించి కేయూ రిటైర్డ్ ప్రొఫెసర్ శ్రీ వినాయక రెడ్డి గారు ఏఐఎఫ్టియు న్యూ అధ్యక్షులు కామ్రేడ్ గుర్రం విజయకుమార్, ఏఐకేఎంకేఎస్ నాయకులు కామ్రేడ్ ప్రసాద్ అన్న, ఏఐఎఫ్టీయూ న్యూ కేంద్ర కమిటీ నాయకులు కామ్రేడ్ గణేష్ పండా,జె కిషోర్ బాబు, తెలంగాణ రైతు కూలీ సంఘం రాష్ట్ర కార్యదర్శి ఉప్పలయ్య తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణలోనూ ఉమ్మడి పౌరస్మృతి అమలుచేయాలి

### మాజీ గవర్నర్ సిహెచ్ విద్యాసాగర్‌రావు సూచన

**హైదరాబాద్ (తార్నాక), ఫిబ్రవరి 2, ప్రభాతవార్త :** ఉజ్వల భవిష్యత్తు వైపు పయనిస్తున్న భారత దేశ సామాజిక పురోగతి, అభివృద్ధికి ఉమ్మడి పౌర స్మృతి నైతిక ఆవశ్యకత ఉన్నదని, ఉత్తరాఖండ్ రాష్ట్రం దేశంలో మొదటి రాష్ట్రంగా అమలు చేస్తుందని, తెలంగాణ రాష్ట్రం కూడా ఉమ్మడి పౌర స్మృతిని అమలు చేసి దేశంలో రెండవ రాష్ట్రంగా నిలువాలని మహారాష్ట్ర మాజీ గవర్నర్ సిహెచ్. విద్యాసాగర్ రావు ఆకాంక్షించారు. ఆదివారం ఉస్మానియా యూనివర్సిటీ, పీజీఆర్ఆర్‌సీడీ, సెమినార్ హాల్లో "విజన్ 2047 ప్రొఫెషనల్స్ ఫౌండేషన్" ప్రారంభసభలో మాజీ గవర్నర్ సిహెచ్. విద్యాసాగర్ రావు, రాజ్యసభ సభ్యులు డా. కె. లక్ష్మణ్ ముఖ్యతిథులుగా, కర్ణాటక సెంట్రల్ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ ప్రొ. బట్టు సత్యనారాయణ గౌరవ అతిథిగా, బీజేపీ హైదరాబాద్ జిల్లా అధ్యక్షులు డా. ఎన్. గౌతమ్ రావు, ప్రముఖ విద్యావేత్తలు ప్రొ. సి. విష్ణు వర్ధన్ రెడ్డి, కటకం మధుకర్, సామాజికవేత్త కొండా లక్షికాంత్ రెడ్డి లు ప్రత్యేక అథితులుగా పాల్గొనగా "విజన్ 2047 ప్రొఫెషనల్స్ ఫౌండేషన్" ప్రధాన కార్యదర్శి డా. పుట్ట పాండు రంగయ్య స్వాగ తం పలుకగా, అధ్యక్షులు డా. జి. హరిచరణ్ అధ్యక్షత వహించారు. ఈ సంద ర్భంగా సిహెచ్. విద్యా సాగర్ రావు 'విజన్ 2047 ప్రొఫెషనల్స్ ఫౌం డేషన్'ను ప్రారం భించి మాట్లాడుతూ ప్రధాని నరేంద్ర మోడీ నేతృత్వం లో భారత దేశం దూసుకు పోతుందని, అభివృద్ధి, సంక్షే మంతో పాటు అన్ని రంగాల్లో ప్రపంచ అగ్ర దేశాలతో పోటీ పడుతుందన్నారు. వైద్యు లు, ప్రొఫెసర్లు, మేధావులతో ఏర్పాటుచేసిన 'విజన్ ప్రొఫెషనల్స్ ఫౌండేషన్' స్వచ్ఛంద సంస్థ అవినీతి నిర్మూలన, విద్య, ఆరోగ్య నాణ్యత కోసం కృషి చేయాలనీ సిహెచ్. విద్యాసాగర్ రావు కోరారు. డా. కె.లక్ష్మణ్ మాట్లాడుతూ ఉన్నత విద్యావంతులు 'విజన్ 2047 ప్రొఫెషనల్స్ ఫౌండేషన్' స్వచ్ఛంద సంస్థ ను ఏర్పాటు చేయడం అభినందనీయం అన్నారు.

అభివృద్ధి చెందిన దేశంగా భారతదేశం నిలువాలని ప్రధాని మోడీ కలలను వాస్తవంలోకి తీసుకరావడానికి వికసిత్ భారత్ 2047 అనే డైనమిక్ వేదికపై 'విజన్ 2047 ప్రొఫెషనల్స్ ఫౌండేషన్' వంటి స్వచ్ఛంద సంస్థలు, ప్రజ లందరూ భాగస్వాములై సమ్మిళిత, ప్రగతిశీల భారతదేశాన్ని నిర్మించ డానికి సమిష్టి కృషి చేయాలనీ డా. లక్ష్మణ్ కోరారు. ప్రొ. బట్టు సత్యనారాయణ మా ట్లాడుతూ ప్రధాని నరేంద్ర మోదీ ప్రభుత్వం ప్రవేశపెట్టిన నూతన జాతీయ విద్యావిధానం వంటి విద్యా సంస్కరణలు నైపుణ్య అభివృద్ధి ఆవిష్కరణలకు ప్రాధాన్యత నిస్తాయన్నారు.




ఒయులో విజన్-2047 ప్రొఫెషనల్స్ ఫౌండేషన్‌ను ప్రారంభిస్తున్న మాజీ గవర్నర్ విద్యాసాగర్ రావు, చిత్రంలో ఎంపి డా.లక్ష్మణ్, విసి బట్టు సత్యనారాయణ తదితరులు

## మన దేశ ఆహార ఉత్పత్తులు పెరగాలి

### మన జిడిపి గతంలో 33 శాతం ఉండేది:

### జమ్మూకాశ్మీర్ లెఫ్టినెంట్ గవర్నర్ మనోజ్ సిన్హా




కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న జమ్మూకాశ్మీర్ లెఫ్టినెంట్ గవర్నర్ మనోజ్ సిన్హా తదితర ప్రముఖులు

**హైదరాబాద్ (తార్నాక), ఫిబ్రవరి 2, ప్రభాతవార్త:** ఆహార ఉత్పత్తులు ఇతర దేశాలపై ఆధార పడకుండా మనదేశంలోనే ఉత్పతి చేసేదిశగా శాస్త్ర వేత్తలు కృషి చేయాలని జమ్మూకాశ్మీర్ లెఫ్టినెంట్ గవర్నర్ మనోజ్ సిన్హా పేర్కొన్నారు. తార్నాక ఐఐసీటీలో ఘనంగా బనార్ హిందు విశ్వ విద్యాలయం(భూహెచ్‌యూ) వ్యవస్థాపక దినోత్సవ వేడుకలు మహా మన మలవీయ మిషన్, భూ అలుమ్మీ అసోసి యేషన్ ఆధ్వ ర్యంలో ఆదివారం ఘనంగా నిర్వ హించారు. ఈ వేడుకలకు ముఖ్య అతిథులుగా పాల్గొన్న లెఫ్టినెంట్ గవర్నర్ మనోజ్ సిన్హా భూ పూర్వవిద్యార్థులతో కలిసి వేడుకలను ప్రారం భించారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లా డుతూ మహామన మాల వీయ మిషన్ సేవలను కొనియాడారు. 11 వ శతాబ్దానికి పూర్వ మన జీడీపీ 26 శాతం నుంచి 33 శాతం ఉండేదని స్వాతంత్ర్యం వచ్చే సమయానికి అది 4 శాతానికి తగ్గిందన్నారు. సైన్స్ అండ్ టెక్నాలజీ, ఆత్మనిర్భర్‌తో 2023 సంవత్సరంలో తిరిగి మన జీడీపి 15 శానికి పెరిగిందన్నారు. దేశంలోనే తొలి గురుకుల విశ్వవిద్యాలయంగా బీహెచ్‌ఎయూ ఏర్పడిందని గుర్తు చేశారు. ఈ వర్సిటీ ద్వారా ఉన్నత విద్యకు సంబంధించిన అన్ని విభాగాలు ఒకే గొడుగు కిందికి వచ్చాయని చెప్పారు. సమాజ అభివృద్ధిలో విద్య, ఆరోగ్యం, వ్యవసాయం కీలక పాత్ర పోషిస్తాయని వివరించారు. దేశంలో ఆహారభద్రత కీలకంగా మారిందని చెప్పారు. గ్రామీణ భారతంలో యాభై శాతానికి పైగా ప్రజల్లో పోషకాహార లోపం ఉందని అన్నారు. దానిని అధిగమించేందుకు కృషి చేయాల్సిన అవసరం ఉందని అభిప్రాయపడ్డారు. దేశం స్వయంసమృద్ధి సాధించేందుకు కేంద్రీయ పరిశోధన సంస్థలు కృషి చేయాలని సూచించారు. దేశ ఆర్థిక స్థితి పెరగాలంటే సైన్స్ అభివృద్ధి జరగాలని అన్నారు. దేశంలో వర్సిటీల స్థాయి తగ్గిపోతోందని, వర్సిటీలను అభివృద్ధి చేసేందుకు ప్రభుత్వాలు కట్టుబడి ఉండాలని సూచించారు. గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న సమస్యలకు సంబంధించి స్టార్టప్‌లు ప్రారంభిస్తే ఆ సమస్యలకు తగిన పరిష్కారం లభిస్తుందని అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో మాలవ్య మిషన్ జాతీయ అధ్యక్షుడు హరిశంకర్ సింగ్, సెక్రెటరీ జనరల్ డాక్టర్ వేదప్రకాష్ సింగ్, మాజీ అధ్యక్షుడు ప్రభునారాయణ్ తదితరులు పాల్గొన్నారు.

## కేంద్ర బడ్జెట్‌కు వ్యతిరేకంగా 10న ఇందిరాపార్క్ వద్ద మహాధర్నా

**హైదరాబాద్ (చిక్కడపల్లి), ఫిబ్రవరి 2, ప్రభాతవార్త:** కార్పొరేట్ అనుకూల కేంద్ర బడ్జెట్‌కు వ్యతిరేకంగా తెలంగాణ ప్రజా సంఘాల పోరాట వేదిక రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో ఈ నెల 10న నగరంలోని ఇందిరాపార్క్ దగ్గర మహాధర్నా కార్యక్రమాన్ని నిర్వహిస్తామని తెలంగాణ ప్రజా సంఘాల పోరాట వేదిక రాష్ట్ర కన్వీనర్ ఎస్.వీరయ్య వెల్లడించారు. ఆదివారం బాగ్‌లింగంపల్లి సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో జరిగిన మీడియా సమావేశంలో వివ రాలు వెల్లడించారు. రూ.50,65,345 కోట్లతో 2025-26 కేంద్ర బడ్జెట్‌ను ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ పార్లమెంట్‌లో ప్రవేశపెట్టింది. గత బడ్జెట్ కంటే సుమారు రూ.3 లక్షల కోట్లు ఈ బడ్జెట్‌లో అదనంగా కేటాయించినా జిడిపి లోటు 4.4గా చూపడం ఆర్థిక వ్యవస్థపై ప్రతికూల ప్రభావం పడనున్నదని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో కేంద్ర బడ్జెట్‌ను తెలంగాణ రాష్ట్రంలోని ప్రజలు తీవ్రంగా వ్యతిరేకించాలని పిలుపునిచ్చారు. ఈ బడ్జెట్ ప్రతిపాదనలకు వ్యతిరేకంగా ఫిబ్రవరి 10న సంఘాల ఆధ్వ ర్యంలో హైదరాబాద్ లో జరిగే మహాధర్నా కార్యక్రమంలో వేలాదిగా పాల్గొనాలని కోరారు.

సిఐటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాలడుగు భాస్కర్, రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టి. సాగర్, వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్. వెంకట్రాములు మాట్లా డుతూ సూక్ష్మ చిన్న, మధ్యతరహా పరిశ్రమల్లో ఉపాధి కల్పన, కార్మిక భద్రతకు సంబంధించిన అంశాలు ఈ బడ్జెట్‌లో ప్రతిపాదించకపోవడం అ న్యాయం అని అన్నారు. ఆదివాసి గిరిజన సంఘం రాష్ట్ర నాయకులు బం డారు రవికుమార్, గిరిజన సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్ శ్రీరామ్ నాయక్, డివైఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి అనగంటి వెంకటేష్, పట్నం రాష్ట్ర కార్యదర్శి డీజీ నరసింహారావు, ప్రజా నాట్యమండలి రాష్ట్ర కార్యదర్శి కట్టా నరసింహ, డిజిటల్ మీడియా ఫెడరేషన్ రాష్ట్ర నాయకులు సుందర్ మాట్లాడుతూ...బీమా రంగంలో ఎఫ్‌డిఐలు 74 శాతం నుండి 100 శాతం పెంచడం జాతీయ బీమా సంస్థలను బలహీనం చేయడమేనని, ఆర్థిక సంస్కరణలు అమలు చేసే రాష్ట్రాలకే కేంద్రం సహకరిస్తామని బడ్జెట్‌లో ప్రకటించడం ఫెడరల్ స్ఫూర్తికి విఘాతమని వారు మండిపడ్డారు. ఈ బడ్జెట్ సాధారణ ప్రజలు, కార్మికవర్గంపై రానున్న రోజుల్లో మరిన్ని భారాలు మోపి ఉపాధి కల్పన స్థాయిలను మరింత క్షీ ణింపజేస్తుందని అన్నారు. మధ్యతరగతికి రూ.12 లక్షల వరకు పన్ను మినహాయింపును బడ్జెట్‌లో ప్రకటించినా, పాత పద్ధతిలో ఎటువంటి మార్పులను ప్రస్తావిం చకపోవడం మధ్యతరగతి ప్రజలకు నష్టం. అదే సమయంలో సంపద పన్ను 3 శాతానికి తగ్గించి మధ్యతరగతిపై ఆదాయపు పన్ను విధింపు ధనవంతులకు లబ్ధి చేకూర్చడమే. పెన్షన్ రంగానికి నిధులు పెంచకపోవడం, స్థూలంగా 10 సంవత్సరాలు బిజెపి ప్రభుత్వ కార్పొరేట్ విధా నాలు, సంపన్నుల ప్రయోజనాలే ప్రాధాన్యతనిచ్చి ప్రవేశపెట్టిన 2025 26 కేంద్ర బడ్జెట్‌ను తెలంగాణ యావత్తూ తీవ్రంగా నిరసించాలని తెలంగాణ రాష్ట్ర కమిటీ కోరింది.



వివరాలు వెల్లడిస్తున్న తెలంగాణ ప్రజా సంఘాల పోరాట వేదిక రాష్ట్ర కన్వీనర్ ఎస్.వీరయ్య

## మహిళల ప్రపంచ కప్‌ను గెలుచుకున్న టీమిండియా జట్టుకు సిఎం అభినందన

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి,హైదరాబాద్, ఫిబ్రవరి 2:** వరుసగా రెండోసారి అండర్-19 మహిళల ప్రపంచ కప్‌ను గెలుచుకున్న టీమిండియా జట్టును ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి అభినందించారు. ఫైనల్ మ్యాచ్‌లో అద్భుతమైన ఆటతో టీమిండియా అమ్మాయిల జట్టు విజయంలో కీలక పాత్ర పోషించిన తెలంగాణ బిడ్డ గొంగడి త్రిషకు ముఖ్యమంత్రి ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు. మలేషియాలో సౌతాఫ్రికాతో జరిగిన ఫైనల్ మ్యాచ్‌లో విజయం సాధించి ఇండియా విశ్వ విజేతగా నిలిచింది. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాచలానికి చెందిన త్రిష ఆల్ రౌండ్ ప్రతిభతో అదరగొట్టే ఆటను ప్రదర్శించారని పేర్కొన్నారు. దూకుడుగా ఆడి చివరి వరకు నిలబడి సత్తా చాటారని అన్నారు. టోర్నీలో అత్యధిక పరుగులు సాధించి ప్లేయర్ ఆఫ్ ది టోర్నీగా నిలిచారని అన్నారు. త్రిష లాంటి క్రీడాకారులు రాష్ట్రానికి గర్వ కారణమని ముఖ్యమంత్రి అభిప్రాయపడ్డారు. త్రిష మరింతగా రాణించి భవిష్యత్తులో టీమిండియా సీనియర్ జట్టులో చోటు దక్కించుకోవాలని సీఎం రేవంత్‌రెడ్డి ఆకాంక్షించారు. అద్భుతమైన క్రీడా నైపుణ్యమున్న యువతీ యువకులను రాష్ట్ర ప్రభుత్వం ప్రోత్సహిస్తుందని సీఎం భరోసా ఇచ్చారు.

## రేవంత్‌రెడ్డి పాలనలో మైనార్టీలకు తీవ్ర అన్యాయం


### మాజీ హోంమంత్రి మహమూద్ అలీ

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, ఫిబ్రవరి 2:** సిఎం రేవంత్ రెడ్డి పాలనలో మైనార్టీలకు తీవ్ర అన్యాయం జరుగుతుందని మాజీ హోం మంత్రి, బిఆర్ఎస్ ఎమ్మెల్సీ మహమూద్ అలీ తీవ్రస్థాయిలో మండిపడ్డారు. తెలంగాణ భవన్‌లో ఆదివారం ఆయన మీడియాతో మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడానికి అనేక హామీలు ఇచ్చిందని, కానీ ఏ ఒక్క హామీ కూడా పూర్తిగా అమలు కాలేదని పేర్కొన్నారు. మైనారిటీ డిక్లరేషన్ ప్రకటించి మర్చిపోయారని, మైనార్టీల ఓట్లు వేసుకోని మోసం చేశారని అన్నారు. కెసిఆర్ మైనారిటీలకు అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి, అమలు చేశారని తెలిపారు. మైనారిటీ రెసిడెన్షియల్ స్కూల్స్ ఏర్పాటు చేశారని, మైనారిటీలకు డబుల్ బెడ్ రూమ్ ఇళ్ళు ఇచ్చారని గుర్తు చేశారు. కాంగ్రెస్ పార్టీ ఇందిరమ్మ ఇళ్ళు ఇస్తామని ఇవ్వడం లేదని, మైనారిటీ విద్యార్థులకు మౌలానా అబుల్ కలాం ఆజాద్ పేరుతో ప్రోత్సాహకాలు ఇస్తామని అమలు చేయడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో కాంగ్రెస్, టిడిపి రాష్ట్రాన్ని పాలించినా కెసిఆర్ సిఎం అయ్యాక మైనారిటీలకు మేలు జరిగిందని చెప్పారు. కెసిఆర్ గంగా, జమునా తెహజీబ్‌లా పరిపాలన చేశారని మహమూద్ అలీ పేర్కొన్నారు. కెసిఆర్ మైనారిటీలకు సబ్సిడీ ఇచ్చారని, రేవంత్ రెడ్డి వచ్చాక ఒక్క రూపాయి మైనారిటీలకు సబ్సిడీ ఇవ్వలేదని, ఉర్దూ డిఎస్‌సి నిర్వహించడం లేదని పేర్కొన్నారు. కెసిఆర్ ఉర్దూను తెలంగాణ రెండవ అధికార భాషగా ప్రకటించారని, సెట్విన్ ద్వారా ముస్లింలకు ట్రైనింగ్ ఇచ్చి ఉద్యోగాలు ఇచ్చేవారని, కెసిఆర్ హయాంలో పాతబస్తీ అభివృద్ధి జరిగిందని తెలిపారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక ముస్లిం, మైనారిటీలపై దాడులు పెరిగాయని, రేవంత్ రెడ్డి పాలనలో రైతులు, ప్రజలు పరేషాన్‌లో ఉన్నారని ఆందోళన వ్యక్తం చేశారు. కెసిఆర్ సెక్యూలర్ లీడర్ అని, కాంగ్రెస్ పార్టీ సెక్యులర్ పార్టీనా లేదా అనేది రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ చెప్పాలని అడిగారు. ఇది రేవంత్ రెడ్డి పాలనలాగా లేదు అని, మోదీ పాలనలా ఉందని విమర్శించారు. రేవంత్ రెడ్డి మోడీ,అమిత్‌షాను అనుసరిస్తున్నారని మహమూద్ అలీ పేర్కొన్నారు.

## 25 వరకు జెఇఇ మెయిన్ ఫేజ్-2 దరఖాస్తులు

### ఏప్రిల్ 1 నుంచి 8 వరకు పరీక్షలు

**హైదరాబాద్, ఫిబ్రవరి 2, ప్రభాతవార్త:** దేశంలోని ట్రిపుల్ ఐటీ, ఎన్ఐటీల్లో బీటెక్ కోర్సుల్లో ప్రవేశాల కోసం జాతీయ స్థాయిలో నిర్వహించే జాయింట్ ఎంట్రన్స్ ఎగ్జామినేషన్(జేఈఈ)-2025 మెయిన్ ఫేజ్-2 దరఖాస్తుల ప్రక్రియ ప్రారం భమైంది. అయితే దరఖాస్తుల ప్రక్రియ జనవరి 31 నుంచి ప్రారంభిస్తామని నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ(ఎన్‌టీఏ) ప్రక్రటించినప్పటికీ ఒక రోజు ఆలస్యంగా ఈ నెల 1(శనివారం) రాత్రి నుంచి ప్రారంభమైంది. దీంతో ఈ నెల 24 వరకు ఉన్న దరఖాస్తు గడువును కాస్త ఈ నెల 25 వరకు పొడిగిస్తున్నట్టు ఎన్‌టీఏ ప్రకటించింది. జేఈఈ మెయిన్ ఫేజ్-2 పరీక్షలను ఏప్రిల్ 1 నుంచి 8 వరకు నిర్వహించనున్నారు. జేఈఈ మెయిన్ ఫేజ్-1లోనే రెండు విడతలకు దరఖాస్తు చేసుకున్నవారు .. మరోసారి దరఖాస్తు చేయాల్సిన అవసరం లేదు. కేవలం మొదటి విడతకు మాత్రమే గతంలో దరఖాస్తు చేసుకున్న వారు మాత్రమే రెండో విడత జేఈఈ మెయిన్ పరీక్షలకు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. అయితే జేఈఈ మెయిన్ ఫేజ్-1 పరీక్షలు ప్రశాంతంగా ముగిశాయి. దేశంతోపాటు ఇతర దేశాల్లో కలిపి 598 పరీక్షా కేంద్రాల్లో 284 నగరాల్లో పరీక్షను నిర్వహించారు. దేశ వ్యాప్తంగా 13,78,232 మంది దరఖాస్తు చేసుకోగా.. వారిలో 13,00,273 మంది పరీక్షలకు హాజరయ్యారు.



బిల్డర్ వేణుగోపాల్‌రెడ్డి కుటుంబసభ్యులను పరామర్శిస్తున్న మాజీమంత్రి హరీశ్‌రావు, కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే వివేకానంద్ తదితరులు

## బిల్డర్ వేణుగోపాల్‌రెడ్డి ఆత్మహత్య ప్రభుత్వ హత్యే: మాజీమంత్రి హరీశ్‌రావు

**హైదరాబాద్ (పేట్ బషీరాబాద్), ఫిబ్రవరి 2, ప్రభాతవార్త:** బిల్డర్ వేణుగోపాల్ రెడ్డి ఆత్మహత్య ముమ్మాటికి ప్రభుత్వ హత్యేనని మాజీమంత్రి హరీశ్‌రావు అన్నారు. హైడ్రా ఏర్పాటు రియల్ ఎస్టేట్ రంగం కుదేలుతో అప్పుల పాలైన కొంపల్లికి చెందిన బిల్డర్ వేణుగోపాల్ రెడ్డి ఆత్మహత్యకు పాల్పడగా, ఆదివారం మాజీ మంత్రి హరీశ్‌రావు, కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ కొంపల్లిలోని వేణుగోపాల్ రెడ్డి నివాసంలో వారి కుటుంబ సభ్యులను పరామర్శించి తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. అనంతరం విలేకరుల సమావేశంలో మాజీ మంత్రివర్యులు హరీష్ రావు, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్‌లు మాట్లాడుతూ బిల్డర్ వేణుగోపాల్ రెడ్డి ఆత్మహత్య ప్రభుత్వ హత్యేనని, ప్రభుత్వ అసమర్థ పాలన అనాలోచిత నిర్ణయాలతోనే రాష్ట్రంలో రియల్టర్లు, బిల్డర్ల ఆత్మహత్యలు పెరిగాయన్నారు. పిల్లల పెళ్లిళ్ల కోసం, చదువుల కోసం, ఆపదలో ఉన్న వారు అమ్ముకుందామంటే ప్లాట్లు అమ్ముడుపోని దుస్థితి నెలకొంది. గత పదేళ్ల కాలంలో బిఆర్ఎస్ అధినేత కెసిఆర్ రియల్ ఎస్టేట్ రంగంలో దేశం మొత్తం తెలంగాణ వైపు చూసేలా, విదేశీ సంస్థలు పెట్టుబడులు పెట్టేలా హైదరాబాద్‌ను పెట్టుబడులకు స్వర్గధామంగా మారిస్తే, నేడు కాంగ్రెస్ పాలకులు మాత్రం వారి అనాలోచిత నిర్ణయాలతో ప్రజలను భయపెట్టే విధంగా హైడ్రాను ఏర్పాటుచేసి పెట్టుబడులు ముంబై, నోయిడా, బెంగుళూరు వంటి ప్రాంతాలకు తరలిపోయే విధంగా రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని దిగజార్చారు. బిల్డర్ వేణుగోపాల్ రెడ్డి ఆత్మహత్యతో వారి కుటుంబ సభ్యులు దిక్కుతోచని పరిస్థితిలో ఉంటే ప్రభుత్వం కానీ, బిల్డర్ అసోసియేషన్ సభ్యులు ఎవరు వేణుగోపాల్‌రెడ్డి కుటుంబాన్ని జీవితాంతం పరామర్శిం చకపోవడం బాధాకరం. రేవంత్ రెడ్డి రియల్ ఎస్టేట్ అంటే నాకు బాగా తెలుసు అని మాటల్లో చెప్పడం కాదు, మీరు వచ్చి వేణుగోపాల్ రెడ్డి కుటుం బంతో మాట్లాడండి, వారి కష్టాన్ని అర్థం చేసుకోండి, భవిష్యత్తులో మిగతా బిల్డర్లకు ఈ పరిస్థితి రాకుండా చర్యలు చేపట్టండి. బడబడ బిల్డర్‌లతో సమావేశాలు నిర్వహించి రియల్ ఎస్టేట్ అంతా బాగానే ఉందని చెప్పడం కాదు, చిన్నచిన్న బిల్డర్‌లతో మాట్లాడండని అన్నారు. బిల్డర్ వేణుగోపాల్ రెడ్డి కుటుంబానికి బిఆర్ఎస్ పార్టీ అండగా ఉంటుందని తెలిపారు.

# 'లైలా' సాంగ్ విడుదల

మాస్ కా దాస్

విశ్వక్సేన్ యూనిక్ రొమాంటిక్ యాక్షన్ ఎంటర్టైనర్ లైలా ఎక్సయిటింగ్ ప్రమోషనల్ కంటెంట్‌తో స్ట్రాంగ్ బజ్ క్రియేట్ చేస్తోంది. విశ్వక్సేన్ సోను మోడల్, లైలాగా రెండు డిఫరెంట్ లుక్స్‌లో కనిపించడం చాలా క్యురియాసిటీ పెంచింది. ఈ చిత్రానికి రామ్ నారాయణ్ దర్శకత్వం వహించారు. షైన్ స్క్రీన్స్ బ్యానర్‌పై సాహు గారపాటి నిర్మించారు. టీజర్, మొదటి రెండు పాటలకు ట్రెమండస్ రెస్పాన్స్ వచ్చింది. థర్డ్ సింగిల్ ఓహో రత్తమ్మ విడుదలైంది. లియోన్ జేమ్స్ కంపోజ్ చేసిన ఓహో రత్తమ్మ అందరినీ అలరించే మాస్ ఫీస్ట్ అందిస్తుంది. ట్రాక్ థ్రింపింగ్ టెంపో ప్రారంభం నుండి ముగింపు వరకు హై ఎనర్జీ ఇచ్చింది. పెంచల్ దాస్, మధుప్రియల జానపద శైలి వోకల్స్ ఈ పాటకు మరింత ఆకర్షణ తీసుకొచ్చాయి, పెంచల్ దాస్ రూరల్, మాస్ సాహిత్యాన్ని అందించారు. సోషల్ మీడియా సెన్సేషనల్ ట్రాక్ కోయారే కోయ్ కోయ్ చేర్చడం పాటకు ఎక్స్ట్రా ఎంటర్‌టైన్మెంట్ ని యాడ్ చేసింది. విశ్వక్‌సేన్ ట్రెడిషనల్ నుంచి అల్ట్రాస్టైలిష్ వరకు వివిధ రకాల లుక్స్‌తో ఆకట్టుకున్నారు. పాటకు డైనమిక్ ఎనర్జీని యాడ్ చేశాడు. అతని డ్యాన్స్ మూమెంట్స్ ఎలిగెంట్‌గా వున్నాయి. ఆకాంక్ష శర్మ తన గ్లామర్‌తో ఆకట్టుకుంది. సెట్టింగ్‌లు థీమ్‌కు పర్ఫెక్ట్‌గా మ్యాచ్ అయ్యాయి. కొరియోగ్రఫీ వైబ్‌ను మరింతగా పెంచింది. ఈ పాట థియేటర్లలోకి వచ్చినప్పుడు ప్రేక్షకులు విజల్స్ కోయ్యడం ఖాయం. ఇది అభిమానులకు పూర్తి స్థాయి మాస్ విందు. లైలా చిత్రానికి స్క్రీన్‌ప్లే వాసుదేవ మూర్తి రాశారు, రిచర్డ్ ప్రసాద్ సినిమాటోగ్రఫీ నిర్వహిస్తున్నా రు. బ్రహ్మ కడలి ఆర్ట్ డైరెక్టర్. లైలా ఫిబ్రవరి 14న బిగ్ స్క్రీన్స్‌లో విడుదల కానుంది. తారాగణం: విశ్వక్సేన్, ఆకాంక్ష శర్మ, సాంకేతిక సిబ్బంది: బ్యానర్: షైన్ స్క్రీన్స్, నిర్మాత: సాహు గారపాటి, దర్శకత్వం: రామ్ నారాయణ్, రచయిత: వాసుదేవ మూర్తి, సంగీత దర్శకుడు: లియోన్ జేమ్స్, సినిమాటోగ్రాఫర్: రిచర్డ్ ప్రసాద్, ఆర్ట్ డైరెక్టర్: బ్రహ్మ కడలి పీఆర్వో: వంశీశేఖర్ మార్కెటింగ్:ఫస్ట్‌షో.



# 'సూర్యాపేట్ జంక్షన్' ట్రైలర్ లాంచ్

కొత్తగా మా ప్రయాణం చిత్రంలో హీరోగా నటించిన ఈశ్వర్, నైనా సర్వర్ జంటగా నటించిన మూవీ 'సూర్యాపేట్ జంక్షన్. యోగాలక్ష్మి ఆర్ట్ క్రియేషన్స్ బ్యానర్‌పై అనీల్‌కుమార్ కాట్రగడ్డ, ఎన్ శ్రీనివాసరావు, నిర్మించిన ఈ చిత్రానికి రాజేష్ నాదెండ్ల దర్శకత్వం వహించాడు. ఈశ్వర్, నైనా సర్వర్, అభిమన్యు సింగ్ ప్రధాన పాత్రల్లో నటించిన ఈ సినిమా ట్రైలర్ విడుదల కార్యక్రమం తాజాగా హైదరాబాద్ ప్రసాద్ ల్యాబ్‌లో ఘనంగా జరిగింది.

ఈ సందర్భంగా హీరో ఈశ్వర్ మాట్లాడుతూ,ఈ సినిమాకు కథ నేనే రాశాను. సూర్యాపేట పరిసరాల్లో జరిగే కథ. గవర్నమెంట్ నుంచి ఉచితాలు తీసుకోవడం వల్ల ముఖ్యంగా మధ్యతరగతి ప్రజలు ఎలాంటి సమస్యల్లో ఇరుక్కుంటున్నారో తెలిపే సబ్జెక్టు ఇది. మంచి కథ ఉంటే తెలుగు ప్రేక్షకులు అదరిస్తారు, అందుకే ఈ సినిమా చేశాం. సినిమాలో యాక్షన్ సీన్స్ కూడా సహజంగానే ఉంటాయి. 4 పాటలు ఉన్నాయి. కథను డైరెక్టర్ రాజేశ్ చాలా బాగా తెరకెక్కించారు. మీరందరూ ఆదరిస్తారని ఆశిస్తున్నాను అన్నారు. హీరోయిన్ నైనా మాట్లాడుతూ,ఈ సినిమాలో నేను జ్యోతి పాత్రలో నటించాను. యూత్‌కు బాగా నచ్చే సబ్జెక్టు ఇది. నాకు ఈ అవకాశం ఇచ్చిన నిర్మాతలకు కృతజ్ఞతలు. ప్రతి ఒక్కరు సూర్యాపేట్ జంక్షన్ మూవీని ఆదరించాలని కోరుకుంటున్నాను. అని అన్నారు.



ప్రొడ్యూసర్ అనిల్ కుమార్ కాట్రగడ్డ మాట్లాడుతూ, మా హీరో ఈశ్వర్ నన్ను నమ్మి ఈ అవకాశం ఇచ్చినందుకు థాంక్స్. మా హీరో కథకి పూర్తి న్యాయం చేశాడు. కన్నడ, మలయాళం చిత్రాలలో హీరోయిన్‌గా నటించిన నైనా సర్వర్‌కి ఇది తెలుగులో మొదటి సినిమా. అయినప్పటికీ చాలా చక్కగా నటించింది. గబ్బర్ సింగ్ ఫేమ్ అభిమన్యు సింగ్ విలన్ రోల్ ఈ సినిమాకు కీలకం. ఇంకా చమ్మక్ చంద్ర, భాషా, లక్ష్మణ్ సంజయ్ (బలగం ఫేమ్) హారీష్ చాలా మంది ఈ సినిమాలో చాలా చక్కగా నటించారు. రోషన్ సాలూరి, గౌర హరి అద్భుతమైన మ్యూజిక్ ఇచ్చారు. ఇందులో ఉన్న మూడు పాటలు, ఒక ఐటమ్ సాంగ్ ప్రేక్షకులను ఖచ్చితంగా అలరిస్తాయి. నిర్మాతలు ఈ సినిమాను ఎక్కడా కాంప్రమైజ్ కాకుండా నిర్మించారు. ప్రస్తుతం పోస్ట్ ప్రొడక్షన్ వర్క్ శరవేగంగా జరుగుతుంది. ఈ చిత్రం ఫస్ట్ లుక్‌ను త్వరలో రిలీజ్ చేస్తాము అని అన్నారు.

# 'ది ప్యారడైజ్'కు రాక్‌స్టార్ అనిరుధ్ రవిచందర్ మ్యూజిక్

నేచురల్ స్టార్ నాని, దర్శకుడు శ్రీకాంత్ ఓదెల, శ్రీ లక్ష్మి వెంకటేశ్వర సినిమాస్ ( ఎస్ఎల్‌వి సినిమాస్) నిర్మాత సుధాకర్ చెరుకూరి 'దసర్గా బ్లాక్ బస్టర్ విజయం తర్వాత 'ది ప్యారడైజ్' కోసం కొలాబరేట్ అయ్యారు. ఈ కొత్త చిత్రం త్వరలో ప్రారంభం కానుంది. ప్రీప్రొడక్షన్ పనులు జోరుగా సాగుతున్నాయి. నాని కూడా తన పాత్ర కోసం సిద్ధం కావడానికి ఇంటెన్స్‌గా జిమ్ చేస్తున్నారు. రాక్‌స్టార్ అనిరుధ్ రవిచందర్ ఈ చిత్రానికి సంగీతం అందించడం ఖాయమైయింది. జెర్సీ, గ్యాంగ్‌లీడర్ హిట్స్ తర్వాత నాని, అనిరుధ్ కలిసి పనిచేస్తున్న మూడవ చిత్రం ఇది. గత రెండు సినిమాలు మ్యూజికల్ హిట్స్‌గా నిలిచాయి, అప్ కమింగ్ ప్రాజెక్ట్ కోసం అంచనాలు భారీగా వున్నాయి. మేము మా హ్యాట్రిక్ పై ఉన్నాము ఇది ఒక అద్భుతం అవుతుంది. సినిమా. స్వాగతం, డియర్ అని నాని పోస్టు చేశారు. 'ఇది చాలా స్పెషల్. మైడియర్ అని అనిరుద్ పోస్టు చేశారు. శ్రీకాంత్ ఓడెలా పవర్ ఫుల్ లార్జర్ దెన్ లైఫ్ కథను ఇంటెన్స్ స్క్రీన్‌ప్లేతో రూపొందించారు, ఇది నానిని పూర్తిగా కొత్త, మాస్‌డ్రైవ్ అవతార్‌లో ప్రజెంట్ చేయనుంది. నిర్మాత సుధాకర్ చెరుకూరి ఈ చిత్రాన్ని గ్రాండ్ గా స్కేల్‌లో నిర్మిస్తున్నారు. ఈ చిత్రం ఇప్పటివరకు నాని యొక్క మోస్ట్ హై బడ్జెట్ వెంచర్. మిగిలిన నటీనటులు,సాంకేతిక నిపుణుల వివరాలు మేకర్స్ త్వరలోనే తెలియజేస్తారు.



# 'డ్యాన్స్ ఐకాన్ 2 -వైల్డ్ ఫైర్' కంప్లీట్ డ్యాన్స్ షో: ఓంకార్



డ్యాన్స్ లవర్స్‌ను మెస్మరైజ్ చేసిన డ్యాన్స్ ఐకాన్ సీజన్ 1కు కొనసాగింపుగా 'డ్యాన్స్ ఐకాన్2 సీజన్ వైల్డ్ ఫైర్' ఫిబ్రవరి 14వ తేదీ నుంచి ఓహా ఓటీటీలో ప్రీమియర్‌కు రెడీ అవుతోంది. ఈ షోకు ఓంకార్, హీరోయిన్ ఫరియా అబ్దుల్లా, శేఖర్ మాస్టర్ హోస్ట్‌లుగా వ్యవహరిస్తున్నారు. 'డ్యాన్స్ ఐకాన్ 2 వైల్డ్ ఫైర్' ఫైర్ కార్యక్రమంలో దేశ వ్యాప్తంగా కంటెస్టెంట్స్ పాల్గొంటున్నారు. హిప్ హాప్, క్లాసికల్, కాంటెంపరరీ స్టైల్స్‌లో డ్యాన్స్ పర్ ఫార్మెన్స్ ఆకట్టుకోనున్నాయి. ఈ నేపథ్యంలో 'డ్యాన్స్ ఐకాన్ 2 వైల్డ్ ఫైర్' ప్రెస్ మీట్‌ను ఈరోజు హైదరాబాద్ లో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో హోస్ట్ ఓంకార్ మాట్లాడుతూ,డ్యాన్స్ ఐకాన్ 1 ఎంత సక్సెస్ అయ్యిందో మీకు తెలుసు. ఇప్పుడు 'డ్యాన్స్ ఐకాన్ 2 వైల్డ్ ఫైర్'ను మీ ముందుకు తీసుకొస్తుండటం సంతోషంగా ఉంది. ఫరియా అబ్దుల్లా హోస్ట్‌గా చేస్తుండటం హ్యాపీగా ఉంది. శేఖర్ మాస్టర్ సెకండ్ టైమ్ ఈ షోకు హోస్ట్‌గా వ్యవహరిస్తున్నారు. డ్యాన్స్, ఎంటర్ టైన్ మెంట్..ఇలా మీకు కావాల్సిన ప్రతి ఎలిమెంట్ మా షోలో ఉంటుంది. 'డ్యాన్స్ ఐకాన్ 2- వైల్డ్ ఫైర్'లో ఐదుగురు కంటెస్టెంట్స్ మిమ్మల్ని సర్‌ప్రైజ్ చేస్తారు. పంచభూతాల్లాంటి వారి పర్ ఫార్మెన్స్ మిమ్మల్ని మెస్మరైజ్ చేస్తుంది. ముగ్గురు హోస్ట్ లతో పాటు మరో నలుగురు మెంటార్స్ ఉంటారు. సింగర్ జాను లైరి, ప్రకృతి, మానస్, దీపిక ఈ నలుగురు మెంటార్స్ ఉంటారు. 'డ్యాన్స్ ఐకాన్ 2 - వైల్డ్ ఫైర్ లో ఫస్ట్ రౌండ్ విజేతలను మెంటార్స్ నిర్ణయిస్తే, సెకండ్ రౌండ్‌లో ఎవరు విజేతలు అనేది ప్రేక్షకులు తమ ఓటింగ్ ద్వారా డిసైడ్ చేస్తారు. 'డ్యాన్స్ ఐకాన్ 2 - వైల్డ్ ఫైర్' చేసే అవకాశం ఇచ్చిన ఆహాకు థ్యాంక్స్. మమ్మల్ని సపోర్ట్ చేస్తున్న మీడియాకు థ్యాంక్స్. 'డ్యాన్స్ ఐకాన్ 2 వైల్డ్ ఫైర్' మిమ్మల్ని డెఫనెట్‌గా ఎంటర్ టైన్ చేస్తుంది. నేను సినిమాకు వర్క్ చేశా టీవీకీ వర్క్ చేశా. ఏ ప్లేస్‌లో వర్క్ చేసినా ప్రొడక్షన్ వ్యాల్యూస్ మాత్రం టాప్ క్వాలిటీలో ఉండేలా చూసుకుంటా. 'డ్యాన్స్ ఐకాన్ 2 వైల్డ్ ఫైర్' హోల్ సమ్ ఎంటర్ టైన్‌మెంట్ ఇచ్చే కంప్లీట్ డ్యాన్స్ షో. అన్నారు. హోస్ట్ ఫరియా అబ్దుల్లా మాట్లాడుతూ, డ్యాన్స్ ఐకాన్ సీజన్ 1 టైమ్ లో కూడా నన్ను హోస్ట్‌గా అడిగారు. అప్పుడు కొన్ని ప్రాజెక్ట్స్ వల్ల

నివేత థామస్ నయా లుక్



# 'ఛావా' మీట్ ది ప్రెస్




విక్కీ కౌశల్, రష్మిక మందన్న ప్రధాన పాత్రల్లో నటించిన చిత్రం 'ఛావా'. దినేష్ విజన్ నిర్మాతగా లక్ష్మణ్ ఉటేకర్ దర్శకత్వంలో తెరకెక్కిన ఈ మూవీ ఫిబ్రవరి 14న రిలీజ్ కాబోతోంది. పాన్ ఇండియా ప్రాజెక్ట్‌గా రిలీజ్ కాబోతోన్న ఈ మూవీ ప్రమోషన్స్ ప్రస్తుతం ఊపందుకున్నాయి. ఈ ప్రమోషనల్ కార్యక్రమాల్లో భాగంగా చిత్రయూనిట్ హైదరాబాద్‌కు చేరుకుంది. ఈ మేరకు నిర్వహించిన ప్రెస్‌మీట్‌లో విక్కీ కౌశల్ మాట్లాడుతూ, 'ఛావా సినిమా కోసం శారీరకంగా, మానసికంగా ఎంతో ప్రిపేర్ అయ్యాను. యుద్ధాలు, గుర్రపుస్వారీల్లో శిక్షణ తీసుకున్నాను. వీటన్నంటికంటే కూడా ఛత్రపతి శంభాజీ మహారాజ్ అనే పాత్రలోకి పరకాయ ప్రవేశం చేయడం, నా మనసుని ఆ పాత్ర కోసం సన్నద్ధం చేసుకోవడం సవాలుగా అనిపించింది. ఛత్రపతి శివాజీ మహారాజ్ శ్రీరాముని వంటి వారు. ఛత్రపతి శంభాజీ మహారాజ్ సింహం వంటి యోధులు. ఈ పాత్రలను ఇంత కంటే గొప్పగా నేను వర్ణించలేను. లక్ష్మణ్ మొదటి నుంచి కూడా నన్ను పాత్ర పేరుతోనే పిలుస్తుంటారు. నేను ఈ పాత్రను పోషించగలను అనే నమ్మకాన్ని అలా ఆయన నాలో ముందు నుంచీ కలిగిస్తూనే వచ్చారు. నిజమైన యోధుల కథను చెబుతున్నందుకు నాకెంతో గర్వంగా ఉంది. ఇంత గొప్ప చిత్రాన్ని నిర్మించిన దినేష్ విజన్ గారికి, తెరకెక్కించిన లక్ష్మణ్‌కి ధన్యవాదాలు. రెహమాన్ సంగీతం సినిమా స్థాయిని పెంచేసింది. ఇలాంటి పాత్ర నాకు దొరకడం నా అదృష్టం. జీవితంలో ఒక్కసారే ఇలాంటి అవకాశం వస్తుంది. ఈ మూవీ చాలా గొప్పగా వచ్చింది. అందరికీ నచ్చుతుంది' అని అన్నారు. రష్మిక మందన్న మాట్లాడుతూ, 'ఛావా' చిత్రంలో మాటలకు అందని భావం ఉంటుంది. ఇందులో ఓ దైవత్వం ఉంటుంది.. అంతులేని ప్రేమ ఉంటుంది.. అందుకే ఈ చిత్రాన్ని చేయాలని ఫిక్స్ అయ్యా. ఈ మూవీని చూసిన ప్రతీ సారి నేను ఏడ్చేస్తాను. అంత అద్భుతంగా ఉంటుంది. ఏ ఆర్ రెహమాన్ మ్యూజిక్, జానే తూ అనే పాట అందరినీ మెస్మరైజ్ చేస్తుంటుంది. విక్కీ చుట్టూ

# 'ఆకాశంలో ఒక తార్ణ' ఘనంగా ప్రారంభం

మల్టీటాలెంటెడ్, దక్షిణాది స్టార్ హీరో దుల్కర్ సల్మాన్ వైవిధ్యమైన పాత్రలను ఎంచుకుంటూ సినిమా సినిమాకీ అభిమాన గణాన్ని పెంచుకుంటూ పోతున్నారు. దుల్కర్‌కు ప్రస్తుతం తెలుగులో తిరుగులేని క్రేజ్ ఏర్పడింది. వరుసగా బ్లాక్ బస్టర్ హిట్ చిత్రాలతో తెలుగు ఆడియెన్స్‌ను మెప్పిస్తున్నారు. ప్రస్తుతం దుల్కర్ సల్మాన్ క్రేజీ డైరెక్టర్ పవన్ సాదినేనితో సినిమా చేస్తున్నారు.

లైట్ బాక్స్ మీడియా బ్యానర్‌పై సందీప్ గుణ్ణం, రమ్య గుణ్ణం నిర్మిస్తున్న ఈ చిత్రానికి 'ఆకాశంలో ఒక తార్ణ' అనే టైటిల్‌ను పెట్టారు. ఇక ఈ ప్రతిష్టాత్మకమైన ప్రాజెక్ట్ కోసం ప్రముఖ నిర్మాతలు అల్లు అరవింద్, అశ్వినీదత్, గుణ్ణం గంగరాజు కలిసి ముందుకు వచ్చారు. గీతా ఆర్ట్స్, స్వప్న సినిమా వంటి ప్రతిష్టాత్మక నిర్మాణ సంస్థలు ఈ చిత్ర నిర్మాణంలో భాగమయ్యాయి.

'ఆకాశంలో ఒక తార్ణ' పూజా కార్యక్రమాలతో ఘనంగా ప్రారంభమైంది. ఈ కార్యక్రమానికి ప్రముఖ నిర్మాతలు అల్లు అరవింద్, అశ్విని దత్ వంటి వారు హాజరయ్యారు. ముహూర్తం షాట్‌కు అల్లు అరవింద్ క్లాప్ కొట్టగా, అశ్విని దత్ కెమెరా స్విచాన్ చేశారు.



ముహూర్తపు సన్నివేశానికి గుణ్ణం గంగరాజు దర్శకత్వం వహించారు. నటీనటులు, ఇతర సిబ్బందికి సంబంధించిన వివరాలను త్వరలోనే ప్రకటించనున్నారు. టాలెంటెడ్ సుజిత్ సారంగ్ సినిమాటో గ్రాఫర్‌గా, శ్వేత సాబు సిరిల్ ప్రొడక్షన్ డిజైనర్‌గా పని చేయనున్నారు. 'ఆకాశంలో ఒక తార్ణ' తెలుగు, మలయాళం, తమిళం, కన్నడ, హిందీ భాషల్లో భారీ ఎత్తున ప్లాన్ చేస్తున్నారు.

# 'సంక్రాంతికి వస్తున్నాం' నా కెరీర్ లో ఓ మిరాకిల్

## డిస్ట్రిబ్యూటర్స్ గ్రాటిట్యూడ్ మీట్‌లో డైరెక్టర్ అనిల్ రావిపూడి



నిర్మాత దిల్ రాజు, విక్టరీ వెంకటేష్, బ్లాక్ బస్టర్ హిట్ మెషిన్ అనిల్ రావిపూడి, మోస్ట్ సక్సెస్ ఫుల్ బ్యానర్ శ్రీవెంకటేశ్వర క్రియేషన్స్ పొంగల్ బ్లాక్ బస్టర్ 'సంక్రాంతికి వస్తున్నాం'. దిల్ రాజు సమర్పణలో శిరీష్ ఈ చిత్రాన్ని గ్రాండ్ గా నిర్మించారు. మీనాక్షి చౌదరి, ఐశ్వర్య రాజేష్ హీరోయిన్స్‌గా నటించారు. సెన్సేషనల్ కంపోజర్ భీమ్స్ సిసిరోలియో చార్ట్ బస్టర్ మ్యూజిక్ ఇచ్చారు. జనవరి 14న ప్రపంచవ్యాప్తంగా ప్రేక్షకుల ముందుకు వచ్చిన ఈ చిత్రం అందరినీ అద్భుతంగా అలరించి, రికార్డ్ బ్రేకింగ్ హౌస్ ఫుల్ కలెక్షన్స్‌తో పొంగల్ బ్లాక్ బస్టర్ విజయాన్ని అందుకుని సక్సెస్ ఫుల్‌గా రన్ అవుతోంది. ఈ నేపథ్యంలో డిస్ట్రిబ్యూటర్స్ గ్రాటిట్యూడ్ మీట్ నిర్వహించారు.డిస్ట్రిబ్యూటర్స్ గ్రాటిట్యూడ్ మీట్‌లో డైరెక్టర్ అనిల్ రావిపూడి మాట్లాడుతూ, ఆడియన్స్ లేకపోతే ఈ విజయాన్ని మేము ఊహించలేము. ఎర్లీ మార్నింగ్ షోస్‌కి ఫ్యామిలీస్‌తో కలిసి సినిమా చూశారంటే మామూలు విషయం కాదు. ఇలాంటి అద్భుతాలు చూస్తూ ఎంజాయ్ చేయడమే. నా కెరియర్‌లో ఇది ఒక మిరాకిల్. ఈ విజయాన్ని ఆస్వాదిస్తున్నాను. ఈ సినిమా సక్సెస్ లో మేజర్ క్రెడిట్ వెంకటేష్‌కి దక్కుతుంది. ఆయన సపోర్ట్‌ని మర్చిపోలేను. మీనాక్షి చౌదరి, ఐశ్వర్య కూడా చాలా అద్భుతంగా పెర్ఫామ్ చేయడంతో పాటు ప్రమోషన్స్‌లో కూడా చాలా హెల్ప్ చేశారు. సినిమా టీమ్ అందరికీ పేరుపేరునా థాంక్యూ నిర్మాత హ్యాపీగా ఉండాలనే టార్గెట్ పెట్టుకుని సినిమాను తీస్తుంటాను. ఇప్పటివరకు ఎనిమిది సినిమాలు చేస్తే ఆరు సినిమాలు రాజుతో చేశాను. ఎస్వీసి బ్యానర్ ఎన్నో గొప్ప సినిమాలు తీసిన బ్యానర్. ఆ బ్యానర్ కొన్ని జనరేషన్స్ ఉండాలి, ఉంటుంది. డిస్ట్రిబ్యూటర్స్ ఈవెంట్ చేయడం చాలా ఆనందంగా ఉంది. డిస్ట్రిబ్యూటర్స్‌కి వచ్చిన నెంబర్స్ అన్ని చాలా అద్భుతంగా ఉన్నాయి. ఈ సంవత్సరం సంక్రాంతి డిస్ట్రిబ్యూటర్స్‌కి మెమరబుల్ అయింది. ఈ సినిమా ద్వారా నేనెప్పుడూ వినలేను, చూడలేనేమో అనుకునే రెండు జరిగాయి.ఆరు రోజుల్లో 100 కోట్లు షేర్ కొట్టింది. రీజనల్ ఫిలింకి చూడలేనేమో అనుకున్న 300 గ్రాస్ నెంబర్ చూడబోతున్నాను. చాలా హ్యాపీగా ఉంది. నెక్స్ట్ చేయబోయే సినిమాలకు చాలా బాధ్యత పెరిగింది. మిమ్మల్ని ఎంటర్టైన్ చేయడానికి ఎప్పుడూ ముందు వుంటాను. ఈసారి డిస్ట్రిబ్యూటర్స్‌తో వేడుక జరిగింది నెక్స్ట్ ఎగ్జిబిటర్స్‌తో కూడా ఒక ఈవెంట్ చాలా గ్రాండ్‌గా నిర్వహించి సంక్రాంతికి వస్తున్నాం సక్సెస్ షీల్డ్స్‌ని అందరికీ ఇవ్వాలని భావిస్తున్నాం. అందరికీ పేరుపేరునా ధన్యవాదాలు అన్నారు.

నిర్మాత దిల్ రాజు మాట్లాడుతూ, డిస్ట్రిబ్యూటర్స్ గ్రాటిట్యూడ్ మీట్ పెడతామని చెప్పగానే చాలా ఆనందంగా అనిపించింది. సాధారణంగా డిస్ట్రిబ్యూటర్స్‌కి బ్రేక్ ఈవెన్ అయితేనే సూపర్ హిట్ అని చెప్పుకునే పరిస్థితి నెలకొంది. వాళ్లు నష్టపోయినప్పుడు కూడా సినిమా సూపర్ హిట్ పోస్టర్స్ పడుతుంటాయి.కల్చర్ మారిపోయింది.20ఏళ్ల పాటు ఒక ప్రొడ్యూసర్‌తో డిస్ట్రిబ్యూటర్స్ కంటిన్యూ అవ్వడం అనేది ఇండస్ట్రీలో చాలా అరుదు. డిస్ట్రిబ్యూటర్స్ అందరికీ థాంక్యూ. బడ్జెట్ కాదు కథలే ఇంపార్టెంట్. మేము కూడా కథలని నమ్ముకుని సినిమాలో నిర్మించాం. కొత్త దర్శకులతో తీసినప్పుడు ఎన్ని సక్సెస్‌లు క్లాసిక్స్‌లు వచ్చాయో అందరికి తెలిసిందే. మేము కూడా కాంబినేషన్స్ అని గత నాలుగు ఐదు ఏళ్ళుగా తడబడుతున్నాం. అనిల్ మళ్ళీ మాకు రూటు చూపించారు. సంక్రాంతికి వస్తున్నాం సెన్సేషనల్ హిట్. సంక్రాంతికి వస్తున్నాం సక్సెస్ తో ఒక రహదారి వేసి ఇచ్చాడు. మా సంస్థ నుంచి అద్భుతమైన సినిమాలు రావడానికి ఇది మాకు ఒక బిగ్ ఎనర్జీ. ఈ సక్సెస్ నాకు కూడా చాలా పాఠాలు నేర్పించింది. అనిల్‌తో ఆరు సినిమాలు చేస్తే ఆ 6 విజయవంతం అయ్యాయి. అనిల్‌తో సినిమా తీసినప్పుడు నిర్మాతగా ఒత్తిడికి లోనవ్వలేదు. తనతో నాకు చాలా కంఫర్టబుల్గా ఉంటుంది. ఎక్కడో పడిపోతున్న మమ్మల్ని పైకి తీసుకొచ్చి నిలబెట్టాడు. మళ్ళీ అద్భుతమైన సినిమాలు తీస్తాం. రిజల్ట్స్ 100 వస్తాయి. వెంకటేష్ గారు ప్రొడ్యూసర్ ఫ్రెండ్లీ హీరో. ఆయన నిర్మాతలు ఇచ్చే గౌరవం మాములుగా ఉండదు. అందుకే అద్భుతంగా ఆయనతో నాలుగు సినిమాలు చేయగలిగాం. ఈ సినిమా ఇంత పెద్ద విజయం అవ్వడానికి కారణమైన వెంకటేష్‌కి మనస్పూర్తిగా ధన్యవాదాలు అన్నారు.నిర్మాత శిరీష్ మాట్లాడుతూ, ఇంత పెద్ద సక్సెస్ ఇచ్చిన అనిల్ రావిపూడికి థాంక్యూ.మా సంస్థ డిస్ట్రిబ్యూషన్ నుంచే మొదలైంది. ఒక 20 ఏళ్ల క్రితం డిస్ట్రిబ్యూటర్‌కి ఉన్న వాల్యూ ఈరోజు లేదు ఇలాంటి సమయంలో డిస్ట్రిబ్యూటర్ తలెత్తుకునేలా చేసిన సినిమా సంక్రాంతికి వస్తున్నాం. నిజాయితీగా ఈ సినిమా ఇంత చేసింది అని తలెత్తుకుని చెప్తున్న సభ ఇది. మాతోపాటు జర్నీ చేస్తున్న మా డిస్ట్రిబ్యూటర్స్ అందరికీ థాంక్యూఅన్నారు. డిస్ట్రిబ్యూటర్ సాయి కృష్ణ మాట్లాడుతూ. అనిల్ రావిపూడి వరుసగా హిట్లు తీసుకుంటూ వస్తున్నారు. తన ప్రతి సినిమాకి నేను రైటర్‌గా చేస్తూ వచ్చిన ప్రతి రూపాయిని శిరీష్ రాజుకి ఇచ్చి డిస్ట్రిబ్యూషన్‌లో పెట్టండి నాకు డబ్బులు కావాలని అడుగుతుంటాను. అనిల్ రావిపూడి సినిమా చూడాలంటే మీరు థియేటర్లో చూడండి అన్నారు.

# ఆధునికతను అందిపుచ్చుకుంటూ..

**అవకాశాలను ఎవరూ ఇవ్వరు... మనమే సృష్టించుకోవాలి. అప్పుడు మనం నిలబడటమే కాదు నలుగురికి తోడ్పాటునీ అందించడం అంటారు వర్కాల శోభ. యాదాద్రి భువనగిరిడొడ్డి జిల్లా కొయ్యలగూడేనికి చెందిన ఆమె...** నూలు, జ్యూట్ ఉత్పత్తుల తయారీతో తాను ఉప పొందుతూ మరికొంతమందికి ఆర్థిక భరోసా ఇచ్చారు.



కుటుంబ ఆర్థిక పరిస్థితులు, సామాజిక కట్టుబాట్లు... కారణం ఏదైతేనేం ఎనిమిదో తరగతిలో చదువు మాన్పించి నాకు పెళ్లి చేశారు. అయితే, నాకు చిన్నప్పటి నుంచీ నా కాళ్లపై నిలబడాలనేది ఆశయం. అందుకే అప్పటికే దర్జీగా పనిచేసే నాన్న దగ్గర కుట్టుపని నేర్చుకున్నా అత్తింట్లోకి అడుగుపెట్టాక మగ్గంపై వస్త్రాలు నేయడం ఆరంభించా. ప్రతి పనికీ ఓ సంచీ అవసరం. అయితే, అందరూ ఉప యోగించే సింథటిక్, ప్లాస్టిక్ ఆరోగ్యానికీ, పర్యావరణానికి నష్టం కలిగించేవే మగ్గంపై నేసే నూలు వస్త్రాన్ని వాడి తాజా ఫ్యాషనరీకి అనుగుణంగా పర్యావరణ బ్యాగులు తయారు చేయాలనుకుంటున్నాను. దీనివల్ల కొందరికి ఉపాధి కల్పించడంతో పాటు సమాజానికి కొంత మేలు చేసినట్లు భావించాను. శ్రీదేవి సమభావ సంఘంలో సభ్యురాలిగా చేరారు. చేనేత వస్త్రంతో రకరకాల వినిమయ వస్తువులు తయారు చేయడం మొదలుపెట్టా.



ఇందుకోసం స్వయం సహాయక బృందంలో కొంత రుణం, మరికొంత నా పొదుపు చేసిన మొత్త సుమారు రూ.15 లక్షల పెట్టుబడితో వ్యాపారాన్ని అరంభించా. షెడ్డు నిర్మించుకుని, పది అరు కుట్టు మెషీన్లు ఏర్పాటు చేసుకున్నా. నూలు, జనపనార సంచులతో పాటు ఇంట్లో ఉపయోగిం వివిధరకాల ఉత్పత్తులనూ మార్కెట్లోకి తీసుకువచ్చాం. వాటిల్లో ఇక్కత్, కలంకారీ నూలు, జ్యూట్ వస్త్రాలు కలగలిపిన కుర్తీలు, టాప్లు, దివాన్సెట్లు, కుషన్లు, ఫ్రిజ్, టీవీ కవర్లు, ట్రావెల్ ల్యాప్టాప్ బ్యాగులెన్నో ఉన్నాయి. తక్కువ కాలంలోనే వీటన్నింటికీ ఆదరణ దక్కింది. ఈ ప్రొడక్ట్స్ ని దేశవ్యాప్తంగా సరఫరా చేయగలుగుతున్నాం. సుమారు పదిహేను మంది మహిళలకు ఉపాధి కల్పించా. కాలంతోపాటు మనమూ మారాలి. ఆధునిక అవసరాలను అందిపుచ్చుకోవాలి.. అప్పుడే మార్కెట్లో నిలబడగలమని నమ్ముతా. భవిష్యత్తులో మరింత మందికి ఉపాధిని అందించాలనుకుంటున్నా.

# సమాజంలో మార్పు కోసం..



**ఓవైపు ఆధ్యాత్మిక బోధనలు.. మరోవైపు వ్యక్తిత్వ వికాస పాఠాలు.. ఇంకోవైపు యువతలో చైతన్యం రగిలించే మాటలు.. ఇలా తనదైన ప్రసంగాలతో చిన్న వయసులోనే ప్రత్యేక గుర్తింపు సంపాదించుకుంది జయ కిశోరి. సమాజంలో మార్పు కోసం అనుక్షణం పరితపించే ఆమె ఇటీవలే మహా కుంభమేళాలో పాల్గొంది.** త్రివేణి సంగమంలో పుణ్య స్నానమాచరించి పులకించిపోయింది. ఈ సందర్భంగా తన సంతోషాన్ని పంచుకుంటూనే నేటి యువతరాన్ని ఉద్దేశించి మాట్లాడిందామె. వ్యక్తిగత, వృత్తిపరమైన ఒత్తిళ్లతో సతమతమవుతున్న నేటి యువత.. ఈ మానసిక సమస్యలను దూరం చేసుకోవాలంటే కుంభమేళా వంటి ఆధ్యాత్మిక వేడుకల్లో పాల్గొనేలా మరోసారి తన ప్రసంగంతో స్ఫూర్తి నింపింది జయ. ఆమె మాటలు ఎంతోమందిని ఆలోచింపజేస్తున్నాయి.

**ఈ అనుభూతి.. మర్చిపోలేను!**
ఉత్తరప్రదేశ్లోని వారణాసిలో జరుగుతోన్న మహా కుంభమేళాలో లక్షలాది మంది భక్తులు పాల్గొని భక్తిపారవశ్యంతో పులకించిపోతున్నారు. సామాన్యులతో పాటు దేశవిదేశీ ప్రముఖులూ ఇక్కడి పుణ్యజలాల్లో స్నానమాచరిస్తున్నారు. ఈ క్రమంలోనే యువస్ఫూర్తి దాయక వక్త జయా కిశోరి కూడాఇటీవలే కుంభమేళాలో సందడి చేసింది. పుణ్యస్నానమాచరించాక మరోసారి తన ప్రసంగంతో నేటి యువతలో స్ఫూర్తి నింపిందామె. ఈ ఆధ్యాత్మిక వేడుకలో పాల్గొనడంతో నా మనసు మునుపెన్నడూ లేనంత సంతోషంతో నిండిపోయింది. నేటి యువత ఎక్కువగా స్మార్ట్ ఫోన్లతోనే సమయం గడిపేందుకు ఆసక్తి చూపుతున్నారు. దీనికితోడు వ్యక్తిగత, వృత్తిపరమైన ఒత్తిళ్లతో చాలామంది సతమతమవుతున్నారు. ఇలాంటి మానసిక సమస్యలన్నీ దూరం చేసుకొని.. జీవితంలో అసలు సిసలైన సంతోషాన్ని సొంతం చేసుకోవాలంటే కుంభమేళా.. వంటి ఆధ్యాత్మిక కార్యక్రమాల్లో పాల్గొనాలి. దైవ నామస్మరణ మనసుకెంతో హాయినిస్తుంది. నేను తొలిసారి పుష్కర స్నానం చేశాను. త్రివేణి సంగమమైన ప్రయాగలో, పవిత్రమైన గంగానదిలో స్నానమాచరించడం మర్చిపోలేని అనుభూతినిచ్చింది. ఈ పుణ్యస్నానంతో నా మనసు మరింత తేలికపడింది. నా శరీరంలోకి ఏదో కొత్త శక్తి వచ్చిన అనుభూతి కలిగింది. చదువు, ఉద్యోగం, కెరీర్ పరమైన ఒత్తిళ్లు ఎదుర్కొనే ఎంతోమందికి ఈ పాజిటివిటీ కావాలి.. అంటూ ఆధ్యాత్మిక చింతన వల్ల ఒనగూరే ప్రయోజనాల్ని గుచ్చింది యూత్ ఐకాన్, దైవభక్తి, ఆధ్యాత్మిక చింతన.. వంటి అంశాలకు సంబంధించిన ఇలాంటి ప్రసంగాలతో ఎంతోమందిలో స్ఫూర్తి నింపుతుంటుంది జయ.

**విధిని నమ్ముతా!** భవిష్యత్తులో అలా ఉండాలి.. ఇది చేయాలి.. అనుకుంటాం.. ఎన్నెన్నో ప్రణాళికలు వేసుకుంటాం.. కానీ మనం ఎన్ని అనుకున్నా జరిగేది జరగక మానదు అంటోంది జయ. ఆమె అసలు పేరు జయ శర్మ. రాజస్థాన్‌లోని సుజంగర్ అనే ప్రాంతంలో ఓ సంప్రదాయ కుటుంబంలో పుట్టి పెరిగిందామె. ఆధ్యాత్మిక వాతావరణంలో పెరగడం వల్ల చిన్నతనం నుంచే ఆమెలో భక్తి భావం రెట్టింపైంది. దీంతో ఏడేళ్ల వయసు నుంచే తన తల్లిదండ్రులు, గ్రాండ్ పేరెంట్స్ దగ్గర్నుంచి ఎన్నో భజనలు, భక్తి గీతాలు నేర్చుకొని ఆలపించడం ప్రారంభించారు. ఈ గీతాలు, శ్లోకాల్లోని కఠినమైన సంస్కృత పదాలను కూడా ఆమె పొల్లు పోకుండా పలకడం చూసి అందరూ ఆశ్చర్యపోయేవారు. ఇలా



ఆధ్యాత్మికతపై ఆమెకున్న మక్కువే ఆమెను ప్రవచనకర్తగా, మోటివేషనల్ కోచ్గా మార్చాయి. నలుగురిలో స్ఫూర్తి నింపేలా, సానుకూల దృక్పథంతో ఎంతో ముందుకు సాగేలా ఆమె చేసే ప్రసంగాలు మందిలో ప్రేరణ కలిగిస్తాయి. నేను భవిష్యత్తు కంటే విధిని ఎక్కువగా నమ్ముతాను. మనం సన్మార్గంలో ముందుకెళ్లాలంటే ఆత్మ విశ్వాసం, సానుకూల దృక్పథం అలవర్చుకోవడం తప్పని సరి! అలాగే ఉత్తమ పేరెంటింగ్‌తోనే పిల్లల భవిష్యత్తు ఉన్నతంగా ఉంటుంది.. ఓపిక, స్థిరత్వం, ప్రశాంతమైన మనసు.. జీవితాన్ని ఆనందమయం చేసుకోవాలంటే ఇవే కీలకం! నాలో ఇలాంటి సానుకూల దృక్పథం అలవడడానికి భగవద్గీత పఠనం, నా జీవితాను భవాలు, కుటుంబ సభ్యులందించిన ప్రోత్సాహమే కారణం.. అంటోంది జయ. ఆయా వేదికలపై స్ఫూర్తిదాయక ప్రసంగాలు చేసే ఆమె.. సోషల్ మీడియా వేదికగా జీవితానికి సంబంధించిన విలువల్ని బోధిస్తుంటుంది. ఇలా సమాజంలో మార్పు కోసం పరితపిస్తున్న ఈ ఆధ్యాత్మిక వేత్త భారత ప్రభుత్వం అందించిన నేషనల్ క్రియేటర్స్ అవార్డును సొంతం చేసుకుంది.

**నచ్చినట్లు ఉండడంతో తప్పేముంది?**
అయితే సభలు, సమావేశాల్లో సాదాసీదా ఆహారంతోనే కనిపిస్తుంటుంది జయ. కానీ ఇటీవల ఓ సందర్భంలో రూ.2 లక్షల విలువ చేసే టోటే బ్యాగ్‌తో దర్శన మిచ్చిందామె. అది చూసి చాలామంది జంతు చర్మాలతో తయారు చేసిన లెదర్ బ్యాగేమో అని పొరపడ్డారు. చెప్పేదొకటి.. చేసే దొకటి.. అంటూ ఆమెను ట్రోల్ చేశారు. అయినా సంయమనం పాటిస్తూ తనదైన రీతిలో ఈ విమర్శలకు చెక్ పెట్టింది జయ. ఈ బ్యాగ్ నేను మనసు పడి కస్టమైజ్ చేయించు కున్నా.. అది లెదర్ తయారుచేసిన బ్యాగ్ కాదు. ఇప్పుడే కాదు.. జీవితంలో నేనెప్పుడూ లెదర్ వస్తువులు ఉపయోగించలేదు. నేను సాధ్విని కాదు.. అందరిలాంటి సాధారణ అమ్మాయినే! నాకూ కొన్ని ఇష్టాయిష్టాలుంటాయి. అలా నా ఇష్టం మేరకే ఈ బ్యాగ్‌ను డిజైన్ చేయించుకున్నా.. నా పేరు కూడా రాయించుకున్నా. అయినా నాకు నచ్చి నట్లుగా నేను ఉండాలనుకోవడంలో తప్పేముంది? కాబట్టి నిజానిజాలు తెలుసుకోకుండా ఇలాంటి విమర్శలు చేయడం ఆపేసి చదువు, కష్టపడి సంపాదించడంపై దృష్టి పెట్టండి.. మీరు, మీ కుటుంబం సంతోషంగా ఉంటారు.. అంటూ సున్నితంగా తనపై వచ్చిన విమర్శల్ని తిప్పి కొట్టింది యూత్ స్టార్. ప్రస్తుతం 29 ఏళ్ల వయసులో తన ప్రసంగాలతో, సోషల్ మీడియా పోస్టులతో ఎంతో మందిని ఆధ్యాత్మికత వైపు నడిపిస్తోన్న జయఫ్రాఇన్‌ఫెక్షన్ పేజీకి 1.2 కోట్ల మందికి పైగా ఫాలోవర్లయ్యారు.

# గడువు దాటితే వాడవద్దు..



అందంగా కనిపించడం కోసం మేకప్ వేసుకుంటాం. మళ్లీ రాత్రికి దాన్ని తొలగించి నిద్ర పోతాం. ఇలా అలంకరణ ఒక్కటే ఉంటే సరిపోదు. దానికోసం ఉపయో గించే సాధనాల గడువు తేదీలూ గమనిస్తుండాలి.

అందమైన కలువలాంటి కళ్ల కోసం వాడే ఐలైనర్, మస్కారా, కాజల్ వంటివి గడువులోగా వాడేయాలి. ఎందుకంటే వీటి గడువు మూడు నెలల మాత్రమే. గడువు దాటితే ఇన్‌ఫెక్షన్లు వచ్చే అవకాశం ఎక్కువగా ఉంటుంది. మేకప్ కోసం వాడే బ్లష్, ఐ షాడో వంటివి ఏడాదికి మించి వాడకూడదు. పెదాలు అందంగా కనిపించడం కోసం రంగురంగుల లిప్‌స్టిక్, లిప్‌గ్లాస్‌లు వాడుతుంటాం కదా! వీటి గడువు కూడా ఒకటిన్నర సంవత్సరాలే. వీటిని చల్లని పొడి ప్రదేశంలో నిల్వ చేయాలి. లేకపోతే వేడికి బ్యాక్టీరియా వాటిపై చేరే అవకాశం ఉంది. దీంతో చర్మంపై దురద, మొటిమలు వస్తుంటాయి. ఫౌండేషన్, క్లెన్సర్, మాయిశ్చరైజర్లు క్రీమ్ ఆధారితమైనవి. కాబట్టి వాటిని కనీసం 12 నుంచి 18 నెలల వరకూ ఉపయోగించుకోవచ్చు. వీటి గడువు ముగిస్తే పారేయాలే అన్న బెంగ వద్దు. పాదాలు, చేతులకు రాసుకుంటే సరి.


# స్వీట్ సమోసా



**కావలసినవి :**
మైదా, రెండు కప్పులు, బొంబాయిరవ్వ- చెంచా, నెయ్యి, పావుకప్పు, నూనె: వేయించేందుకు సరిపడా.
స్టఫింగ్‌కోసం : కోవా : కప్పు, చక్కెరపొడి : అరకప్పు, కొబ్బరిపొడి: టేబుల్‌స్పూను, యాలకులపొడి: చెంచా, బాదం, జీడిపప్పు, కిస్‌మిస్ పలుకులు : అన్నీ కలిపి ముప్పావుకప్పు,
పాకం కోసం : నీళ్లు, పావుకప్పు, చక్కెర : కప్పు.

**తయారీ విధానం:** ముందుగా ఓ గిన్నెలో మైదా, బొంబాయిరవ్వ వేసుకుని బాగా కలపాలి. తరవాత నీళ్లు చల్లుకుంటూ చపాతీపిండిలా కలిపి ఓ చెంచా నెయ్యి వేసి మరోసారి కలిపి పెట్టుకోవాలి. స్టౌ మీద బాణలి పెట్టి మిగిలిన నెయ్యి వేయాలి. అది కరిగాక బాదం, కిస్‌మిస్ జీడిపప్పు పలుకులు వేసి వేయించి తరువాత కోవా, చక్కెర, కొబ్బరిపొడి, యాలకులపొడి వేసి రెండు నిమిషాలయ్యాక దింపేయాలి. మరో గిన్నెలో నీళ్లు, చక్కెర తీసుకుని చపాతీలా వత్తి మధ్యకు కోయాలి. అలా కోసిన చపాతీ ముక్క మధ్యలో ఒకటిన్నర చెంచా కోవా మిశ్రమాన్ని ఉంచి సమోసా ఆకృతి వచ్చేలా మూసేయాలి. ఇలా అన్నీ చేసుకుని రెండు చొప్పున కాగుతోన్న నూనెలో వేసి ఎర్రగా వేయించుకుని రెండు నిమిషాలయ్యాక చక్కెరపాకంలో ముంచి తీయాలి.

# పండ్ల పూలసజ్జలు









మన ఇళ్లల్లో చిన్న పూలసజ్జలు ఉంటాయి. సాధారణంగా గుడికి వెళ్లేప్పుడు వాటిలో పూలూ, పండ్లూ తీసుకెళ్లాం. లేదంటే భోజనాల బల్లమీద అలంకారంగా ఉంచుతాం. ఆ పూల సజ్జలు పండ్లతో తయారైతే.. వాటిని పండ్లతో నింపి.. టీపాయ్ మీద పెడితే.. కళ్లకు విందేగా! మీరూ చేసి చూడండిలా!













# పిల్లలు పాలు తాగట్లేదా ?

పిల్లలకు పాలు బలవర్ధకమైన ఆహారం అన్న సంగతి తెలిసిందే. ఇంకా చెప్పాలంటే పుట్టగానే వారికి మొట్టమొదట అంటే ఆహారం కూడా అదే. అయితే పిల్లలు పసి తనంలో తాగే తల్లిపాల ద్వారా వారి ఎదుగుదలకు కావాల్సిన పోషకాలన్నీ అందడంతో పాటు అవి వారికి ఎంతో రుచిగానూ ఉంటాయి. కానీ పెరిగే ఇచ్చే సాధారణ పాలు అంతగా రుచించిక చాలామంది పిల్లలు పాలు తాగడానికి.. తల్లిని పదే పదే సతాయిస్తారు. ఫలితంగా పాల ద్వారా వారి శరీర ఎదుగుదలకు అందాల్సిన పోషకాలు అందకుండాపోతాయి. అలాగని వారిని పట్టించుకోకుండా వదిలేయలేం. కాబట్టి రోజూ పిల్లలు తాగే పాలు మరింత రుచికరంగా తయారు చేయాలి. అప్పుడే వారు మరింత ఇష్టంతో పాలు తాగుతారు. మరి, పిల్లలకు రుచికరమైన పాలు అందించడమెలాగో తెలుసుకుందాం..



**తయారు చేయండిలా!**
పిల్లల ఎదుగుదలకు ఎంతగానో పాలు అందించే వారు ఇష్టంగా తాగాలంటే రకరకాల పండ్లతో స్మూతీలు, మిల్క్ షేక్స్‌గా తయారు చేసి వారికి అందించాలి. అయితే వీటి తయారీలో పండ్ల పరిమాణం కాస్త తక్కువగా, పాల పరిమాణం ఎక్కువగా ఉండేలా చూసుకోవాలి. ఎక్కువ మొత్తంలో పాలు వారికి అందించవచ్చు. అలాగే ఖిఎక్కువ తియ్యగా ఉంటే త్వరగా తాగుతారు కదా.. అని చక్కెర అధికంగా వేయకూడదు. ఎందుకంటే మొదట వారికి ఎక్కువ తీపితో అందించి.. తర్వాత క్రమంగా తీపి తగ్గిస్తే వారు ఇవి కూడా తాగలేరు. అలాగే అధిక చక్కెర వినియోగించడం వల్ల ఇతరత్రా ఆరోగ్య సమస్యలు తలెత్తే అవకాశం కూడా ఉంటుంది. చాలామంది పిల్లలు కేవలం పాలు మాత్రమే ఇస్తే తాగరు. అందులో బాదం, పిస్తా, కుంకుమపువ్వు, చాక్లెట్.. వంటి ఫ్లేవర్లతో కూడిన శక్తిమంతమైన, రుచికరమైన పదార్థాలను కలిపితే గానీ వాటి మొహం కూడా చూడరు. అయితే కొంతమంది తల్లులు మాత్రం వీటిని పాలలో కలపడం వల్ల పాల నాణ్యత దెబ్బతింటుందని భావిస్తున్నారు. కానీ రుచి కోసం పిల్లల పాలలో కలపడానికి ప్రత్యేకంగా తయారు చేసిన కొన్ని ఉత్పత్తులు ప్రస్తుతం మార్కెట్లో లభిస్తున్నాయి. వాటిని ఉపయోగించవచ్చు. అలాగే పోషకాహార నిపుణులలో సలహా తీసుకుని కూడా రుచి కోసం కలిపే పదార్థాల్ని ఎంచు కోవచ్చు. ఫలితంగా పిల్లలకు పాలు రుచిగా మారడంతో పాటు పాలలో ఉండే క్యాల్షియం, విటమిన్ డి.. వంటి పోషకాలు పిల్లలకు సమృద్ధిగా అందుతాయి.

**వెన్నతో పాటే..** వెన్నతో కూడిన పాలు చాలా రుచిగా ఉంటాయి. అయితే కొంతమంది తల్లులు పిల్లలకు వీటిని నేరుగా ఇస్తే.. అందులోని కొవ్వులు శరీరంలోకి చేరి.. లేనిపోని సమస్యలకు దారితీస్తాయన్న సందేహంతో వెన్నుపోటు పొడిచి అందిస్తారు. కానీ ఇలాంటి పాలు పిల్లలకు అస్సలు రుచించవు. అందుకే పాలు ఇవ్వడం ప్రారంభించినప్పుడు వెన్నతోనే ఇస్తూ.. క్రమంగా అందులోని వెన్న శాతాన్ని తగ్గిస్తే మంచిది. ఫలితంగా వారికి పాలు రుచించడంతో పాటు కొన్ని రోజుల తర్వాత వెన్న తొలగించిన పాలను తాగడానికి కూడా పిల్లలు అలవాటు పడే అవకాశం ఉంటుంది. ఇవి కలపొచ్చు. పిల్లలు ఉదయం బ్రేక్ ఫాస్ట్ గా తినడానికి ఇష్టపడే కార్న్ ఫ్లేక్స్, చాకోస్.. నేరుగా అందించకుండా.. పాలలో కలిపి ఇవ్వడం శ్రేయస్కరం. వీటిలోని రుచి పాలలోకి చేరి.. పాలు మరింత రుచిగా మారతాయి. ఫలితంగా వారు పదార్థాలను తిని. అలాగే పాలు కూడా తాగుతారు. ఇలా మీరు అందించే ఆహారంతో అటు పాలు తాగడం, ఇటు బ్రేక్ ఫాస్ట్ చేయడం... రెండూ పూర్తవుతాయి. అలాగే ఓట్మీల్, పాస్తా.. వంటి పదార్థాల్లో నీళ్లకు బదులుగా పాలను ఎక్కువగా ఉపయోగించడం కూడా మంచిదే.

# పరమశివుడి అనుమతి

**సీతాపహరణ తర్వాత రామలక్ష్మణులు** దండకారణ్యంలో సంచరిస్తుంటే. వాళ్లకో మనోహరమైన ప్రాంతం కనిపించింది. సీతమ్మవారి జాడ తెలిసేవరకూ అక్కడే నివసించాలనుకున్నా శ్రీరాముడు. అతడి సంకల్పాన్ని బలపరిచాడు లక్ష్మణుడు. సోదరా నాతో ఏకీభవించినందుకు సంతోషం. అయితే ఇదెవరిదో తెలుసుకోవాలి. వారి అనుమతి లేకుండా ఉండటం భావ్యం కాదు కదా! కనుక చుట్టుపక్కల ఎవరైనా ఉన్నారేమో చూడు, వారితో మాట్లాడుదాం అన్నాడు రాముడు. వెంటనే లక్ష్మణుడు పరిసరాలను పరిశీలిస్తూ కొంత దూరం వెళ్లగా.. ఉసిరి, మారేడు చెట్ల మధ్యన శివాలయం కనిపించింది.కానీ అక్కడెవరూ లేరు. తిరిగొచ్చి సంగతి తెలియజేశాడు. అయితే ఈ ప్రాంతానికి పరమ శివుడే అధిపతి అయ్యుంటాడు. ఆయన అనుమతి తీసుకో లక్ష్మణా అన్నాడు రాముడు.



లక్ష్మణుడు శివాలయం వద్దకు వెళ్లి, శివుడి ఆజ్ఞకై అర్థించాడు. వెంటనే శివలింగం నుంచి ఉజ్వలంగా ఉన్న మూర్తి వెలువడి, అద్భుతంగా నృత్యం చేసి అదృశ్యమైంది. అలా ఎందుకు జరిగిందో, దాని భావం ఏమిటో లక్ష్మణుడికి అర్థం కాలేదు.సోదరుడి వద్దకు వచ్చి విషయం చెప్పాడు. రాముడు చిన్నగా నవ్వి. సోదరా! శివుడి ఆజ్ఞ లభించింది! కుటీరం నిర్మించు అన్నాడు. ఆజ్ఞ ఎప్పుడు లభాంచింది? ఆశ్చర్యంగా అడిగాడు లక్ష్మణుడు. లక్ష్మణా! మితిమీరిన స్వార్థం, జిహ్వా చాపలనయత్రం, కామ వికారాలే కష్టాలకు మూలం. వీటిని గనుక నియంత్రించుకోగలిగితే.. ఇక్కడే కాదు- ఎక్కడైనా సుఖంగా జీవించవచ్చు! ఈ మూడింటినీ మనం నిగ్రహించుకోగలమని పరమశివుడు గ్రహించాడు. కనుకనే నృత్య భంగిమలో దర్శనమిచ్చి తన అంగీకారాన్ని తెలియజేశాడు అంటూ వివరించాడు శ్రీరాముడు.

ఆధ్యాత్మికం

# బొమ్మలతో ఆడదాం !

పిల్లలతో సరదాగా కబుర్లు చెబుతున్నప్పుడో, చిన్ననాటి స్నేహితులు కలిసినప్పుడో... ఒకప్పుడు అది నా ఫేవరెట్ బొమ్మ, ఆ కార్టూని వదలకుండా చూసేవాళ్లంఖి అని గుర్తు తెచ్చుకుంటూ ఉంటాం కదా! తలచుకున్నప్పుడు తెలియకుండానే ఆనందం. ఆరోజులు తిరిగొస్తే బాగుంటుందన్న చిన్న ఆశ. అంతలోనే అది అసాధ్యమని తేలగానే నిరాశతోకూడిన చిన్న నిట్టూర్పు. అలాకాకుండా ఆ బాల్యం కొనసాగిద్దామా? దాన్నే కిడల్టింగ్ అంటున్నారు. ఇప్పుడది ఓ ట్రెండ్ కిడ్, అడల్ట్ కలిపి కిడల్టింగ్ పిలుస్తున్నాం. అంటే ఏమీలేదు... చిన్నతనాన్ని గుర్తుచేస్తూ మనలో ఆనందాన్ని నింపే పనులు చేయడమంటే, మెత్తగా, చూడగానే హత్తుకోవాలనిపించే టెడ్డీలంటే ఇష్టమా? ఇంకేం అవకాశమున్నప్పుడల్లా కొనుక్కోండి. కార్టూన్లంటే ప్రాణమా... హాయిగా చూసేయండి. వీడియోగేమ్‌లు, డ్రాయింగ్, కలర్ నింపడం, ఇసుకలో ఆడటం... మరీ ఈ వయసులో ఏం చేసిన మీమాంసలు పోక చక్కగా చేసుకుంటూ పోండి, ఊహా ఎంత బాగుందో కదా! ఇది చేసే మేలూ ఎక్కువే ఎంతైనా నచ్చిన పనులు కదా... ఉంటే



తెలియకుండానే ఒత్తిడి పరారైపోతుంది. అంతేనా... వీడియోగేమ్‌లు, లెగోస్, బొమ్మలు గీయడం వంటివాటికి బుర్రకి పనిచెప్పాలి. దీనితో సృజనాత్మకత పెరుగుతుంది. యాంత్రిక జీవితంలో పడి ఎన్నింటిని మిస్ అవుతున్నామో కదా! ఇవి చిన్నతనాన్ని గుర్తు చేయడమే కాదు... చిన్న చిన్న వాటిల్లో ఆనందాన్ని వెతుక్కోవడమూ నేర్పుతాయి. కొన్నిసార్లు ఒక్కరమే ఆడాలనిపించదు. దీంతో మన పెద్దవాళ్లనో, స్నేహితులనో, పిల్లలతో ఆటలోకి లాగేస్తాం. ఇది తెలియకుండానే బంధాలను దగ్గర చేస్తుంది. మొత్తంగా తిరిగి చిన్నపిల్లలుగా ప్రవర్తిస్తూ జీవితంలో ఆనం దాన్ని వెతుక్కుంటామన్న మాట, ఇంటి బాధ్యతలు, ఆఫీసు ఒత్తిళ్లు అన్నీ పక్కనపెట్టి అయిపోదామా ఓసారి చిన్నపిల్లలం?

# ఛాంపియన్స్ ట్రోఫీలో..రన్నింగ్స్ హీరోస్



## అత్యధిక రన్స్‌లో నెంబర్ 1గా క్రిస్ గేల్

## టాప్ 10లో భారత్ ప్లేయర్లు

**న్యూఢిల్లీ;** త్వరలోనే ఛాంపియన్స్ ట్రోఫీ-2025 మొదలు కాబోతోంది. ఈ నెల 19 నుంచి ఈ టోర్నీ ప్రారంభం కానుంది. క్రికెట్ టోర్నమెంట్ మొదలవుతుందంటే అభిమానుల కళ్లన్నీ దానిమీదే ఉంటాయి. అది ఐసీసీ ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించే అంతర్జాతీయ టోర్నీ అయితే ప్రత్యేకంగా చెప్పక్కర్లేదు. అభిమానులు రికార్డుల గురించి పలు లెక్కలేసుకుంటారు. ఇప్పటివరకూ 9 సార్లు ఛాంపియన్స్ ట్రోఫీ నిర్వహించగా, ఈ నెలలో 10వ ఎడిషన్ ప్రారంభం కానుంది. ఈ టోర్నీ హిస్టరీలో ఇప్పటి వరకూ అత్యధిక రన్స్ సాధించిన టాప్ 10 బ్యాటర్లలో ముగ్గురు టీమిండియా ప్లేయర్లు ఉన్నారు. వెస్టిండీస్ విధ్వంసకర బ్యాటర్, లజెండరీ క్రికెటర్ క్రిస్ గేల్ ట్రోఫీ చరిత్రలో అత్యధిక పరుగులు చేసిన నెంబర్ 1 స్థానంలో ఉన్నాడు. గేల్ 17 మ్యాచ్‌లలో 791 పరుగులు చేశాడు. ఇందులో 3 సెంచరీలు, ఒక హాఫ్ సెంచరీ ఉన్నాయి. 2006 లో జరిగిన ఛాంపియన్స్ ట్రోఫీలో గేల్ 474 రన్స్ చేసి, ఆ సీజన్లో అత్యధిక పరుగులు సాధించిన ఆటగాడిగా నిలిచాడు. అలాగే శ్రీలంక మాజీ క్రికెటర్ మహేల జయవర్ధనే రెండో స్థానంలో ఉన్నాడు. జయవర్ధనే ఛాంపియన్స్ ట్రోఫీ చరిత్రలో 22 మ్యాచ్‌ల్లో 742 పరుగులు చేశాడు. ఇందులో 5 అర్ధ సెంచరీలు ఉన్నాయి. మూడో స్థానంలో భారత్ మాజీ స్టార్ శిఖర్ ధావన్ ఇండియా తరఫున అత్యధిక పరుగులు చేసిన ఆటగాడిగా నిలిచాడు. ఈ ట్రోఫీలో 10 మ్యాచ్‌ల్లో 701 పరుగులు సాధించాడు. టీమ్‌ఇండియా 2013లో ఛాంపియన్స్ ట్రోఫీ నెగ్గడంలో గబ్బర్ పాత్రే కీలకం. అందులో 5 మ్యాచ్‌ల్లో 363 పరుగులు సాధించి ప్లేయర్ ఆఫ్ ది టోర్నమెంట్‌గానూ నిలిచాడు. ఇక శ్రీలంక దిగ్గజం, వికెట్ కీపర్ కుమార సంగక్కర నాలుగో స్థానంలో ఉన్నాడు. 22 మ్యాచ్‌ల్లో 683 పరుగులు చేశాడు. టోర్నమెంట్‌లో సంగక్కర 4 హాఫ్ సెంచరీలు కూడా నమోదు చేశాడు. టీమ్‌ఇండియా మాజీ కెప్టెన్ సౌరవ్ గంగూలీ ఈ లిస్ట్‌లో ఐదో స్థానంలో ఉన్నాడు. తన అసాధారణ బ్యాటింగ్, నాయకత్వ లక్షణాలతో భారత్‌కు 2003లో తొలి ఛాంపియన్స్ ట్రోఫీ అందించాడు. 13 మ్యాచ్‌ల్లో 665 పరుగులు చేశాడు. దీంతో ఛాంపియన్స్ ట్రోఫీలో అత్యధిక పరుగులు చేసిన భాటటటరత ఆటగాళ్లలో గంగూలీది రెండో స్థానం. కాగా, ఈ లిస్టులో దక్షిణాఫ్రికా జట్టు నుంచి స్థానం సంపాదించిన ఏకైక ఆటగాడు జాక్వెస్ కలిస్. ఈ మాజీ ఆల్ రౌండర్ ఛాంపియన్స్ ట్రోఫీలో 17 మ్యాచ్‌ల్లో 653 పరుగులు చేశాడు. కాగా ఛాంపియన్స్ ట్రోఫీ చరిత్రలో అత్యధిక పరుగులు సాధించిన ఆటగాళ్లలో రాహుల్ ద్రావిడ్‌ది ఏడోస్థానం. ఈ టోర్నమెంట్‌లో 19 మ్యాచ్‌ల్లో 627 పరుగులు సాధించాడు. ఆస్ట్రేలియా తరఫున ఈ జాబితాలో స్థానం పొందిన ఒకే ఒక్క ఆటగాడు, దిగ్గజ కెప్టెన్ రికీ పాంటింగ్. పాంటింగ్ ఛాంపియన్స్ ట్రోఫీలో 18 మ్యాచ్‌ల్లో 593 పరుగులు చేయగా, అందులో 4 హాఫ్ సెంచరీలు, 1 సెంచరీఉన్నాయి. తొమ్మిదో ఆటగాడిగా వెస్టిండీస్ దిగ్గజం చంద్రపాల్ నిలిచాడు. టోర్నీలో 587 పరుగులు సాధించాడు. ఇందులో 5 అర్ధ సెంచరీలు సైతం ఉన్నాయి. ఇక శ్రీలంక లెజెండ్, అగ్రెసివ్ బ్యాటర్ సనత్ జయసూర్య ఈ జాబితాలో చివరిస్థానంలో నిలిచాడు. ఛాంపియన్స్‌లో అతడు 20 మ్యాచ్‌ల్లో 536 రన్స్ చేశాడు.




### మహిళల అండర్ 19 టీ20 వరల్డ్ ఛాంపియన్‌షిప్‌లో..

## విశ్వ విజేతగా భారత్ అమ్మాయిలు

### ఫైనల్లో 9 వికెట్ల తేడాతో దక్షిణాఫ్రికా ఔట్

**న్యూఢిల్లీ;** టీమ్‌ఇండియా అండర్ 19 అమ్మాయిలు విశ్వ విజేతలుగా నిలిచారు. అండర్-19 టీ 20 వరల్డ్ ఛాంపియన్ టోర్నమెంట్‌లో టైటిల్ నెగ్గారు. ఆదివారం సౌతాఫ్రికాతో జరిగిన ఫైనల్ మ్యాచ్‌లో భారత్ 9 వికెట్ల తేడాతో నెగ్గింది. సఫారీ జట్టు నిర్దేశించిన 83 పరుగుల లక్ష్యాన్ని, టీమ్‌ఇండియా అమ్మాయిలు 11.2 ఓవర్లలో ఒకే 1 వికెట్ కోల్పోయి ఛేదించారు. గొంగడి త్రిష (33 బంతుల్లో 44 పరుగులు, 8 ఫోర్లు) స్వల్ప ఛేదనలో అదరగొట్టింది. సనికె చల్కె (26 పరుగులు) రాణించింది. సౌతాఫ్రికా బౌలర్లలో రెనెకె 1 వికెట్ దక్కించుకుంది. అంతకుముందు బ్యాటింగ్ చేసిన సౌతాఫ్రికా నిర్ణీత 20 ఓవర్లలో 82 పరుగులకు ఆలౌటైంది. భారత బౌలర్ల విజృంభనతో సఫారీ జట్టు విలవిల్లాడింది. మికీ వాన్ (23 పరుగులు)టాప్ స్కోరర్‌గా నిలిచింది. నలుగురు ప్లేయర్లు పరుగుల ఖాతా తెరవకుండానే పెవిలియన్ చేరారు. టీమ్‌ఇండియా బౌలర్లలో త్రిష 3 వికెట్లు, పరునిక 2 వికెట్లు, ఆయూషి 2 వికెట్లు, వైష్ణవి 2 వికెట్లు, షబ్నమ్ 1 వికెట్ దక్కించుకున్నారు. కాగా ఈ టోర్నీలో ఇప్పటికే సెంచరీ బాదిన త్రిష ఫైనల్‌లోనూ మూడు వికెట్లతో రాణించింది. అటు ఛేదనను కూడా దూకుడుగా ఆరంభించింది. ఈ మ్యాచ్‌లో పరుగులు చేసింది. భారత్ వరుసగా రెండోసారి ఛాంపియన్‌గా నిలిచింది.

### రంజీ ట్రోఫీలో..

## విజయంతో ముగించిన ఆంధ్ర

### 6 వికెట్ల తేడాతో రాజస్థాన్ చిత్తు

**న్యూఢిల్లీ:** ప్రతిష్టాత్మక దేశవాళీ క్రికెట్ టోర్నమెంట్ రంజీ ట్రోఫీ సీజన్‌ను ఆంధ్ర జట్టు విజయంతో ముగించింది. ఎలైట్ గ్రూప్ బిలో భాగంగా జరిగిన పోరులో ఆంధ్ర జట్టు 6 వికెట్ల తేడాతో రాజస్తాన్ జట్టును చిత్తు చేసింది. తాజా సీజన్లో ఆశించిన స్థాయిలో రాణించలేకపోయిన ఆంధ్ర జట్టుకు ఇదేతొలి విజయం కావడం గమనార్హం. ఓవర్‌నైట్ స్కోరు 7 వికెట్లు నష్టానికి 95 పరుగులతో మూడో రోజు రెండో ఇన్నింగ్స్ కొనసాగించిన రాజస్తాన్ చివరకు 39.4 ఓవర్లలో 114 పరుగులకు ఆలౌటైంది. అభిజిత్ తోమర్ (31), అజయ్ సింగ్ (30 నాటౌట్, 3 ఫోర్లు, 2 సిక్సు) కాస్త పోరాడారు. ఆంధ్ర జట్టు బౌలర్లలో త్రిపురాణ విజయ్ మరో సారి 5 వికెట్లతో విజృంభించగా, పృథ్వీ రాజ్ 4 వికెట్లు తీశాడు. అనంతరం 153 పరుగుల లక్ష్య సాధనలో భాగంగా రెండో ఇన్నింగ్స్ ప్రారంభించిన ఆంధ్ర జట్టు 31 ఓవర్లలో 4 వికెట్లు కోల్పోయి 157 పరుగులు చేసి గెలిచింది. రికీభుయ్ (76 బంతుల్లో 62 పరుగులు, 7 ఫోర్లు , 2 సిక్సులు) అర్ధశతకంతో మెరవగా, శ్రీకర్ భరత్ (4 పరుగులు, 5 ఫోర్లు), కరణ్ షిండే (35 పలుగులతో నాటౌట్, 7 ఫోర్లు) రాణించారు. ఇక రాజస్తాన్ బౌలర్లలో ఖలీల్ అహ్మద్ 2 వికెట్లు పడగొట్టాడు. అంతకుముందు రాజస్తాన్ తొలి ఇన్నింగ్స్‌లో 258 పరుగులు చేయగా, ఆంధ్ర జట్టు 220 పరుగులు చేసింది. రెండు ఇన్నింగ్స్‌తో కలిపి10 వికెట్లు పడగొట్టిన ఆఫ్‌స్పిన్నర్ విజయ్‌కు ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్ అవార్డు దక్కింది.

## హాకీ ఇండియా లీగ్ ఛాంపియన్‌గా బెంగాల్ టైగర్స్

### 3 గోల్స్ తేడాతో హైదరాబాద్ తూఫాన్స్ ఓటమి



**న్యూఢిల్లీ:** పది నిమిషాల వ్యవధిలో మూడు గోల్స్, ఆ తర్వాత మ్యాచ్ మరో ఆరు నిమిషాల్లో ముగుస్తుందనగా మరో గోల్ వెరసి పురుషుల హాకీ ఇండియా లీగ్ (హెచ్‌ఐఎల్)లో బెంగాల్ టైగర్స్ జట్టు ఛాంపియన్‌గా అవతరించింది. హోరాహోరీగా జరిగిన టైటిల్ పోరులో రూపిందర్ సింగ్ పాల్ కెప్టెన్సీలోని బెంగాల్ టైగర్స్ జట్టు 4-3 గోల్స్ తేడాతో హైదరాబాద్ తూఫాన్స్ జట్టును ఓడించింది. బెంగాల్ టైగర్స్ జట్టు తరఫున జుగ్‌రాజ్ సింగ్ (25వ, 32వ, 35వ నిమిషాల్లో) మూడు గోల్స్ చేసి హ్యాట్రిక్ నమోదు చేయగా, స్యామ్ లేన్ (54వ నిమిషంలో) గెలుపు గోల్ కొట్టాడు. ఇక హైదరాబాద్ తూఫాన్స్ తరఫున గొంజాలో పీలాట్ (9వ, 39వ నిమిషాల్లో) రెండు గోల్స్ సాధించగా, అమన్దీప్ లాక్రా (26వ నిమిషంలో) ఒక గోల్ చేశాడు. కాగా ఏడేళ్ల విరామం తర్వాత హాకీ ఇండియా లీగ్‌ను పునరుద్ధరించారు. గత ఏడాది డిసెంబర్ 28వ తేదీన హాకీఇండియా లీగ్ మొదలైంది. ఇక విజేతగా నిలిచిన బెంగాల్ టైగర్స్ జట్టుకు రూ.3 కోట్లు. రన్నరప్ హైదరాబాద్ తూఫాన్స్ జట్టుకు రూ. 2 కోట్లు, మూడో స్థానంలో నిలిచిన సూర్మా హాకీ క్లబ్ జట్టుకు రూ.1 కోటి నగదు పురస్కారం లభించింది. ఈ హాకీ ఇండియా లీగ్‌లో మొత్తం ఎనిమిది జట్లు పోటీపడగా, లీగ్ దశ మ్యాచ్ ముగిశాక బెంగాల్ టైగర్స్ జట్టు 19 పాయింట్లతో టాపర్‌గా నిలిచింది. తుదకు బెంగాల్ టైగర్స్ జట్టుకే టైటిల్ లభించడం విశేషం. కాగా హాకీ ఇండియా లీగ్‌లో బెస్ట్ గోల్ కీపర్‌గా బ్రికమ్‌జీత్ సింగ్ (రూ.10లక్షలు, హైదరాబాద్ తూఫాన్స్), అప్‌కమింగ్ ప్లేయర్‌గా అర్ష్ దీప్ (రూ.10 లక్షలు, హైదరాబాద్ తూఫాన్స్), టాప్ స్కోరర్‌గా జుగ్‌రాజ్ సింగ్ (బెంగాల్ టైగర్స్, రూ.10 లక్షలు), బెస్ట్ ప్లేయర్ ఆఫ్ ద టోర్నీగా సుఖ్‌జిత్ సింగ్ (రూ.20 లక్షలు,బెంగాల్ టైగర్స్) ఎంపికయ్యారు. యూపీ రుద్రాస్ జట్టుకు ఫెయిర్ ప్లే అవార్డు లభించింది.

## తొలి టెస్టులో ఆస్ట్రేలియా గెలుపు

### శ్రీలంక చరిత్రలో 242 తేడాతో అతి పెద్ద ఓటమి

**న్యూఢిల్లీ:** శ్రీలంకతో తొలి టెస్టులో ఆస్ట్రేలియా ఘన విజయం సాధించింది. ఆతిథ్య జట్టును ఏకంగా ఇన్నింగ్స్ 242 పరుగుల తేడాతో మట్టి కరిపించింది. తద్వారా రెండు మ్యాచ్‌ల టెస్టు సిరీస్‌లో 1-0తో ఆధిక్యంలోకి వెళ్లింది. కాగా ప్రపంచ టెస్టు ఛాంపియన్‌షిప్ 2023-25 సీజన్‌లో ఆసీస్ ఇప్పటికే ఫైనల్‌కు చేరుకుంది. అయితే, ఈ ఎడిషన్లో ఆఖరిగా రెండు మ్యాచ్‌ల టెస్టు సిరీస్ ఆడేందుకు శ్రీలంక పర్యటనకు వచ్చింది. ఈ టూర్లో భాగంగా రెండు వన్డేలు కూడా ఆడనుంది. ఈ క్రమంలో తొలుత గాలె వేదికగా శ్రీలంక-ఆస్ట్రేలియా జట్ల మధ్య మొదటి టెస్టు ఆరంభమైంది. ఈ మ్యాచ్‌లో టాస్ గెలిచిన ఆస్ట్రేలియా తొలుత బ్యాటింగ్ చేసింది. ఓపెనర్ ఉస్మాన్ ఖవాజా డబుల్ సెంచరీ (232)తో చెలరేగగా, ట్రవిస్ హెడ్ మెరుపు అర్ధ శతకం (40 బంతుల్లో 57) బాదాడు. మిగతా వాళ్లలో వన్‌డౌన్ బ్యాటర్ మార్నస్ లబుషేన్ (20) మరోసారి విఫలం కాగా, కెప్టెన్ స్టీవ్ స్మిత్ అద్భుత శతకం (141)తో దుమ్మురేపాడు. ఇక టెస్టు అరంగేట్రం లోనే జోస్ ఇంగ్లిష్ సెంచరీ (102)తో మెరిసి తన విలువను చాటుకోగా, వికెట్ కీపర్ బ్యాటర్ అలెక్స్ క్యారీ (46 నాటౌట్) కూడా ఫర్వాలేదనిపించాడు. టెయిలెండర్లలో బ్యూ వెబ్‌స్టర్ (23), మిచెల్ స్టార్క్ (19 నాటౌట్) తమ శక్తిమేర పరుగులు రాబట్టారు. ఈ క్రమంలో 154 ఓవర్లలో 6 వికెట్ల నష్టానికి 654 పరుగుల వద్ద ఉన్న వేళ ఆస్ట్రేలియా తమ తొలి ఇన్నింగ్స్‌ను డిక్లేర్ చేసింది. లంక బౌలర్లలో స్పిన్నర్లు ప్రభాత్ జయసూర్య, జెఫ్రీ వాండర్సే మూడేసి వికెట్లు దక్కించుకున్నారు. ఇక తమ తొలి ఇన్నింగ్స్ ఆరంభం నుంచే శ్రీలంక తడబడింది. ఓపెనర్లు ఒషాడా ఫెర్నాండో, దిముత్ కరుణరత్న ఏడేసి పరుగులు చేసి పెవిలియన్‌కు చేరగా, వన్‌డౌన్‌లో వచిచన దినేశ్ చండిమాల్ ఇన్నింగ్స్ చక్కదిద్దే బాధ్యత తీసుకున్నాడు. మొత్తంగా 139 బంతులు ఎదుర్కొన్ని 9 ఫోర్ల సాయంతో 72 పరుగులు చేశాడు. అయితే ఆస్ట్రేలియా స్పిన్నర్ అద్భుత బంతితో చండిమాల్‌ను వికెట్ల ముందు దొరకబుచ్చుకోవడంతో శ్రీలంక బ్యాటింగ్ ఆర్డర్ వేగంగా పతనమైంది.

# టాక్స్ ఆదాకు ఈ టిప్స్!


**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 2:** కొత్త ఆర్థిక సంవత్సరంలో ఆదాయపు పన్ను ఆదా చేసుకోవడానికి చాలా మార్గాలు ఉన్నాయి. కొన్ని ట్రిక్స్ పాటిస్తే మీ పన్ను భారాన్ని తగ్గించుకోవచ్చంటున్నారు ఆర్థిక నిపుణులు. ప్రతి సంవత్సరం ఆర్థిక సంవత్సరం చివరలో అంటే జనవరి, ఫిబ్రవరిలో పన్నులను ప్లాన్ చేయడం ఆలస్యం చేయడమే కాకుండా ఒత్తిడిని కూడా సృష్టిస్తుంది. ఈ పనిని ఆర్థిక సంవత్సరం చివరిలో చేస్తే, అది పన్ను ప్రణాళిక కాదు, పన్ను సమ్మతి. పన్ను ప్రణాళిక వాస్తవానికి పన్ను బాధ్యతను తగ్గించడానికి వ్యూహాన్ని సిద్ధం చేయడం, దీనిని ముందుగానే ప్రారంభించాలి. పన్ను ప్రణాళిక, ఆర్థిక ప్రణాళిక కలిసి ఉంటాయి. ఏడాది పొడవునా పన్ను ప్రణాళిక కొనసాగుతుంది. ఆదర్శవంతంగా ఇది




ఆర్థిక సంవత్సరం ప్రారంభంలోనే ప్రారంభించాలి. మీరు మీ పన్ను పరిస్థితి, ఖర్చులు, మినహాయింపులు, తగ్గింపులు మొదలైనవాటిని పరిగణించాలి. ఇది మీ పన్ను బాధ్యత గురించి, మీపన్ను బాధ్యతను చట్టబద్ధంగా ఎలా తగ్గించుకోవచ్చో మీకు ఒక ఆలోచనను అందిస్తుంది. జీతం పొందే వ్యక్తులు అటువంటి పన్ను విధానాన్ని ఎంచుకోవచ్చు. ఇది వారికి ప్రయోజనకరంగా ఉంటుంది. సరైన పన్ను ప్రణాళికతో మీరు మీ పన్ను బాధ్యతలను చాలా వరకు తగ్గించుకోవచ్చు. పన్ను ఆదా ఎంపికల గురించి తెలుసుకోండి. చాలా మంది పన్ను చెల్లింపుదారులకు ఆదాయపు పన్ను సెక్షన్ 80సి గురించి తెలిసిందే. అయితే ఇది కాకుండా, అనేక పన్ను ఆదా ఎంపికలు అందుబాటులో ఉన్నాయి. వీటిని పాత పన్ను విధానంలో పొందవచ్చు. ఉదాహరణకు మీరు సెక్షన్ 80సి కింద రూ.1.5 లక్షల పరిమితికి మించి పెట్టుబడి పెట్టాలనుకుంటే, మీరు సెక్షన్ 80సిసిడి (1బి) రూపంలో ఎన్‌పిఎస్‌కి సహకరించవచ్చు. దీని ద్వారా అదనంగా రూ.50,000 ఆదా చేసుకోవచ్చు. ఇది కాకుండా అనేక ఇతర ఎంపికలు కూడా ఉన్నాయి. సెక్షన్ 80సి: ఆదాయపు పన్ను చట్టంలోని సెక్షన్ 80సి పబ్లిక్ ప్రావిడెంట్ ఫండ్ (పిపిఎఫ్), ఈక్విటీ లింక్డ్ సేవింగ్ స్కీమ్ (ఇఎల్ఎస్ఎస్), నేషనల్ సేవింగ్స్ సర్టిఫికేట్ (ఎన్ఎస్‌సి), ఉద్యోగుల ఆదాయపు పన్ను పథకం వంటి పన్ను ఆదా పెట్టుబడులకు అనేక మార్గాలను అందిస్తుంది. ఇందులో మీరు ఏటా రూ.1.5 లక్షలు ఆదా చేసుకోవచ్చు. ఆరోగ్య బీమా ప్రీమియం: స్వీయ, జీవిత భాగస్వామి, పిల్లలు, తల్లిదండ్రుల కోసం ఆరోగ్య బీమా పాలసీల కోసం చెల్లించిన ప్రీమియం సెక్షన్80డి కింద మినహాయింపుకు అర్హమైనది. మీరు ఈ మినహాయింపును పొందకుంటే పన్ను బాధ్యతపెరగవచ్చు. ఎన్‌పిఎస్‌కి చేసిన విరాళాలు సెక్షన్ 80సి కింద అందుబాటులో ఉన్న పరిమితిని మించి ఉంటే సెక్షన్ 80సిసిడి (1బి) కింద పన్ను మినహాయింపుకు అర్హులు. ఈ అదనపు మినహాయిం పును పొందక పోతే పన్ను ఆదా అవకాశాలను కోల్పోవచ్చు.

# టూవీలర్లలో కింగ్ 'హీరో జూమ్'

**ముంబై, ఫిబ్రవరి 2:** ప్రముఖ ద్విచక్ర వాహనాల తయారీ సంస్థ హీరో నుంచి జూమ్ 160 పేరుతో కొత్త స్కూటర్ విడుదలైంది. ఇదే విభాగంలో యమహా ఏరోక్స్ 155 స్కూటర్ కూడా మార్కెట్‌లో అందుబాటులో ఉంది. ఈ రెండు స్కూటర్ల మధ్యతేడాలు, ధర, ఇతర వివరాలను తెలుసుకుందాం. సాధారంగా దేశంలో విక్రయిస్తున్న స్కూటర్ల ఇంజిన్ సామర్థం 125సీసీకి మించి ఉండదు. విదేశీ ఓఈఎంల నుంచి మాత్రమే ఖరీదైన మ్యాక్సీ స్కూటర్లు విడుదలయ్యాయి. 2021లో యమహా ఏరోక్స్‌ను 155 సీసీతో మార్కెట్‌లోకి తీసుకువచ్చారు. ఇదిమినహా ఇప్పటి వరకూ అంత ఇంజిన్ సామర్థ్యంతో ఏ స్కూటర్ విడుదల కాలేదు. తాజాగా హీరో జూమ్ 160 సీసీ ఇంజిన్‌తో కస్టమర్ల ముందుకు వచ్చింది. ఇటీవల ఢిల్లీలో జరిగిన భారత్ మొబిలిటీ గ్లోబల్ ఎక్స్‌పోలో దీన్ని ప్రదర్శించారు. ఈ స్కూటర్ 110, 125 మోడళ్లలోనూ అందుబాటులో ఉంది. ధర వివరాలు హీరో జూమ్ 160 స్కూటర్ ధర రూ.1.48 లక్షల నుంచి ప్రారంభమవుతుంది.యమహా ఏరోక్స్ ధర రూ.1.49 లక్షల నుంచి రూ.1.53 లక్షల మధ్య ఉంది. ఇవన్నీ ఎక్స్ షోరూమ్ ధరలు. హీరో జూమ్ 160 సీసీ లిక్విడ్ కూల్డ్ సింగిల్ సిలిండర్ ఇంజిన్ తో వస్తోంది. దీని నుంచి 8000 ఆర్పీఎం వద్ద 14.20 బీహెచ్పీ గరిష్ట శక్తి, 6500 ఆర్పీఎం వద్ద 14 ఎన్ ఎం టార్కును విడుదల అవుతుంది. యమహా ఏరోక్స్‌లో 155సీసీ లిక్విడ్ కూల్డ్, సింగిల్ సిలిండర్ ఇంజిన్ ఏర్పాటు చేశారు. ఈ ఇంజిన్ నుంచి 8000 ఆర్పీఎం వద్ద 14.49బీహెచ్పీ గరిష్ట శక్తి, 6500ఆర్పీఎం వద్ద 13.9ఎన్ ఎం టార్క్ విడుదల అవుతుంది. హీరో జూమ్ స్కూటర్ సీటు ఎత్తు 787 ఎంఎం, గ్రౌండ్ క్లియరెన్స్ 155 ఎంఎం, వీల్ బేస్ 1,348 ఎంఎంగా ఉన్నాయి. ఫ్యూయల్ కెపాసిటీ 7 లీటర్లు, స్కూటర్ బరువు 142 కేజీలు. యమహా ఏరోక్స్ స్కూటర్ సీటు ఎత్తు 790 ఎంఎం, గ్రౌండ్ క్లియరెన్స్ 145ఎంఎం, వీల్‌బేస్ 1,350ఎంఎంగా ఉన్నాయి. దీని ఫ్యూయల్ కెపాసిటీ 5.5లీటర్లు. ఈస్కూటర్ బరువు126కేజీలు.



## వాణిజ్యం

# ఎఐ ఎక్కువ వినియోగం అనర్థమే!

**ముంబై, ఫిబ్రవరి 2:** ఎఐ విషయానికి సంబంధించిన ఆరు అంశాలలో అప్రమత్తంగా ఉండాలని నిపుణులు చెబుతున్నారు. చాట్ జీపీతో పాటు మిగిలిన ఎఐ చాట్ బాట్‌లతో కొన్ని విషయాలను ప్రస్తావించకూడదని తెలిపారు. ఇటీవల వెల్లడైన ఓ నివేదిక ప్రకారం, చాలామంది ప్రజలు ఆరోగ్య సంబంధ విషయాలపై ఎఐని ఎక్కువగాసంప్రదిస్తున్నారు. అది అందించే సూచనలు పాటిస్తున్నారు. ఎఐ చాట్ బాట్‌లు మనతో చాలా స్నేహపూర్వకంగా వ్యవహరిస్తాయి. అన్ని సమస్యలకు పరి ష్కారాన్ని చూపుతాయి. కానీ ఆరోగ్య సంబంధ విషయాల కోసం వాటిపై ఆధారపడకూడదని నిపుణులు చెబుతున్నారు. ప్రతి ఐదుగురు అమెరికన్లలో ఒకరు ఇలా ఆరోగ్య సలహాలు కోరుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కింద తెలిపిన విషయాల్లో జాగ్రత్తగా ఉండాలన్నారు. పేరు, చిరునామా, ఫోన్ నంబర్, ఇమెయిల్ అడ్రస్ తదితర వ్యక్తిగత సమాచారాన్ని ఎఐ చాట్ బాట్‌లతో పంచు కోకూడదు. దాని ద్వారా మిమ్మల్ని, మీ పనులను బయటి వారు ట్రాక్ చేసే ప్రమాదం ఉంటుంది. బ్యాంకు ఖాతా, క్రెడిట్ కార్డు తదితర వాటి నంబర్లను ఎప్పుడూ ఎఐ చాట్ బాట్‌లతో ప్రస్తావించకూడదు. ఆ పిన్ నంబర్లను వాటిలో ఎంటర్ చేయకూడదు. దీనివల్ల మీ డబ్బులను దోచుకునే వీలుంటుంది. ప్రస్తుతం ఎక్కడ చూసినా ఆన్ లైన్ లావాదేవీలు జరుగుతున్నాయి. ఈ నేపథ్యంలో బ్యాంకు ఖాతాల పాస్ వర్డుల విషయంలో చాలా జాగ్రత్తగా ఉండాలి. వీటిలో ఏఐ చాట్ బాట్‌లలో షేర్ చేసుకుంటే మీ డేటాను హ్యాక్ చేసే ప్రమాదం ఉంది.



ఎఐ చాట్ బాట్‌లతో మీ రహ స్యాలను ఎప్పుడూ పంచుకోవచ్చు. ఎందుకంటే అది వ్యక్తి కాదు, మీ రహస్యాలను తనలో దాచుకోలేదు. ఆరోగ్య సలహాల కోసం ఎప్పుడూ ఎఐపై ఆధారపడవద్దు. ఎందుకంటే అది వైద్యుడు కాదు. అలాగే ఆరోగ్య బీమా నంబర్, ఇతర వివరాలను దానిలో షేర్ చేయకండి. ఎఐలతో పంచుకున్న అన్ని విషయాలను స్టోర్ అవుతాయి. అలాగే దాన్ని ఇతరులకు పంచుకునే అవకాశం ఉంటుంది. కాబట్టి ప్రపంచానికి తెలియకూడదనుకునే ఏ విషయాన్ని షేర్ చేసుకోవద్దు.

# మ్యూచువల్ క్రెడిట్ గ్యారెంటీ స్కీమ్‌కు కేంద్రం ఓకే

**ముంబై, ఫిబ్రవరి 2:** ఎంఎస్ఎంఇని రంగానికి మేక్ఇన్ ఇండియా యూనియన్ బడ్జెట్ 202425 కింద నిర్దేశించిన లక్ష్యాలకు అనుగుణంగా సూక్ష్మ, చిన్న, మధ్యతరహా తయారీ రంగాలకు రుణ లభ్యతను మెరుగుపరిచే లక్ష్యంతో మ్యూచువల్ క్రెడిట్ గ్యారెంటీ స్కీమ్‌కు ప్రభుత్వం ఆమోదం తెలిపింది. ఈ పథకం నేషనల్ క్రెడిట్ గ్యారెంటీ ట్రస్టీ కంపెనీ లిమిటెడ్ ద్వారా రూ. 100 కోట్ల వరకు రుణాల కోసం మెంబర్ లెండింగ్ ఇన్‌స్టిట్యూషన్‌లకు 60 శాతం గ్యారెంటీ కవరేజీని అందిస్తుంది. అర్హత కలిగిన ఎంఎస్ఎంఇలకు పరికరాలు, యంత్రాల కొనుగోలుకు ఆర్థిక సహాయం చేస్తుంది. ఈ క్రెడిట్ ఎంఎస్ఎంఇని పరిశ్రమలు ప్లాంట్, మెషినరీ, పరికరాలను కొనుగోలు చేయడానికి, రంగానికి ప్రోత్సాహాన్ని అందించడానికి, మేక్ ఇన్ ఇండియా చొరవను బలోపేతం చేయడానికి అనుమతిస్తుంది. తయారీ రంగం ప్రస్తుతం భారతదేశ జిడిపికి 17 శాతం దోహదం చేస్తుందని, 27.3మిలియన్లకు పైగా కార్మికులకు ఉద్యోగాలు కల్పిస్తోందని వెల్లడించింది. 'మేక్ ఇన్ ఇండియా, మేక్ ఫర్ ది వరల్డ్' అనే ప్రధాని మోదీ దార్శనికత జీడీపీలో ఈ వాటాను 25 శాతానికి పెంచడమే లక్ష్యంగా పెట్టుకుందని ప్రభుత్వం పేర్కొంది.



# సైబర్ మోసాలకు ఇక చెక్..

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 2:** బ్యాంకు ఖాతా ద్వారా లావాదేవీల నిర్వహణకు ప్రతి ఒక్కరూ పిన్ నంబరు పెట్టుకుంటారు. అయితే ఈ డిజిటల్ యుగంలో ఆన్ లైన్ మోసాలు విపరీతంగా పెరిగిపోయాయి. వాటి నుంచి రక్షణకు యాక్సిస్‌బ్యాంకు కొత్త విధానం తీసుకువచ్చింది. సురక్షితమైన బ్యాంకింగ్ కోసం దేవనాగరి పిన్‌ను ప్రారం భించింది. దేశంలో ప్రతి ఒక్కరికీ బ్యాంకు ఖాతాలు ఉంటాయి. వీటి ద్వారా ఆన్ లైన్ లో ఆర్థిక లావాదేవీలు నిర్వహించడానికి పిన్ నంబర్ పెట్టుకుంటారు. చాలామంది తమ పుట్టిన రోజు, పెళ్లి రోజు, పిల్లల పేర్లు, సులువుగా ఉండే నంబర్లతో దీన్ని సెట్ చేసుకుంటారు. లావా దేవీల సమయంలో గుర్తు పెట్టు కోవడానికి వీలుగా ఉంటుందని ఈ పద్ధతిని ఫాలో అవుతారు. కానీ ఇదే సైబర్ నేరగాళ్లకు వరంగా మారింది. చాలా తెలివిగా మన పిన్ నంబర్ ను హ్యాక్ చేసి బ్యాంకు ఖాతాలలో డబ్బులను దోచుకుంటున్నారు. ఈ సమస్య పరిష్కరానికే దేవనాగరి పిన్ విధానం అమల్లోకి వచ్చింది. సైబర్ నేరగాళ్ల సమస్యకు యాక్సిస్‌బ్యాంకు ప్రత్యేక పరిష్కారంతో ముందుకు వచ్చింది. దీనిలో భాగంగా దేవనాగరి పిన్‌ను ఆవిష్కరించిం ది. సాంకేతికత, సంప్రదాయాన్ని మిళితం చేసి దీన్ని తీసుకు వచ్చింది. ఈ పిన్‌ను గుర్తుంచుకోవడానికి ఖాతాదారులకు వీలుగా ఉంటుంది. అదే సమయంలో సైబర్ నేరగాళ్లు ఛేదించలేరు. దేవనాగరి పిన్‌ను సెట్ చేసుకునేందుకు ముందుగా దేవనాగరిపిన్.కమ్ అనే వెబ్ సైట్‌లోకి వెళ్లాలి. మీ ఖాతాకు సెట్ చేసుకునే పేరును ముందుగానే నిర్ణయించుకోవాలి. అది మీకిష్ట మైన పుస్తకం, రుచికరమైన వంటకం, సినిమా.. ఇలా ఏదైనా కావచ్చు. వెబ్ సైట్ లో ఆ పేరు టైప్ చేయడానే మీ పిన్ సెట్ అవుతుంది. ఈ విధానంలో మీరు టైప్ చేసిన పదాలు అల్ట్రా సురక్షిత పిన్ లుగా మార్చబడతాయి. దీన్ని సైబర్ నేరగాళ్లు ట్రాక్ చేయలేరు. ఊహాజనిత సంఖ్యల పిన్ నంబర్ ను సైబర్ నేరగాళ్లు చాలా సులభంగా హ్యాక్ చేయగలరు. దేవనాగరి లిపి విషయంలో ఆ అవకాశం ఉండదు. మన ఖాతాలు సురక్షితంగా ఉంటాయి.



Printed and Published by GireeshSanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *DamerlaSai Baba, *responsible for selection of news under the PRB Act. Regd.: No.HSD/337/21-22 Air Surcharge: Delhi : 40 Ps.